ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

శుక్రవారం 06 ఫిబ్రవరి 2026 | సంపుటి: 27 సంచిక: 277
Frisday 06 February 2026 | Vol.No 27 Issue No .277
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in


అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం | కొత్త వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

# బిజెపి బీఆర్ఎస్ ది ఫెవికాల్ బంధం

- లెక్కలు చెప్తే గుండె పగిలి చస్తారు
- కేంద్రానికి దమ్ముంటే మున్సిపల్ ఎన్నికల్లోపూ కేసీఆర్ ను అరెస్టు చేయాలి
- బండి సంజయ్ రంకెలేయడం కాదు నిధులు ఏమి తెచ్చావో చెప్పు?
- గుమ్లాపూర్ సభలో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి

కరీంనగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర) : బిజెపి బీఆర్ఎస్ పార్టీలది ఫెవికాల్ బంధమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరంపై సిబిఐ విచారణ చేసి కెసిఆర్ ను బొక్కలో వేయాలన్నారు. 2014లో పోలవరం ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పిస్తామని మాట ఇచ్చిన మోడీ మాట తప్పారని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. గురువారం కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం గుమ్లాపూర్లో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి బాట సభలో పాల్గొన్నారు. ఈ





సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ జరపాలని అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపామని, ఇప్పటి వరకు విచారణకు ఆదేశించలేదని, బీజేపీ, బీర్ఎస్ ది ఫెవికాల్ బంధమని, దమ్ముంటే మున్సిపల్ ఎన్నికల్లోపు కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్లను కాళేశ్వరం కేసులో అరెస్టు చేయాలని సవాల్ విసిరారు. రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ నిలువెల్లా దోచుకున్నారని ఆరోపించారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులను ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. ప్రజలు చీకొట్టిన తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కోసం పనిచేశారని విమర్శించారు. బీఆర్ఎస్ సర్వం త్యాగం చేసి 8 మంది బీజేపీ ఎంపీలను గెలిపించారని అన్నారు. రాష్ట్రానికి బీజేపీ చేసింది కూడా ఏమి లేదని, మున్సిపల్ ఎన్నికలు రాగానే పార్టీ జాతీయ మిగతా 2లో..

# గ్రూప్-1 ఉద్యోగులకు ఊరట

- సింగిల్ బెంచ్ తీర్పును రద్దు చేసిన ధర్మాసనం



హైదరాబాద్,ఫిబ్రవరి 5 : గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు ఊరట కల్పించింది. గ్రూప్ 1 నియామకాల వ్యవహారంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం మిగతా 2లో..

# బిజెపిని గెలిపిస్తే దండిగా నిధులు

- ప్రచారంలో హామీలు గుప్పించిన బండి

కరీంనగర్,ఫిబ్రవరి5 : మున్సిపాలిటీల్లో బిజెపిని గెలిపిస్తే నిధుల వరద పారిస్తానని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మున్సిపాలిటీలకు వచ్చేది కేంద్ర నిధులేనని అన్నారు. గ్రామ పంచాయతీలకు ఇప్పటికే కేంద్రం రూ.259 కోట్లు విడుదల చేసిందని, మున్సిపల్ ఎన్నికల్లో భాజపాని గెలిపిస్తే మొదటి విడతగా తెలంగాణకు రూ.500 కోట్లు తీసుకొస్తామని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. హుజూరాబాద్ సూపర్ బజార్ చౌరస్తాలో గురువారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. మిగతా 2లో..



# సంక్షేమ పథకాలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

- ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి



ఖమ్మం,ఫిబ్రవరి 5 : సంక్షేమ పథకాలు అందించే సత్తా కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే ఉందని రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి మిగతా 2లో..

# వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం పరుగులు

- రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్ , ● ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది, ● 9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నాం
- ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణల అమలు , ● దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదు, ● మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ స్థానం
- కాంగ్రెస్‌కు దూరదృష్టి లేదు..ఓట్ బ్యాంక్ రాజకీయాలు, ● రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో మోడీ,
- విపక్షాల నిరసనుల...నినాదాలు..చివరకు వాకౌట్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5 : వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం ప్రస్తుతం దూసుకెళుతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుతం అన్ని జీవిత పార్శ్వాల్లో, వర్గాల్లో మార్పులు కనిపిస్తున్నాయని అన్నారు. సరైన దిశలో దేశం ముందుకు సాగుతోందని అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బ్జడెట్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోదీ రాజ్యసభలో ప్రసంగించారు. విపక్ష నేతల నిరసనలు, నినాదాల నడుమ ప్రధాని ప్రసంగించారు. ఆ తరువాత కొద్ది సేపటికే విపక్షాలు వాకౌట్ చేశాయి. మిగతా 2లో..



# అందుబాటులోకి భారత్ ట్యాక్సీ

- యాప్‌ను ప్రారంభించిన అమిత్ షా



మిగతా 2లో..

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5 : ప్రైవేటురంగ ట్యాక్సీ సంస్థలు ఓలా, ఉబర్, ర్యాపిడోకు పోటీగా కేంద్ర ప్రభుత్వం భారత్ ట్యాక్సీ పేరిట కొత్త యాప్‌ను తీసుకొచ్చింది.

# పవన్‌తో పొత్తుతో విషం చిమ్ముతున్న బిజెపి

- తెలంగాణ వ్యతిరేకి పవన్ కళ్యాణ్
- కాంగ్రెస్‌కు ఓటేస్తేనే అభివృద్ధి సాధ్యం: పొన్నం



హుస్నాబాద్,ఫిబ్రవరి5 : తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పొత్తుపెట్టుకుని బీజేపీ తెలంగాణపై విషం చిమ్మడాన్ని ప్రజలెవ్వరూ సహించరని మిగతా 2లో..

# పన్నెండేళ్లుగా తెలంగాణాలో బానిస ప్రభుత్వాలు

- పదేళ్ల బిఆర్ఎస్,రెండేళ్ల కాంగ్రెస్‌తో ఒరిగింది శూన్యం
- మజ్లిస్ కనుసన్నల్లో రెండు ప్రభుత్వాల పాలన
- మద్యం ఆదాయం..భూముల అమ్మకం ఇదే పాలసీనా
- రేవంత్ సర్కార్‌పై ఘాటు విమర్శలు చేసిన కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి 5 : తెలంగాణను రక్షించుకోవాలంటే బీజేపీకి ఓటు వేయాలని ప్రజలకు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సూచించారు. పన్నెండు ఏళ్లుగా తెలంగాణలో బానిస ప్రభుత్వాలు నడుపుతున్నారని విమర్శించారు. మజ్లిస్ కనుసన్నల్లో బీఆర్ఎస్ పదేళ్లు బానిస పాలన చేస్తే.. కాంగ్రెస్ పార్టీ సైతం మజ్లిస్ ఓట్ల కోసం బానిస పాలన చేస్తుందంటూ మండిపడ్డారు. గురువారం హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వ భూములను విక్రయించడం అభివృద్ధా? అంటూ ఈ రెండు పార్టీల నేతలను సూటిగా ప్రశ్నించారు. మద్యం, డ్రగ్స్‌తో కుటుంబాలు పతనం అవుతున్నా.. ఈ ప్రభుత్వానికి కావాల్సింది మాత్రం ఆర్థిక వనరులేనని కేంద్ర మంత్రి



అన్నారు. భూములు అమ్మాలి.. అప్పులు చేయాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ధనిక రాష్టాన్ని అప్పుల పాలు చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. అవినీతి, మిగతా 2లో..

# పదేళ్ల బిఆర్ఎస్ అభివృద్ధి... రెండేళ్ల కాంగ్రెస్ దోఖా పనులు

- తులం బంగారం వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయండి
- సిరిసిల్ల ప్రచారంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



రాజన్న సిరిసిల్ల,ఫిబ్రవరి5 : తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధాన పార్టీలకు చెందిన కీలక నేతలు ప్రచారంలో ఫుల్ బిజీగా ఉన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణం బివైనగర్ లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కేటీఆర్ పాల్గొన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే సిరిసిల్ల జిల్లాను తీసేస్తారని ఆయన విమర్శించారు. 'ఓవైపు అభివృద్ధి చేసిన బీఆర్ఎస్, మరోవైపు ఇచ్చిన హామీలు మరచిన కాంగ్రెస్, ఎప్పుడో ఒకసారి దేవుని పేరు చెప్పుకుని వచ్చే బీజేపీ పార్టీలు ఉన్నాయి. మిగతా 2లో..

# భగవంతుడిపైనా పగబట్టిన వైసిపి

- వైసిపి హయాంలో వరుసబెట్టి హిందుత్వపై దాడులు
- ఆలయాలు ధ్వంసం...రథం దగ్ధం..ఆభరణాల చోరీ
- సిట్ నివేదికలో వైసిపికి ఎక్కడా క్లీన్‌చిట్ ఇవ్వలేదు
- మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ ఆగ్రహం

అమరావతి,ఫిబ్రవరి 5 : తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ విషయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సున్నిత అంశాలపై చాలా ఆలోచించి మాట్లాడాలని తెలిపారు. సిట్ నివేదికను సీఎం చంద్రబాబు తమకు చదివి వినిపించారని ప్రస్తావించారు. జంతువుల కొవ్వు కలిసిందని చెప్పడం చాలా సున్నిత అంశమని పేర్కొన్నారు. మాట్లాడేటప్పుడు పర్యవసానాలు ఆలోచించే ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ అనంతరం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఐదేళ్లు తామే అధికారంలో ఉంటామని.. రాజకీయ లబ్ది కోసం మాట్లాడాల్సిన అవసరం ఏముందని పవన్ ప్రశ్నించారు. భగవంతుడిపైనా వైసీపీ



పగబట్టిందని ధ్వజమెత్తారు. అందరం ఏడు కొండలు అంటామని.. వైసీపీ వాళ్లు రెండు కొండలు అంటారని అన్నారు. వైసీపీ హయాంలో హిందూ మతంపై చాలా దాడులు జరిగాయని ఆరోపణలు చేశారు. రామతీర్థంలో శ్రీరామచంద్రుడి విగ్రహం ధ్వంసం మిగతా 2లో..

# తిరుమల పవిత్రతను దెబ్బతీసే కుట్ర

- వైకాపా పాలనలో ఓ పథకం ప్రకారం దాడి
- శ్రీవారికి అపచారం అంటగట్టే కుట్రలు
- తప్పచేసిన వైకాపా ఎదురుదాడికి దిగుతోంది
- కనీస పాశ్చాత్తాపం లేకుండా విమర్శలు
- కల్తీ నెయ్యి వినియోగంపై ఏకసభ్య కమిషన్
- అన్ని వివరాలను కమిటీ ముందుంచుతాం
- దేవుడి పవిత్రతను దెబ్బతీయాలనుకున్న వారిని వదలబోం
- మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ

అమరావతి,ఫిబ్రవరి 5 : తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగ వ్యవహారంపై ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ కమిటీ ఎదుట అన్ని నివేదికలు ఉంచుతామని తెలిపారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసే మహాకుట్రకు వైకాపా పాల్పడిందన్నారు. తిరుమల శ్రీవారి ప్రతిష్టను



దెబ్బతీసేలా కార్యక్రమాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. గురువారం రాజధాని అమరావతిలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, బిజెపి అధ్యక్షుడు మాధవ్ తదితరులతో కలసి సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. లడ్డూ వ్యవహారంలో చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సీబీఐ నివేదిక ఇచ్చిందన్నారు. ఈ విషయంలో తప్పుచేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ తప్పులు చేసి.. తమపై ఆరోపణలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. దుర్మార్గాలు చేసి తిరిగి తమపై ఎదురుదాడి చేస్తున్నారని వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా ఏపీ సీఎం ఎండగట్టారు. వైసీపీ పాలనలో ఐదేళ్ల పాటు.. భక్తులు మిగతా 2లో..

## పన్నెండేళ్లుగా తెలంగాణాలో బానిస ప్రభుత్వాలు

దోపిడి ప్రభుత్వమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభివర్ణించారు. వీధి దీపాలు వెలిగించేందుకు డబ్బులు లేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని వ్యంగ్యంగా అన్నారు. పని చేసే పార్టీలకే ఓటు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఐదు డీఏలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయంటూ కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఇదా ప్రజా ప్రభుత్వమా.. పని చేసే ప్రభుత్వమా? సమాధానం చెప్పాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. పని చేసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. పొరుగునున్న ఆంధ్రప్రదేశ్‌లో అనేక విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో ఎందుకు లేవని ఆయన రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీశారు. గత పదేళ్లు ఏమీ చేశారంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం.. కాంగ్రెస్ పార్టీకి బంగారు బాతు అయిందన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా.. ఇక్కడి నుంచే నగదు పంపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగుల బెనిఫిట్స్ మాత్రం ఇవ్వరన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఆర్ఆర్ ట్యాక్స్‌తో వ్యాపారస్తులు భయపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మున్సిపాలిటీలకు ఎంత నగదు ఇచ్చారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని బల్లగుద్దీ మరి ప్రశ్నించారు. ఫిక్స్‌డ్ రేట్స్.. వన్ టైమ్ పేమెంట్‌ను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పక్కగా కొనసాగిస్తుందని విమర్శించారు. గత 26 నెలల్లో ఏమీ చేసిందో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇంటి అల్లుడి ఫోన్ ట్యాపింగ్ చేసిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏమీ పీకారని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బాషలో అడుగుతున్నా నన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

## గ్రూప్-1 ఉద్యోగులకు ఊరట

తీర్పు వెలువరించింది. గతంలో.. గ్రూప్ 1 నియామకాలపై విచారణ చేపట్టిన సింగిల్ బెంచ్ ధర్మాసనం.. జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. అలాగే మెయిన్స్ పరీక్ష జవాబు పత్రాలను పునః మూల్యాంకనం చేయాలని నాడు న్యాయమూర్తి ఆదేశించారు. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ టీజీపీఎస్సీతో పాటు ఇప్పటికే ఎంపికైన అభ్యర్థులు హైకోర్టులో పిల్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి.. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. తుది తీర్పునకు లోబడి గ్రూప్ 1 నియామకాలు చేపట్టవచ్చని ఇప్పటికే గతంలో ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. ఆ ఉత్తర్వుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసింది.

## బిజెపిని గెలిపిస్తే దండిగా నిధులు

కేంద్రమంత్రి అమిత్ షా గురువారం ఈ యాప్‌ను ప్రారంభించారు. ప్రయోగాత్మకంగా చేపట్టిన సేవలు విజయవంతమైన నేపథ్యంలో ఎట్టకేలకు అందుబాటులోకి తెచ్చారు. తొలుత దిల్లీ–రాజధాని ప్రాంతం, గుజరాత్ రాష్ట్రాల్లో సేవలు లభిస్తాయి. రాబోయే మూడేళ్లలో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, ద్వారక నుంచి కామాఖ్య వరకు భారత్ ట్యాక్సీ సేవలను తీసుకొస్తామని అమిత్‌షా పేర్కొన్నారు. ఇందులో లాభాలు డ్రైవర్లకే వెళతాయని చెప్పారు. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా కార్లు, త్రీవీలర్లు, టూవీలర్లు బుక్ చేసుకోవచ్చని తెలిపారు. దేశంలో క్యాబ్ బుకింగ్ సేవల్లో ఉబర్, ఓలా, ర్యాపిడో వంటి సంస్థలు కీలక భూమిక పోషిస్తున్నాయి. డ్రైవర్ల నుంచి ఆయా సంస్థలు కొంతమొత్తం కమిషన్‌గా వసూలు చేస్తున్నాయి. వారి శ్రమను ఆయా కంపెనీలు దోచుకుంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మల్టీ స్టేట్ కోపరేటివ్ సొసైటీస్ యాక్ట్ కింద 2025 జూన్ 5న 'భారత్ ట్యాక్సీ'కి కేంద్రం రూపకల్పన చేసింది. జీరో కమిషన్, సర్జ్‌ప్రైసింగ్ లేని విధానం, డ్రైవర్లకు లాభాలు పంచిపెట్టడం దీని ముఖ్య ఉద్దేశం. దిల్లీ–ఎన్‌సీఆర్, గుజరాత్‌లో డిసెంబర్ 2 నుంచి ప్రయోగాత్మకంగా సేవలందిస్తున్నారు. ఇప్పటి వరకు 3 లక్షల డ్రైవర్లు ఇందులో చేరగా.. లక్ష మంది యూజర్లు రిజిస్టర్ అయ్యారు. రోజుకు 10 వేల రైడ్లు జరిగాయి. సుమారు రూ.10 కోట్లను డ్రైవర్లకు లాభాలుగా అందినట్లు కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ పేర్కొంది. డ్రైవర్లకు 'సారథి' పేరిట ఆరోగ్య, ప్రమాద బీమా, రిటైర్మెంట్ సేవింగ్స్ కూడా లభిస్తాయి.

## భగవంతుడిపైనా పగబట్టిన వైసిపి

చేశారని ఫైర్ అయ్యారు. దుర్గమ్మ ఆలయంలో చోరీ జరిగితే.. ఇవి పోతే ఇంకొకటి కొందామన్నారని చెప్పుకొచ్చారు. అంతర్వేదిలో రథం కాలిపోతే ఎవరో పిచ్చివారు చేశారని చెప్పారన్నారు. నెయ్యి కల్తీ అంశంలో మతాల ప్రస్తావన లేదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 'తప్పు చేసి క్షమాపణ అడగకుండా మమ్మల్నే క్షమాపణ అడుగుతున్నారు. శ్రీవారి విషయంలో తప్పుచేసిన వారు నాశనమైపోతారు. సిట్ రిపోర్ట్ ఎక్కడా వైసీపీకి క్లీన్‌చిట్ ఇవ్వలేదన్నారు. రిపోర్ట్‌లో జంతువుల కొవ్వు ఉందని స్పష్టంగా ఉంది. భగవంతుడితో పెట్టుకున్నవారు సర్వనాశనం అయిపోతారు తప్ప బతికున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా చేసిన మహాపాపానికి దేవుడిని క్షమాపణ కోరుకోవాలి. భగవంతుడికి మొకరిల్లే వరకూ విషయాన్ని వదిలిపెట్టం. హిందూ ధర్మాన్ని కాపాడే విషయంలో చాలా స్పష్టంగా ఉన్నాం. కల్తీ లడ్డూ వ్యవహారం ముమ్మాటికీ తెలిసి చేసిన నేరం. 2022లోనే కల్తీ నిర్ధారణ అయ్యింది. అయినా అయోధ్యకు అవే కల్తీ లడ్డూలు పంపి మహాపాపానికి ఒడిగట్టారు' అని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. కల్తీ లడ్డూ వ్యవహారంలో కళ్ల ముందు ఎన్నో వాస్తవాలు కనిపిస్తుంటే మాట్లాడకపోవటం సబబు కాదని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 'అన్ని నివేదికలు.. ప్రసాదంలో వాడిన పదార్థాల్లో నెయ్యి లేదని నిర్ధారించాయి. ఎన్డీడీబీ జంతుకొవ్వు అవశేషాలు నిర్ధారిస్తే, తమ వద్ద అలాంటి పరీక్ష చేసే సామర్థ్యం లేదని ఎన్డీఆర్ఐ చెప్పింది. ప్రతీమాట భక్తుల మనోభావాలు, సెంటిమెంటును దృష్టిలో పెట్టుకునే మాట్లాడుతున్నాం. దేవుడి విషయాన్ని రాజకీయం చేయకూడదనే నిష్ఠతో వ్యవహరిస్తూ వస్తున్నాం. ప్రజలకు వాస్తవాలు చెప్పకుంటే అది ఇంకా పెద్ద తప్పు అవుతుందనే నిజాలు బయటపెడుతున్నాం. వైసీపీ హయాంలో పెద్దఎత్తున దేవాలయాలపై దాడులు జరిగితే ఎలాంటి చర్యలు తీసుకోలేదు' అని పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

### సంక్షేమ పథకాలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రెండేళ్లలో అనేక కార్యక్రమాల ద్వారా దీనిని రుజువు చేశామని అన్నారు. ఈ నెల 11న జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గురువారం సుజాతనగర్లో నిర్వహించిన ప్రచారంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రైతు రుణమాఫీ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. రంగుల కండువాలు కప్పుకొని వచ్చి చెప్పే అబద్ధపు మాటలు నమ్మవద్దని, వారికి ఏ అధికారం ఉందని ప్రజలకు పథకాలు అందిస్తారని విమర్శించారు.రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు ఏప్రిల్‌లో ఇస్తామని, స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. మంత్రిగా అండగా ఉంటానని, ఏ సమస్య వచ్చినా తన వద్దకు ఎప్పుడైనా రావచ్చని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్, కాంగ్రెస్ బలపరిచిన సీపీఎం అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగ సీతారాములు, కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు లింగం పుష్పావతి, కోటి చింతలపూడి శ్రావణి పాల్గొన్నారు.

### పవన్‌తో పొత్తుతో విషం చిమ్ముతున్న బిజెపి

మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణను వ్యతిరేకించే విధానాలకు బీజేపీ పాల్పడుతుందని విమర్శించారు. ఒక వైపు తెలంగాణకు నిధులు ఇవ్వకుండా మోసం చేస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలని కోరారు. మరోవైపు తెలంగాణ కండ్లు పడి ఆంధ్రా కొబ్బరి చెట్లు ఎండిపోయాయన్న పవన్ కళ్యాణ్ తెలంగాణలో ప్రచారం చేస్తామంటే ఎవరూ చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలను అవమానపరిచే విధంగా, వివక్షపూరితంగా మాట్లాడే వ్యక్తులతో పొత్తులు పెట్టుకుని వస్తున్న బీజేపీ ఆలోచనను తెలంగాణ మేధావులు,ప్రజలు ఆలోచించాలని కోరారు. హుస్నాబాద్‌లో ఆయన ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు. అలాగే గత పదేళ్లలో బిఆర్ఎస్ చేసింది సున్నా అని అన్నారు.

## బిజెపిని గెలిపిస్తే దండిగా నిధులు

కేంద్రం నుంచి అభివృద్ధి పనుల కోసం రూ.వందల కోట్లు తీసుకొచ్చాం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని పరికరాలు తీసుకొస్తే రాష్ట్ర ప్రభుత్వం సరైన సిబ్బందిని నియమించట్లేదు. గత పదేళ్ల నుంచి హుజూరాబాద్ అభివృద్ధి చెందలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు అమలు నెరవేర్చిందా? ఈ ప్రభుత్వం హుజూరాబాద్ మున్సిపల్ అభివృద్ధికి ఒక్కపైసా ఇవ్వలేదు. ఈ ఎన్నికల్లో భాజపాను గెలిపిస్తే ఇక్కడ మినీ స్టేడియం నిర్మిస్తాం. కాంగ్రెస్‌ను గెలిపిస్తే అన్ని ట్యాక్సులు పెంచుతారు. మేం దిల్లీ నుంచి నిధులు తీసుకొచ్చి హుజూరాబాద్‌ను అభివృద్ధి చేయిస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.

# బిజెపి బీఆర్ఎస్ ది ఫెవికాల్ బంధం



అధ్యక్షుడిని తీసుకువచ్చి ప్రచారం చేస్తున్నారని, బడ్జెట్లో తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చాం.. తెలంగాణ ప్రజలకు మనకు ఓట్లు వేయరని.. ఆ నాయకునికైనా తెలియాలి కదా అని అన్నారు. ఇక్కడి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, కేసీఆర్, కేటీఆర్ లకు నేను లెక్కలు చెప్తే గుండె పగిలి చస్తారని ధ్వజమెత్తారు. ఈ రెండు పార్టీలకు చీకటి ఒప్పందం ఉందన్నారు. పదేళ్లలో రాష్ట్రానికి బీఆర్ఎస్, పన్నెండేళ్లలో బీజేపీ దేశానికి చేసినదానికంటే తాము రెండేళ్లలో ఎక్కువ చేశామని అన్నారు. 70 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని, ఇందులో ఎవరికైనా అనుమానం ఉంటే ఎల్బీ స్టేడియానికి రావాలని అక్కడ వివరంగా చెప్తానని సవాల్ విసిరారు. ప్రజలకు సన్నబియ్యం ఇస్తున్నాం, విద్యార్థుల కాస్మోటిక్ చార్జీలు పెంచాం, బ్రేక్ ఫాస్ట్ స్కీం తీసుకువచ్చాం, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని, రైతులకు ఉచిత కరెంట్ ప్రారంభించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత ప్రయాణంతోపాటు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని, అధికారంలో ఉన్నప్పుడు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వని బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల్లోనూ అవినీతికి పాల్పడ్డారని అన్నారు. వారి పాలనలో భార్యభర్తలు మాట్లాడుకునే ఫోన్లు, రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, సినిమా స్టార్లు ఇలా అందరి ఫోన్లు ట్యాప్ చేశారని అన్నారు. అలాంటి మనుషులకు మున్సిపల్ ఎన్నికల్లో ఓటేస్తే మన కళ్లను మన వేలితో పొడుచుకున్నట్లు అవుతుందని అన్నారు.

**– గోదావరి పరివాహక దేవాలయాను అభివృద్ధి చేస్తాం...**

2027 లో గోదావరి పుష్కరాలు రాబోతున్నాయని, బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ఆలయాలను అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏకో టూరిజంను అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ దర్శనానికి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులు రాలేదని, పేదోళ్ల దేవుళ్లను మొక్కేందుకు వాళ్లకు నామూషీ అన్నారు. బీఆర్ఎస్ ఎన్ని శాపనార్థాలు పెట్టినా మరో ఎనిమిదేళ్లు అధికారం మాదేనని, తెలంగాణను రాష్ట్రంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామన్నారు.

**- కరీంనగర్ కు ఔటర్ రింగు రోడ్డు....**

కరీంనగర్ కు ఔటర్ రింగు రోడ్డును నిర్మిస్తామని సీఎం హామీ ఇచ్చారు. వరంగల్, కరీంనగర్ లను జంట నగరాలుగా అభివృద్ధి చేసి రెండింటి మధ్యలో డంప్ యార్డు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేస్తామన్నారు. బండి గుండు తెచ్చింది ఏమి లేదని, మోడీ ముందు మాట్లాడే ధైర్యం వాళ్లకు లేదన్నారు. బండి సంజయ్ మాపై రంకెలు వేయడం కాదు, కాళేశ్వరంపై సీబీఐ విచారణ చేసి కేసీఆర్ ను బొక్కలో వేయించాలన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని, మళ్లీ వస్తానని, కరీంనగర్ కార్పొరేషన్ను అభివృద్ధి చేస్తామన్నారు.

**- అభ్యర్థులతో సమావేశమైన సీఎం...**

కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాజకీయాల్లో డబ్బులతో కాదు.. నమ్మకంతో గెలుస్తామని, ప్రజలకు నమ్మకం కలిగించండి.. అదొక్కటే మిమ్మల్ని గెలిపిస్తుందని సూచించారు. ఇవి కార్యకర్తల ఎన్నికలని, కార్యకర్తలకు సముచిత స్థానం ఇచ్చినప్పుడే పార్టీ బలపడుతుందని అన్నారు. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని నేతలకు ఆయన సూచించారు.హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 3:25 గంటలకు గుమ్లాపూర్ హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రికి రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, సంజయ్ కుమార్ తదితర ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.

## పదేళ్ల బిఆర్ఎస్ అభివృద్ధి...రెండేళ్ల కాంగ్రెస్ దోఖా పనులు

ఎవరికి ఓటు వేయ్యాలో మీరే నిర్ణయించుకోవాలి' అని కేటీఆర్ అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన పోటీ గత పదేళ్లలో ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన బీఆర్ఎస్ పార్టీకి, గడిచిన రెండేళ్లలో ఉన్న సంక్షేమ పథకాలను ఎత్తివేసిన కాంగ్రెస్ పార్టీకి మధ్య ఉన్నదని కేటీఆర్ చెప్పారు. మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేస్తేనే తగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తిరిగి ప్రారంభమవుతాయని, ఆ దిశగా ఈ మున్సిపల్ ఎన్నికలతోనే కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకునే కార్యక్రమం ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీని గనుక ఈ మున్సిపల్ ఎన్నికల్లో నిలదీయకుంటే, ఇచ్చిన హామీల మోసంపైన ప్రశ్నించకుంటే, మరో మూడు సంవత్సరాల దాకా అంటే శాసనసభ ఎన్నికల వరకు ప్రజలకి ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే అధికారం, అవకాశం రాదని చెప్పారు. ఇప్పుడు గనుక ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేసేలా సురుకు పెట్టకుంటే కాంగ్రెస్ పార్టీ తన మోసాలను కొనసాగిస్తుందని అన్నారు. కాంగ్రెస్ వాళ్లు తులం బంగారం ఇస్తానన్నారు. కానీ, వాళ్లు ఉన్న పుస్తెలు ఎత్తుకు పోయే రకం. నాపై కోపంతో బతుకమ్మ చీరలు బంద్ చేశారు. నేతన్నల బతుకుదెరువుపై దెబ్బ కొట్టారు. దేవుని గుడి వద్ద ఉండి అడుక్కుతినేవారిలాగా, దేవుని పేరుతో ఓట్లడుక్కోవడానికి మాత్రమే బీజేపీ వారే వస్తారు. అలానే కాంగ్రెస్ కు ఓటేస్తే సిరిసిల్ల జిల్లాను తీసేస్తారు. తులం బంగారం వచ్చిన వారు కాంగ్రెస్ కు ఓటెయ్యండి, రానివారు బీఆర్ఎస్‌కు ఓటెయ్యండి. సిరిసిల్ల బతుకుదెరువు లేకుండా చేసినోడికి, గట్టి బుద్ధి చెప్పాలి' అని కేటీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక వార్డుల ప్రజలను, పట్టణ ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఇప్పటికే అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. మున్సిపల్ ఎన్నికల కోసం మరోసారి అబద్దాలు చెబతోందని విమర్శించారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటు వేస్తే మరోసారి మోసపోయినట్లు అవుతుందని చెప్పారు. కేటీఆర్ ఇంకా ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'మున్సిపల్ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుబంధు వేస్తానని చెబుతున్నారు. కానీ ఇప్పటికీ ఎన్ని పంట కాలాలు గడిచాయి..? ఎన్నిసార్లు రైతుబంధు వేసిండో చెప్పాలి. రైతుబంధు రైతన్నల ఖాతాలో వేయడానికి ముఖ్యమంత్రికి మున్సిపల్ ఎన్నికలు ఏ విధంగా అడ్డు వస్తున్నాయి? కేవలం ఎన్నికలు అయిపోయేంత వరకు ఆశ చూపించి, మరొకసారి మోసం చేయడానికే రేవంత్ రెడ్డి ఈ మాట చెబుతున్నారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలను కూడా పక్కన పెట్టారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అందరినీ మోసం చేస్తున్నది. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మళ్లీ కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి ఓటువేస్తే.. మళ్లీ మోసపోవడం ఖాయం' అని కేటీఆర్ అన్నారు. 'ముఖ్యమంత్రికి చేతిలో అధికారం, అవకాశం ఉన్నప్పుడు మాజీ సీఎం కేసీఆర్‌ను తిట్టవలసిన అవసరం ఏమున్నది? చేతనైతే ప్రజలకు మంచి చేయాలి, ఇచ్చిన హామీలు అమలు చేయాలి. కానీ కేసీఆర్‌ను తిట్టవలసిన అవసరం ఏముంది..? ప్రతి అంశంలో అడ్డగోలుగా మాట్లాడటం, అబద్దాలు ఆడటం తప్పించి, ఈ రెండేళ్ళలో ఒక్కటంటే ఒక్క మంచి పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదు. కేసీఆర్ ఏర్పాటు చేసిన చిన్న జిల్లాలను తీసివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నది. ఈ ఎన్నికల్లో జిల్లా కేంద్రాలను రద్దు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ మాటలు చూసి ఓటు వేయాలి. జిల్లాలు ఎత్తివేస్తామని చెప్పిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటువేస్తే అది మంచా, చెడా అన్న విషయాన్ని గుర్తించి ఓటు వేయాలని కేటీఆర్ సూచించారు.

## తిరుమల పవిత్రతను దెబ్బతీసే కుట్ర

తిరుమలకు రావాలంటేనే అనుమానించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వైసీపీ వాళ్లు.. తనతోనే కాకుండా దేవుడితోనూ పెట్టుకున్నారని తెలిపారు. వైఎస్ జగన్ అన్యమతస్థుడు కావచ్చు.. కానీ డిక్లరేషన్ ఇచ్చి ఆయన దర్శనం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. శ్రీవారిపై జగన్‌కు నమ్మకం ఉంటే డిక్లరేషన్ ఎందుకు ఇవ్వలేదంటూ ప్రశ్నించారు. దేవుడి పవిత్రత దెబ్బతీసేందుకే లడ్డూలో రసాయనాలు కలిపారని విమర్శించారు. రసాయనాలు కలిపారని సీబీఐ ఛార్జ్‌షీట్‌లో ఉందని స్పష్టం చేశారు. ఈ మహాపాపంపై వైసీపీ నేతలు క్షమాపణలు చెప్పారా? అని సీఎం ప్రశ్నించారు. ఈ మహాపాపంపై ప్రతి ఒక్కరూ చర్చించాలన్నారు. మాపైనే ఎదురుదాడి చేస్తారా? మీకు ఈ ధైర్యం ఎవరిచ్చారు?' అంటూ వైసీపీ నేతలను సీఎం చంద్రబాబు సూటిగా ప్రశ్నించారు. 'పరకామణి కేసును సెటిల్‌మెంట్ చేసి సమర్థిస్తారా?' అని వైసీపీ అగ్రనేతల వైఖరిని చంద్రబాబు తప్పుబట్టారు. అలాగే దొంగతనం చేసిన వారిని సమర్థిస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది వేంకటేశ్వర స్వామిపై దాడేనని ఆయన అభివర్ణించారు. 'మహా పాపం చేశారు.. క్షమాపణలు చెప్పాలి' అంటూ వైసీపీ నేతలను డిమాండ్ చేశారు. తప్పు చేసినవారికి దేవుడు ఎలాంటి శిక్ష వేస్తాడో మీరే చూస్తారన్నారు ముఖ్యమంత్రి. దేవుడి పవిత్రతను దెబ్బతీయాలనుకునే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. దోషులను కచ్చితంగా శిక్షిస్తామన్నారు. దేవుడి పవిత్రతను కాపాడలేనంత అసమర్థులం కాదన్న చంద్రబాబు.. కూటమి నేతలు ఎక్కడైనా బూతులు మాట్లాడారా? అని ప్రశ్నించారు. ఇప్పటికీ వైసీపీ నేతలు బూతులు మాట్లాడుతూనే ఉన్నారంటూ మండిపడ్డారు. ఇక.. తిరుమలలో ఇటీవల కొన్ని అపచారాలు జరిగాయని చంద్రబాబు అన్నారు. లడ్డూ కల్తీ ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశమని పేర్కొన్నారు. 2003లో తనపై హత్యాయత్నం జరిగితే శ్రీవారే కాపాడారని.. అలాగే గతంలో ఏడుకొండలు కాదు.. రెండు కొండలని మాట్లాడారని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేసుకున్నారు. వైసీపీ పాలనలో వారి ప్రవర్తన పరాకాష్ఠకు చేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామతీర్థంలో రాముడి తల తీసేశారని.. ప్రశ్నిస్తే తనపై కేసు పెట్టారని చెప్పారు. అంతర్వేది, దుర్గగుడిలో దుర్మార్గాలపై చర్యలు తీసుకోలేదని వివరించారు. మరోవైపు 2022లో రిపోర్ట్‌లో కల్తీ జరుగుతోందంటే.. ఆ నివేదికను కావాలనే తొక్కి పెట్టారని ముఖ్యమంత్రి చెప్పారు. తాను సీఎం కాగానే తిరుమల తిరుపతి దేవస్థానం ప్రక్షాళన ప్రారంభించానని వివరించారు. నెయ్యిలో పొరపాట్లు జరుగుతున్నాయని శాంపిల్స్ నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డుకి పంపామన్నారు. వైసీపీ తప్పుచేసి తిరిగి మమ్మల్నే క్షమాపణలు చెప్పమంటున్నారని పేర్కొన్నారు. బూతులు తిడితే నోరుమూసుకుని కూర్చోవాలంటున్నారంటూ వైసీపీ నేతలు వ్యవహరిస్తున్న తీరును ఈ సందర్భంగా చంద్రబాబు వివరించారు.

తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపానేతలు బుకాయిస్తే వాస్తవాలు మారతాయా అని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. దౌర్జన్యం, రౌడీయిజం చేస్తే సహించబోనని చెప్పారు. దేవుడితో పెట్టుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. తిరుమల పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తప్పుచేసి దాని నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు మాపై వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. బూతులు తిట్టినా మేం భరించాలా? దోషులను అన్ని విధాలుగా శిక్షిస్తాం. ఈ వ్యవహారంలో చర్యలు తీసుకోవాలని సీబీఐ మాకు ఓ నివేదిక పంపింది. ఏక సభ్య కమిషన్ వేసి అన్నీ పరిశీలిస్తాం. అవసరమైతే కోర్టులో కూడా అదనపు సమాచారం చేరుస్తాం. ఇది ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశం. ఇంతవరకు చరిత్రలో వెంకన్నస్వామి జోలికి ఎవరూ రాలేదు. దేవుడికి అపచారం జరిగినప్పుడు ముక్తకంఠంతో ఖండించాల్సిన బాధ్యత మనపై ఉంది. అపవిత్రం జరిగినప్పుడు భగవంతుడే ప్రజలను సమాయత్తం చేస్తారు. మీరు చేసిన పని దుర్మార్గమైన అపచారం అని చంద్రబాబు అన్నారు.

## వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం పరుగులు

అయితే, ప్రధాని మాత్రం తన ప్రసంగాన్ని కొనసాగించారు. స్వాతంత్య్రం తొలి నాళ్లల్లో భారత్ ప్రపంచంలో 6వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేదని అన్నారు. కానీ, మునుపటి ప్రభుత్వాల విధానాల కారణంగా 2014 నాటికి 11వ స్థానికి పడిపోయిందని అన్నారు. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోందని అన్నారు. ఈయూ సహ 27 దేశాలతో భారత్ అనేక ఒప్పందాలు చేసుకుందని గుర్తు చేశారు. 9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నామని చెప్పారు. రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్ సాగుతోందని అన్నారు. ఉత్పత్తి రంగంలో అనేక విజయాలు సాధించామని చెప్పారు. ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. భారత్‌లో ప్రతిభావంతమైన యువతకు కొరత లేదని వ్యాఖ్యానించారు. రానున్న 25 ఏళ్లు భారత్‌కు అత్యంత కీలకమని వ్యాఖ్యానించారు. దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదని కూడా తేల్చి చెప్పారు. ఒకప్పుడు భారత్ బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉండేదని అన్నారు. ప్రస్తుతం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతోందని చెప్పారు. ప్రపంచ సవాళ్లకు భారత్ పరిష్కారాలు చూపించే స్థితిలో నిలిచి ఒక ఆశాకిరణంగా మారిందని అన్నారు. అధిక వృద్ధి రేటు, తక్కువ ద్రవ్యోల్బణం కలగలిసిన అరుదైన స్థితిలో భారత్ ఉందని అన్నారు. మునుపటి ప్రభుత్వాల తప్పులను సరిచేసేందుకే అధిక శాతం తమ శక్తియుక్తులను వినియోగించాల్సి వస్తోందని అన్నారు. గత ప్రభుత్వాల కారణంగా మూటగట్టుకున్న ప్రతికూల అభిప్రాయాన్ని తొలగించుకుంటున్నామని అన్నారు. ఈ నష్టాన్ని సరిచేసేలా భవిష్యత్తుకు తగిన విధానాలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గ్లోబల్ సౌత్‌గా పేరు పడ్డ దేశాల తరఫున భారత్ అంతర్జాతీయ వేదికలపై బలంగా తన వాణిని వినిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచదేశాలకు విశ్వసనీయ భాగస్వామిగా భారత్ అవతరించిందని చెప్పారు. కాంగ్రెస్‌కు దార్శనికత లేదని విమర్శించారు. ఫలితంగా భారత్ చాలా కాలం పాటు కష్టాలు పడిందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా వ్యవస్థలు బలహీనపడతాయని అన్నారు. ప్రపంచంలో అగ్రగామి దేశాలు భారత్‌తో వాణిజ్య ఒప్పందాల కోసం ఉత్సుకతతో ఉన్నాయని చెప్పారు. ఈయూ ట్రేడ్ డీల్‌తో ప్రపంచంలో స్థిరత్వంపై వివిధ దేశాలకు నమ్మకం పెరిగిందని అన్నారు. అమెరికాతో ఒప్పందంతో ఈ భావన మరింత బలపడిందని వ్యాఖ్యానించారు. ఇకపోతే కాంగ్రెస్‌పై ప్రధాని మోదీతీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీకి దూరదృష్టి, ఎటువంటి ప్రణాళిక లేదన్నారు. తనతోపాటు ఓ వర్గంపైనా ద్వేషాన్ని పెంచుకుంటోం దన్నారు. ఇటీవల లోక్‌సభలో చోటుచేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రసంగించిన ప్రధాని మోదీ.. దీనిపై లోక్‌సభలో చర్చ జరగకపోవడం అత్యున్నత పదవికే అవమానకరమన్నారు. దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదు. దేశం సరైన మార్గంలో వేగంగా పురోగమిస్తోంది. యూపీఏ హయాంలో భారత్ 11వ ఆర్థిక వ్యవస్థగా ఉంటే.. ఎన్డీయే హయాంలో మూడో స్థానానికి చేరుకోనుంది. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది. గతంలో మనతో ఒప్పందానికి పలు దేశాలు ముందుకొచ్చేవి కావు. ఇప్పుడు అభివృద్ధి చెందిన దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాం. భారత్ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన పరిస్థితి లేదు.తయారీ రంగంలో బలమైన ఎకో సిస్టమ్ ఉంటేనే ఒప్పందాలకు ముందుకొస్తారు. రిఫార్మ్, పెర్ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్.. నినాదంతో దూసుకెళ్తున్నాం. అన్ని విషయాల్లో పోటీ పడేందుకు భారత్ ఇప్పుడు సిద్ధంగా ఉంది. అనేక దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతుండగా.. మనదగ్గర యువత జనాభా అధికంగా ఉంది. మన యువతకు ప్రపంచ దేశాలన్నీ స్వాగతం పలుకుతున్నాయి. బ్యాంకుల బలోపేతానికి అనేక సంస్కరణలు తెచ్చాం. ప్రభుత్వ రంగ సంస్థలకు అండగా నిలిచాం. బ్యాంకుల నుంచి ఇప్పుడు పేదలకు రుణాలు అందుతున్నాయి. ముద్ర యోజన ద్వారా అనేక మంది స్వయం ఉపాధి పొందుతున్నారు. దీని కింద రూ.30లక్షల కోట్ల రుణాలు ఇచ్చాం. 10కోట్ల మంది స్వయం సహాయక సంఘాల మహిళలు లబ్ది పొందారు. 2014 తర్వాత ఎ÷–లానింగ్ కమిషన్‌ను తీసేసి నీతిఆయోగ్‌ను తెచ్చాం. ఇది వేగంగా, సమర్థంగా పనిచేస్తోంది. అక్రమార్కులను రక్షించేందుకు బెంగాల్ ప్రభుత్వం కోర్టును ఆశ్రయిస్తోంది. అభివృద్ధి చెందిన దేశాలు కూడా అక్రమ వలసదారులను బయటకు పంపించివేస్తున్నాయి. బెంగాల్‌లో మాత్రం అటువంటి వారిని రక్షించే ప్రయత్నం చేస్తున్నారు. దేశ ప్రజల హక్కులు హరిస్తున్నారని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# సంపాదకీయం

## మోహన్ బాబు వర్సిటీలో సినిమా తరహా శిక్షలా ?

నటుడు మోహన్ బాబు విద్యాసేవ ఎలాంటిదో బట్టబయలు అయ్యింది. పైకి నీతి సూత్రాలు వల్లిస్తూ.. జలగల్లా పీక్కుతుంటున్న తీరు వెలుగు చూసింది. తను పేదలకు ఉచితగా విద్యను అందిస్తున్నానని చెబుతున్న బాంబికపు మాటలు ఉత్తవే అని తేలింది. ఇదంతా ఒక ఎత్తయితే ఇటీవల ఓ విద్యార్థి ఆత్మహత్య మరింత కలకలం రేపుతోంది. ఇక్కడి అవినీతిపై ప్రశ్నించిన విద్యార్థులను కిడ్నాప్ చేయించడం చూస్తే మోహన్ బాబు ఆయన తనయుడు ఎంతకు తెగించారో అర్థం చేసుకోవచ్చు. నిజానికి కార్పోరేట్ కళాశాలల అవినీతి కథలు అనకొండలా బుసలు కొడుతున్నాయి. అనుమానాస్పద మరణాలు, ఆత్మహత్యలపై ప్రభుత్వాలు కిమ్మనడం లేదు. నయా ఆర్థిక విధానాల పుణ్యమా అని కార్పొరేట్ల చేతుల్లో చిక్కుకున్న విద్యావ్యవస్థకు ఇప్పటికే లాభార్జన ప్రధానంగా మారింది. అక్కడి నుండి తమ ఖజానాలు నింపుకోవడానికి, ఎంతటి దారుణమైనా చేసే మాఫియా ముఠాల స్థాయికి కార్పొరేట్ విద్యా వ్యవస్థ దిగజారుతున్న తీరుకు తాజా పరిణామం ఒక నిదర్శనం. ఇది ఒక్క మోహన్ బాబుకే పరిమితం కాదు. ఇప్పుడు మోహన్‌బాబు వ్యవహారం బయపడింది. గతంలో నారాయణ, శ్రీచైతన్య స్కూళ్లు, కాలేజీల్లో వందల మంది పిల్లలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అనుమానాస్పద మృతి చెందారు. ఇవన్నీ బయటకు రాకపోవడానికి ఘనత వహించిన పాలకుల తీరే కారణం. ఇక మోహన్ బాబు విద్యాసంస్థల వ్యవహారానికి వస్తే..ఫీజుల దందాపై గళమిప్పిన ఎస్ఎఫ్ఐ నేతలను కిడ్నాప్ చేయడానికి తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం బరితెగించిన తీరు దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. బౌన్సర్లతో విద్యార్థి నేతలను బలవంతంగా ఎత్తుకుపోవడం, వారిపై అమానుషంగా దాడి చేయడం వంటి చర్యలు ఆ విశ్వవిద్యాలయంలో నేరాలు వ్యవస్థీకృతమైన తీరుకు, యాజమాన్య నేర ప్రవృత్తికి నిదర్శనాలు. సినిమాలో విలన్‌లా మోహన్ బాబు నిజజీవితంలో కూడా వ్యవహరించారన్న ఆరోపణలకు సమాధానం చెప్పుకోవాలి. విద్యాసంస్థల్లో సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేయడం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం సహజ పరిణామమే. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో జరిగింది కూడా ఇదే! కానీ, విద్యాసంస్థ యాజమాన్యం అన్ని పరిధిలను అతిక్రమించి ప్రశ్నించిన వారిని ఎత్తుకెళ్లి, భౌతికదాడులు చేసి, అంతం చేసేలా వ్యవహరించడం ఖచ్చితంగా బరితెగింపునకు నిదర్శనం. సొంత జిల్లాలో ఇంతటి దారుణం జరిగినా సిఎం చంద్రబాబు ఇప్పటి వరకు నోరు మెదపలేదు. దీనిగురించి ఆరా తీయలేదు. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో ఫీజుల దందాపై దుమారం రేగడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ అధిక ఫీజుల వసూలు, నిబంధనల ఉల్లంఘనలపై ఆరోపణలు వచ్చాయి. రకరకాల పేర్లతో సాగిన ఫీజుల దందా శృతి మించడంతో నియంత్రణ సంస్థల జోక్యం, కోర్టుల దాకా ఈ వివాదాలు వెళ్ళాయి. దాదాపు 26 కోట్ల రూపాయలను యాజమాన్యం అక్రమంగా వసూళ్లు చేసినట్లు ఉన్నత విద్యామండలి నిర్ధారించింది. అక్రమ వసూళ్లకు పాల్పడటంతో 15 కోట్ల రూపాయల జరిమానాను ఉన్నత విద్యామండలి విధించింది. విద్యార్థుల తల్లి దండ్రులు తమ కష్టార్జితాన్ని వెనక్కి తీసుకోవడానికి పోరాటం కొనసాగించారు. మరోసారి ఉన్నత విద్యామండలిని ఆశ్రయించారు. ఇది యాజమాన్యానికి నచ్చలేదు. యూనివర్శిటీ ప్రాంగణానికి వారిని పిలిపించి మోహన్‌బాబు కుమారుడు మంచు విష్ణు బౌన్సర్లతో దాడి చేయించడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివిధ విద్యార్థి సమస్యలపై పోరాటాలు చేసే విద్యార్థి సంఘాలు సహజంగానే ఈ దౌర్జన్యంపై దృష్టి సారించింది. విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలన్న డిమాండ్‌తో ఆందోళన చేపట్టింది, ఇది నచ్చని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం విద్యార్థులను బెదిరించడానికి మాఫియా అవతారమెత్తి కిడ్నాప్‌లకు, దాడులకు దిగడం అమానుషం.వివాదం ప్రారంభమైన వెంటనే యాజమాన్యం సంయమనం పాటించి, విద్యార్థులతోనూ, వారి తల్లిదండ్రుల తోనూ చర్చించి ఉంటే పరిస్థితి ఇంత దూరం వచ్చేది కాదు. బయటకు నీతి వాక్యాలు చెప్పే మోహన్ బాబు తన యూనివర్సిటీలో ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సింది. కానీ ఆయనకూడా మైనంగా ఉండడం చూస్తుంటే ఇదంతా తెలిసీ చేస్తున్నారనే ప్రచారం సాగింది. విద్యార్థుల నిరసనను అణచివేయాలన్న దృష్టిలో దాష్టీకాలకు తెగించడం సరికాదు. విద్యార్థులు తమ హక్కుల కోసం ప్రశ్నించడం, నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య హక్కు. నా యూనివర్ఇసటీ ఇది అని చెప్పడానిక కుదరదు. తాజా వ్యవహారంలో వెంటనే పోలీసులు స్పందించిన తీరు ప్రశంసనీయం. తక్షణమే వారు స్పందించకుంటే బౌన్సర్ల నిర్బంధంలో ఉన్న విద్యార్థి నేతల పరిస్థితి మరింత ఘోరంగా మారి ఉండేది. ఈ వ్యవహారంలో ఇప్పటికే విశ్వవిద్యాలయ పిఆర్ఓ సతీష్, మోహన్‌బాబు, మంచు విష్ణులపై కేసులు నమోదయ్యాయి. విచారణ పక్రియను వేగంగా పూర్తి చేసి, కిడ్నాపర్లు, వారి వెనుక వున్న వారిని కఠినంగా శిక్షించాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్న మోహన్‌బాబు యూనివర్శిటీని బ్లాక్ లిస్టులో పెట్టాలి. వారి తల్లిదండ్రుల నుండి అక్రమంగా వసూలు చేసిన కోట్లాది రూపాయల మొత్తాన్ని వెనక్కి ఇప్పించాలి. విద్యా సంస్థలు మాఫియా ముఠాలుగా మారకుండా, సామాజిక బాధ్యతతో పని చేసేలా, ఫీజులు, సదుపాయాలు, భద్రత వంటి అంశాల్లో అత్యంత పారదర్శకంగా వ్యవహరించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే!

## మున్సిపల్ కార్యాలయం పరిశీలించి పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 05,( విజన్ ఆంధ్ర) మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఫెలిసిటేషన్ కేంద్రం, ఎన్నికల ప్రచార వాహనాల అనుమతుల కేంద్రాలలో ఏర్పాట్లను, రిజిస్టర్ లను పరిశీలించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా. పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ రాజు, నోడల్ అధికారి మనోహర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్వేత, మున్సిపల్, ఎన్నికల సిబ్బంది, తదితరులు.

## ప్రజలకు అందించాల్సినవైద్యం పట్ల వైద్యులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**వెన్నచర్ల పీహెచ్‌సీలో వైద్యుల విధుల నిర్లక్ష్యంపై డాక్టర్ ప్రశాంత్‌పై జిల్లా కలెక్టర్ ఆగ్రహం**

**ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే చర్యలు తప్పవు**

**ఉద్యోగం చేయడం ఇష్టం లేకపోతే రాజీనామా చేసి ఇంటికి వెళ్ళండి**

**వైద్య సిబ్బందికి హెచ్చరికలు చేసిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



కొల్లాపూర్ ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర): నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పెద్దకొత్తపల్లి మండలంలోని వెన్నచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సేవల కోసం వచ్చే ప్రతి రోగికి పూర్తిస్థాయి, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యులు, సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఓపీ నమోదు విభాగం, ల్యాబొరేటరీ, ఇన్‌పేషెంట్ వార్డు, ప్రసూతి విభాగం, మందుల పంపిణీ కేంద్రం తదితర విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. రోగులకు అవసరమైన అన్ని పరీక్షలు సక్రమంగా జరుగుతున్నాయా, మందులు సమయానికి అందుతున్నాయా అనే అంశాలపై ఆరా తీశారు. గర్భిణీ స్త్రీలకు అవసరమైన వైద్య పరీక్షలు, ప్రసూతి సేవలు, చిన్నారులకు టీకాలు, సాధారణ రోగాలకు చికిత్స, అత్యవసర సేవలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఆసుపత్రిలో పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు విషయంలో నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. గ్రామీణ ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపై విశ్వాసం పెంచుకునేలా మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్యులు, సిబ్బందిపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యులు వారంలో నాలుగు రోజులు రావట్లేదని వైద్య పరీక్షలు నిర్వహిస్తలేరని, రోగులకు సరైన వైద్య సేవలు అందిస్తలేరని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా, కలెక్టర్ డాక్టర్ ప్రశాంత్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగం చేయడం ఇష్టం లేకుంటే రాజీనామా చేసి వెళ్లిపోవాలని, వైద్య సేవలపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

విధినిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్ ప్రశాంత్ ను విధులనుంచి తొలగించాలని ఫోన్ ద్వారా డిఎంహెచ్వోను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించే వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట అధికారులు తదితరులు ఉన్నారు.

## ప్రజాస్వామ్యానికి బలమైన వేదికగా 'విజన్ ఆంధ్ర'

**- నిజమైన వార్తలతో ప్రజల మనసులకు దగ్గరగా పత్రికలు నిలవాలి : కేశపల్లి వెంకట్ రాంరెడ్డి**

**- చేవెళ్ల మున్సిపల్ 5వ వార్డు పల్లుట్టలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ**




చేవెళ్ళ,ఫిబ్రవరి 05 (విజన్ ఆంధ్ర): ప్రజల మనసులకు దగ్గరగా నిజమైన వార్తలను అందిస్తున్న 'విజన్ ఆంధ్ర' తెలుగు దినపత్రిక ప్రజాస్వామ్యానికి బలమైన వేదికగా నిలుస్తోంది అని భారతీయ జనతా పార్టీ నాయకులు కేశపల్లి వెంకట్ రాంరెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు పల్లుట్టలో గురువారం 'విజన్ ఆంధ్ర' తెలుగు దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన తన సతీమణి సంధ్యతో కలిసి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేశపల్లి వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ... సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తి పత్రికలకు ఉందని అన్నారు. నిజాయితీతో కూడిన వార్తలే ప్రజల్లో అవగాహనను పెంచుతాయని తెలిపారు. ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడమే నిజమైన జర్నలిజమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజల గుండె చప్పుడు వినిపించేలా వార్తలు రావాలని ఆకాంక్షించారు. పత్రికలు కేవలం వార్తలకే పరిమితం కాకుండా సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించే కథనాలే పత్రికలకు గుర్తింపునిస్తాయని అన్నారు. 'విజన్ ఆంధ్ర' దినపత్రిక అదే మార్గంలో ముందుకు సాగుతూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుంటోందని ప్రశంసించారు. నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణతో పత్రిక మరింత ప్రజలకు చేరువ కావాలని ఆకాంక్షించారు. సత్యం, సమతుల్యత, సమాజ హితం అనే విలువలతో పత్రిక ముందుకు సాగాలని కోరారు. భవిష్యత్‌లోనూ ప్రజాపక్షాన నిలిచే వార్తలతో 'విజన్ ఆంధ్ర' మరింత అభివృద్ధి సాధించాలని తెలిపారు. పత్రికకు, సంపాదక వర్గానికి తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణను విజయవంతం చేశారు.

## సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం

**- మరో సారి విధులకు గైర్హాజరు అయితే ఉపేక్షించం**

**- జిల్లా కలెక్టర్ కె.హరిత**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర): విధుల పట్ల సమయపాలన పాటించని అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల పలు ప్రభుత్వ శాఖల కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆబ్కారీ – మధ్య నిషేధ, పౌరసరఫరాలు, వ్యవసాయ, భూగర్భ జల, మత్స్య, వైద్య ఆరోగ్య, విద్య, భూ కొలతల శాఖల కార్యాలయాలను తనిఖీలు నిర్వహించి గైర్హజరు అధికారులు, సిబ్బంది హాజరు పట్టికలను చూసి అయిన వారి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొంతమంది డిప్యూటేషన్ పై పనిచేస్తున్నారని అధికారులు వివరించారు. హాజరైన అధికారులు రిజిస్టర్లు సంతకం చేయకపోవడాన్ని గుర్తించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు సకాలంలో అందాలంటే అధికారులు, సిబ్బంది విదుల పట్ల సమయపాలన పాటించాలని, చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని తెలిపారు. మరోసారి సమయానికి విధులకు హాజరుకాని సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఐ ఎఫ్ ఎస్ అధికారి భార్గవ్ కుమార్, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ పోలింగ్ ప్రక్రియను పి ఓ, ఎ పి ఓ లు పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కే హరిత**

రెండవ సాదారణ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియనుపోలింగ్ అధికారులు సహాయ పోలింగ్ అధికారులు తమకు అప్పగించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కే . హరిత పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో పోలింగ్ అధికారులు సహాయ పోలింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కే. హరిత ఎన్నికల సాదారణ పరిశీలకులు ఆలోక్ కుమార్ ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు శిక్షణ ఐ ఎఫ్ ఎస్ అధికారి భార్గవ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పోలింగ్ అధికారులు సహయ పోలింగ్ అధికారులు సమర్తవంతంగా నిర్వహించాలన్నారు. మున్సిపల్ ఎన్నికలు బ్యాలెట్ పద్దతిలో ఉంటాయని పోలింగ్ ప్రక్రియలో వినియోగించే ప్రతి పత్రము పై అవగాహనా కలిగి ఉండాలని . పి ఓ డైరీలో ప్రతి అంశాని క్షుణ్ణంగా నమోదు చేయాలన్నారు . ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతాన్ని జోనల్ అధికారులకు అందించాలన్నారు . పోలింగ్ ప్రక్రియలో వినియోగించే సామాగ్రిని, బ్యాలెట్ పత్రాలను సరి చుసుకోవలన్నారు . పోలింగ్ ప్రక్రియలో ఎ చిన్న పొరపాటు లేకుండా ప్రశాంతంగా నిర్వహించేలా ఇతర పోలింగ్ సిబ్బందితో సమన్వయము తో వ్యవహరించాలన్నారు . ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఎక్కడ ఉల్లంగించ కూడదన్నారు . ఎన్నికల కమిషాన్ నిబందనలకు లోబడి విదులు నిర్వహించాలన్నారు . ఈ కార్యక్రమంలో పోలింగ్ అధికారులు సహాయ పోలింగ్ అధికారులు మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

## అభ్యర్థుల ఖర్చుల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలి


**మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు దేవేందర్ రెడ్డి**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చుల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు దేవేందర్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని ఎన్ ఐ సి వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, వీడియో సర్వేయలెన్స్, సి. ఎం. సి. బృందాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల జయ పరిశీలకులు మాట్లాడుతూ అభ్యర్థుల ఖర్చులను పక్కాగా నమోదు చేయాలని తెలిపారు. చెక్ పోస్ట్ ల వద్ద ప్రతి వాహనాన్ని తనిఖీ చేపట్టాలని, 50 వేల రూపాయల పరిమితికి మించి నగదు తరలిస్తే సరైన అనుమతి పత్రాలు పరిశీలించాలని, అనుమతి పత్రాలు లేకుండా నగదు తరలిస్తే సీజ్ చేయాలని తెలిపారు. అభ్యర్థులు సభలు, సమావేశాలు, ర్యాలీలపై నిఘా పెట్టాలని, దినపత్రికలలో వచ్చే పెయిడ్ న్యూస్ లు, ప్రచార ప్రకటనలను, ప్రసార సాధనాలలో వచ్చే చెల్లింపు వార్తల వివరాలను, సంబంధిత అభ్యర్థుల వివరాలను ప్రతిరోజు నివేదికలు అందించాలని తెలిపారు. ఎన్నికలలో అభ్యర్థులు ఖర్చు చేసే ప్రతి రూపాయిని అభ్యర్థుల ఖాతాలలో నమోదు చేయాలని, ఎన్నికలలో ప్రలోభాలు జరగకుండా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం నిఘా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని, ఆబ్కారీ శాఖ అధికారులు ప్రతిరోజు నిల్వ వివరాలు, అమ్మకాల నివేదికలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైజనింగ్ అధికారి నదీమ్,హౌహౌఎన్నికల బృందాలహౌహౌఅధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక పంటల సాగుకు రైతులను అధికారులు ప్రోత్సహించాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**




నిర్మల్, ఫిబ్రవరి 05,(విజన్ ఆంధ్రా); ఆధునిక పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గురువారం, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు వ్యవసాయం లాభసాటిగా మార్చేలా అధికారులు చేయూతను ఇవ్వాలని అన్నారు. పంట మార్పిడి విధానం రైతులకు అలవాటు చేయాలని తెలిపారు. సహజ ఎరువుల వాడకం పెంచేలా కృషి చేయాలని చెప్పారు. అవసరాన్ని బట్టి భూసార పరీక్షలు నిర్వహిస్తూ, మోతాదుకు మించిన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాలపై రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని వివరించారు. ప్రస్తుత కాలంలో సేంద్రీయ పంట ఉత్పత్తుల డిమాండ్, ప్రాముఖ్యత, లాభాలు, సాగు మెలుకువలు, అధికారులు రైతులకు వివరించి, ప్రోత్సహించాలని సూచించారు. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ కింద నిర్దేశించిన అన్ని లక్ష్యాలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. రైతులందరికీ ప్రభుత్వాలు అందించే ప్రోత్సాహకాలు తప్పనిసరిగా అందించాలని వివరించారు. క్షేత్ర స్థాయిలో మండల వ్యవసాయ అధికారులు ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండాలని చెప్పారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఆయిల్ పామ్ పంటల సాగు విస్తీర్ణం మరింత పెంచాలని తెలిపారు. ఆయిల్ పామ్ పంటల సాగుతో రైతులు తక్కువ శ్రమ, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చునని, అలాగే ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాల విషయాలు రైతులకు తెలియజెప్పి, ఆయిల్ పామ్ పంట విస్తీర్ణం పెంచాలని అన్నారు. దీనితో పాటుగా రైతులకు అధిక లాభసాటిగా ఉండే ఉద్యాన పంటలైన పండ్లు, కూరగాయలు, పూల పంటల విస్తారం పెంచే విధంగా అధికారులు చొరవ చూపాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఎడిఎ లు విద్యాసాగర్, శ్రీనివాస రాజు, సుజాత, వీణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ విమెన్స్ హాస్టల్‌లో అగ్నిప్రమాదం

హైదరాబాద్,ఫిబ్రవరి 5 : ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్‌లో గల ఓ ఉమెన్స్ హాస్టల్లో గురువారం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై స్థానికులు అగ్నిమాపక అధికారులు, పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అదృష్టవశాత్తూ ప్రమాద సమయంలో ఆ వసతి గృహంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీనగర్‌లోని సుధామ పీజీ అకామడేషన్ ఫర్‌ఉమెన్స్ హాస్టల్లో అగ్నిప్రమాదంజరిగింది.హాస్టల్‌లోఉన్న యువతు లంతా.. విధులు, కాలేజీలకు వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఒకవేళ రాత్రి సమయంలో లేదా విద్యార్థులు న్న సమయంలో ఈ ఘటన జరిగి ఉంటే పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ అగ్నిప్రమాదం షార్ట్ సర్క్యూట్ వల్ల సంభవించి ఉండవచ్చని పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది భావిస్తున్నారు. మంటలు వేగంగా వ్యాపించడంతో స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు.


## న్యాయవాదుల విధుల బహిష్కరణ

పెద్దపల్లి : చేవెళ్ల బార్ అసోసియేషన్ సభ్యురాలు యువ మహిళా న్యాయవాది స్వప్న ను దుండగులు అతి కిరాతకంగా హత్య చేసిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి అన్నారు. ఈ దారుణ హత్యకు నిరసనగా గురువారం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులకు హేయమైన చర్య అని, వారి రక్షణ కోసం ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొయిని భూమయ్య , న్యాయవాదులు భూసారపు బాల కిషన్ ప్రసాద్, మాదూరి ఆంజనేయులు, పడాల శ్రీరాములు, ఆకారపు సరోత్తం రెడ్డి, జోగుల రమేష్, చిలుక ఆనంద్, వంగళ యుగేందర్ రెడ్డి, వేముల స్నేహ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం నుండి తమ్మినేని కోటేశ్వరరావు బహిష్కరణ

ఖమ్మం ఆర్ సి ఫిబ్రవరి 5 ( విజన్ ఆంధ్ర)పార్టీ నిర్ణయాలను, క్రమశిక్షణను ఉల్లంఘించి, పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్న తమ్మినేని కోటేశ్వరావును పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు సిపిఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఊరడి సుదర్శన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీకి సంబందం లేకుండా కోటేశ్వరరావు చేసిన చర్యలు పార్టీకి తీవ్ర నష్టం కలిగించాయని, ఆయా సందర్భాలలో అంతర్గతంగా క్రమశిక్షాణ చర్యలు తీసుకున్నప్పటికి ఆయన ప్రవర్తనలో మార్పు రాలేదన్నారు. ఆయన చేసిన పొరపాటులన సరిదిద్దటానికి అనేక ప్రయత్నాలు చేసిన మార్పు రాలేదని సుదర్శన్ రెడ్డి తెలిపారు. తాజాగా ఏదులా పురం మున్సిపల్ ఎన్నికలలో ప్రత్యర్థిగా ఉన్న కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులతో కుమ్మక్కై పార్టీ నిర్ణయానికి భిన్నంగా తన భార్యను పోటీ నుండి ఉపసంహరించి తమ్మినేని కృష్ణయ్య భార్య ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి సహకరించడమే కాకుండా , తెల్దారు పల్లిలో మిగతా ఇద్దరు పార్టీ అభ్యర్థులను కూడా ఉపసంహరించే ప్రయత్నాశీ చేశాడని తెలిపారు. పార్టీ శ్రేణులు, ప్రజలు అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి.

# నృత్యోత్సవంలో నటరాజ కళాక్షేత్రం విద్యార్థుల ప్రతిభ



జన్నారం, ఫిబ్రవరి 05 (విజన్ ఆంధ్ర) : నటరాజ కళాక్షేత్రం విద్యార్థులు నృత్యత్సవంలో మరోసారి ప్రతిభ కనబరచి భేష్ అనిపించుకున్నారు.అరుణా చలంలోని లంబోదర అకాడమీ ఆధ్వర్యంలో జన వరి 31న నిర్వహించిన అరుణాచల నృత్యోత్సవం లో జన్నారం, లక్సెట్టిపేటలోని నటరాజ కళాక్షేత్రం విద్యార్థులు పాల్గొని తమ అద్భుతమైన నృత్య ప్ర దర్శనలతో ప్రేక్షకులను అలరించారు. కళాక్షేత్రం మాస్టర్ నర్మద మార్గదర్శకత్వంలో శిక్షణ పొందిన విద్యార్థులు చేసిన కూచిపూడి నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తమ నైపుణ్యం, భావప్రక టన, లయాత్మకతతో నృత్యోత్సవానికి మరింత శోభను తీసుకొచ్చారు.ఈ సందర్భంగా నిర్వాహకు లు విద్యార్థులను అభినందించగా, తల్లిదండ్రులు కళాప్రియులు గురువు నర్మద శిక్షణను నటరాజ కళాక్షేత్రం సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. భ విష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాల్లో పాల్గొ ని కళారంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరాలని విద్యార్థులకు తెలిపారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమా,వెన్నచర్ల పీహెచ్‌సీలో వైద్యుల విధుల నిర్లక్ష్యంపై డాక్టర్ ప్రశాంత్‌పై జిల్లా కలెక్టర్ ఆగ్రహం,



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 05 పెద్దకొత్తపల్లి మండలంలోని వెన్నచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సేవల కోసం వచ్చే ప్రతి రోగికి పూర్తిస్థాయి, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యులు, సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.ఓపీ నమోదు విభాగం, ల్యాబొరేటరీ, ఇన్‌పేషెంట్ వార్డు, ప్రసూతి విభాగం, మందుల పంపిణీ కేంద్రం తదితర విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. రోగులకు అవసరమైన అన్ని పరీక్షలు సక్రమంగాజరుగుతున్నాయా, మందులుసమయానికిఅందుతున్నాయా అనే అంశాలపై ఆరా తీశారు.గర్భిణీ స్త్రీలకు అవసరమైన వైద్య పరీక్షలు, ప్రసూతి సేవలు, చిన్నారులకు టీకాలు, సాధారణ రోగాలకు చికిత్స, అత్యవసర సేవలు ఎప్పటికప్పుడుఅందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఆసుపత్రిలో పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు విషయంలో నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు.గ్రామీణ ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపై విశ్వాసం పెంచుకునేలా మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్యులు, సిబ్బందిపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యులు వారంలో నాలుగు రోజులు రావట్లేదని వైద్య పరీక్షలు నిర్వహిస్తలేరని, రోగులకు సరైన వైద్య సేవలు అందిస్తలేరని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా, కలెక్టర్ డాక్టర్ ప్రశాంత్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉద్యోగం చేయడం ఇష్టం లేకుంటే రాజీనామా చేసి వెళ్లిపోవాలని, వైద్య సేవలపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. విధినిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్ ప్రశాంత్ ను విధులనుంచి తొలగించాలని ఫోన్ ద్వారా డిఎంహెచ్వోను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించే వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట అధికారులు తదితరులు ఉన్నారు.

## నిజాయితీగా పనిచేసే కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అభ్యర్థులను గెలిపించండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 05 ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు నిజాయితీగా పనిచేసే కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ పిలుపునిచ్చారు .నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో పోటీ చేస్తున్న సిపిఐ అభ్యర్థికి కపిలవాయి మానస గోపి చారి గారి ని గెలిపించాలని కోరుతూ నేడు సిపిఐ 20వ వార్డులో ప్రచారం నిర్వహించింది సమాజంలో పేరుకుపోయిన అవినీతి లంచగొండితనం స్వార్థం ఇవేవీ లేకుండా ప్రజలందకు ప్రజలందరికీ సమ న్యాయం జరగాలని కోరుకునే కమ్యూనిస్టులు గెలిపించడం ద్వారా మున్సిపాలిటీలో ప్రజల వాణి వినిపించే అవకాశం దక్కుతుందని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నేడు జరుగుతున్నటువంటి ఎన్నికల తీరు అత్యంత బాధాకరంగా ఉన్నాయని డబ్బు మద్యం కానుకలు కలగల్పి పవిత్ర రాజకీయాన్ని అంగడి సరుకుగా మార్చింది నేటి రాజకీయ వ్యవస్థ అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిజాయితీగా నిబద్ధత పనిచేసే కమ్యూనిస్టులను గెలిపించడం ద్వారా ప్రజల వారసులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మారేడు శివ శంకర్ పేరమల గోపాల్ తప్పెట కిరణ్ కుమార్ సిపిఐ పట్టణ కార్యదర్శి కపిలవాయి గోపీచారి నాయకులు రాధాకృష్ణ బాల పీర్ బొగురమ్మ జి రవి చంద్రకళ సింగోటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆశావాహులకు అందరికీ న్యాయం చేస్తాం కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయండి

## పోటీలో ఉన్న రెబల్స్ కు విత్ డ్రా చేసుకున్న నాయకులకు భరోసా ఇచ్చిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



కరీంనగర్ జిల్లా ప్రతినిధి 05 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ జిల్లా కార్పొరేషన్ లో వివిధ డివిజన్లలో పార్టీ టికెట్ ఆశించి టికెట్ రాక పోవడంతో రెబల్స్ గా పోటీ లో ఉన్న అభ్యర్థులు మరియు నామినేషన్ వేసి ఉపసంహరించుకున్న నాయకులకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. గురువారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ లో మంత్రి శ్రీధర్ బాబు ను కలిసారు. ఈ సందర్భంగా పలువురు మంత్రి శ్రీధర్ బాబుతో నాయకులు మాట్లాడుతూ కష్ట కాలంలో పార్టీ కోసం పని చేసినం మాకు పార్టీ టికెట్ రాకపోవడం బాధాకరమని అని అన్నారు.ఏదో విధంగా అందరికీ అవకాశం కల్పించి అందరికీ న్యాయం చేస్తామని పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేయాలని మీమీ డివిజన్లలో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని పార్టీ అందరికీ న్యాయం చేస్తుందని శ్రీధర్ బాబు సూచించారు. ఈ సమావేశంలో ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. వివిధ డివిజన్ల నుండి నాయకులు షబానా మహమ్మద్, కుదురత్ ఉన్నీసా బేగం,ఖంరోద్దీన్ చర్ల పద్మ,గడమల్ల శ్రీనివాస్,ముల్కల కవిత,అస్థాపురం రమేష్, యనమల మంజుల,జిడి రమేష్,చాంద్ పాషా ఉప్పరి అజయ్,గంగుల దిలీప్,సుదర్శన్,హనీఫ్,యోనా తదితరులు పాల్గొన్నారు.


# పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 05,(విజన్ ఆంధ్ర)2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన జరుగనున్న పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో పి.ఓ., ఎ.పి.ఓ. లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 ఓటర్లకు మించకుండా పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో కేటాయించబడిన సిబ్బందికి పోలింగ్ ప్రక్రియలోని ప్రతి అంశం తెలిసి ఉండాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ గోప్యత నిర్వహణ సక్రమంగా చేయాలని తెలిపారు. ఇతరులకు బదులుగా ఓటు వేయడం, ఒకటికి మించి ఓటు వేయడం జరగకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని, పోలింగ్ ముగిశాక తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలపై శిక్షణలో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ అధికారులకు కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, లైటింగ్, ఫ్యాన్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు మినహాయింపు కోరినట్లయితే ఆమోదించడం జరుగుతుందని, మిగతా వారికి అత్యవసర ఆరోగ్య పరిస్థితులు, ఇతర ఇబ్బందులు తలెత్తితే తప్ప పోలింగ్ విధులలో మినహాయింపు ఉండదని తెలిపారు. పోలింగ్ రోజున ఓటింగ్ సంబంధిత ప్రతి నమూనాను పూర్తిగా నింపాలని, పోలింగ్ నిర్వహణ ప్రక్రియలో పొరపాట్లకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. 11వ తేదీన పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, 12 రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని, అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ హరిప్రసాద్, మంచిర్యాల నగర పాలక సంస్థ జూనియర్ అకౌంట్ ఆఫీసర్ సిహెచ్. అనితాదేవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య అధికారులతో సమీక్ష సమావేశం



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర)జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు గారి అధ్యక్షతన నేడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సమావేశపు మందిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలవైద్యాధికారులతో మరియు పర్లేదు కానీ వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ జిల్లాలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల సూచికలను ప్రభుత్వము నిర్దేశించిన ప్రకారము సేవలందించి ఆన్లైన్లో నమోదు చేయాలని కోరినారు.ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు సమన్వయముతో పనిచేసే ఫలితాలు రాబట్టాలని, ఎవరైనా సమయపాలనను పాటించకుంటే వారి పైన పై అధికారులకు నివేదికలు పంపించి చర్యలు తీసుకుంటామని తెలిపినారు . డాక్టర్ ప్రకాష్ డిప్యూటీ డిఎంహెచ్వో నర్సంపేట మాట్లాడుతూ జిల్లాలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని కోరినారు త్వరలో క్యాన్సర్ వ్యాధి రాకుండా 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఇవ్వవలసిన వ్యాక్సినేషన్ ప్రారంభిస్తామని తెలిపినారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి హెపటైటిస్ బి వ్యాక్సినేషన్ ఇవ్వడానికి వెంటనే ప్రారంభించాలని కోరినారు.డాక్టర్ సయ్యద్ ఇఫ్తార్ అహ్మద్ సంక్రమిత అసంక్రమిత వ్యాధుల నివారణ ప్రోగ్రాం అధికారి మాట్లాడుతూ జిల్లాలో 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరిని స్క్రీనింగ్ చేసి వారిలో ఉన్న అసంక్రమిత వ్యాధుల ను గుర్తించి తగిన పరీక్షలు చేసి చికిత్సలు అందించి ఆన్లైన్లో నమోదు చేయాలని కోరినారు. వైద్యాధికారులు వారికి సంబంధించిన సిబ్బంది నీ ప్రోత్సహించి టార్గెట్ ను మార్చి 31 వరకు పూర్తి చేయాలని తెలిపినారు. డాక్టర్ ప్రసన్నలక్ష్మి మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి మాట్లాడుతూ జిల్లాలో ప్రతి గర్భిణీ స్త్రీని నమోదు చేసి వారికి అందించవలసిన సేవలు అందించి మాతా శిశు మరణాలు లేకుండా చూడాలని కోరినారు. జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా గర్భవతి పేరు నమోదు చేసుకున్న వెంటనే వారు ప్రసవించే వరకు అందించవలసిన సేవలను గుర్తించి సేవలందించాలని అలాగే ఎవరు కూడా గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా అవగాహన కల్పించాలని అలాగే ప్రోత్సహించిన వారికి గర్భక్త లింగ నిర్ధారణ చేసిన వారికి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపినారు.డాక్టర్ సరిత క్షయ వ్యాధి నివారణ ప్రోగ్రాం అధికారి మాట్లాడుతూ జిల్లాలో క్షయవ్యాధి లక్షణాలతో బాధపడుతున్న వారిని ప్రతి ఒక్కరిని గుర్తించి పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు అందించి క్షయ వ్యాధి లేకుండా జిల్లాను ముందు వరుసలో ఉంచడానికి ప్రయత్నం చేయాలని కోరినారు. డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ ఎన్ సి డి డాక్టర్ సత్యేంద్రనాథ్, టిబి కన్సల్టెంట్ డాక్టర్ బ్లెస్సి, ఇమ్మ్యూనైజేషన్ కన్సల్టెంట్ శ్రీ డేవిడ్ దామెర వారి వారి ప్రోగ్రాముల పైన ప్రజెంటేషన్ చేసి తగిన సూచనలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, పల్లె దావకాన డాక్టర్లు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేట రోడ్ షోలో నిప్పులు చెరిగిన మంత్రి పొంగులేటి



ఖమ్మం బ్యూరో , ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర)మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అశ్వారావుపేటలో గురువారం నిర్వహించిన భారీ రోడ్ షోలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రతిపక్షాలపై విమర్శనాస్త్రాలు సంధించారు. గత పదేళ్ల పాలనలో పేదవాడి సొంతింటి కలను కేసీఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని, కమిషన్ల కోసమే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చారని ఆయన మండిపడ్డారు.ప్రచార సభల్లో మంత్రి మాట్లాడుతూ... "గత పాలకులు పేదవాడి ఆత్మగౌరవమైన ఇల్లు కట్టించడం కంటే, తమ జేబులు నింపుకోవడానికే మొగ్గు చూపారు. పేదవాడికి ఇల్లు కట్టిస్తే కమిషన్లు రావని, లక్షల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వచ్చే వేల కోట్ల కమిషన్ల కోసమే ప్రాధాన్యత ఇచ్చారు" అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని, అందులో అశ్వారావుపేటకే 4,500 ఇళ్లు కేటాయించినట్లు గుర్తుచేశారు.లిదొరల పాలన వర్సెస్ పేదల పాలనలినాడు వరి వేస్తే ఉరే అన్న దొరల పాలన చూశాం.. నేడు రైతును రాజును చేస్తున్న ఇందిరమ్మ పాలన చూస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతులకు బేడీలు వేస్తే, తాము అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి చిత్తశుద్ధిని నిరూపించుకున్నామన్నారు.పతిపక్షాలకు డిపాజిట్లు కూడా దక్కవుఅశ్వారావుపేట అభివృద్ధిని విస్మరించిన వారికి ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని మంత్రి హెచ్చరించారు. రూ. 230 కోట్లతో నియోజకవర్గాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని హామీ ఇచ్చారు. సర్వే నంబర్ 911, 1228 వంటి దశాబ్దాల నాటి భూ సమస్యలను పరిష్కరించే బాధ్యత రెవెన్యూ మంత్రిగా తానే స్వయంగా తీసుకుంటానని హామీ ఇచ్చారు.అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రానికే 'తీపి కబురు' అందించిన అశ్వారావుపేట, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభంజనానికి నాంది పలకబోతోందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులను, మిత్రపక్షమైన సీపీఐ(ఎం) అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి, ప్రతిపక్షాలకు రాజకీయ సమాధి కట్టాలని పిలుపునిచ్చారు.

# మన ఓటు చేతి గుర్తుకే... మన శంకరన్న గెలువు కోసమే...

## 56 వ డివిజన్ లో మాజీ డిసిసి అధ్యక్షురాలు సురేఖ విస్తృత ప్రచారం



మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 05,(విజన్ ఆంధ్ర)జరగబోయే మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులనే భారీ మెజారిటీ తో గెలిపించాలని మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ప్రజలను కోరారు. బుధవారం 56 వ డివిజన్ లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నల్ల శంకర్ వార్డు ప్రజలతో కలిసి భారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పాటుపడుతుందని అన్నారు. డివిజన్ లో ఎలాంటి సమస్యలు ఉన్న ఎన్నికల అనంతరం పరిష్కరిస్తారని పేర్కొన్నారు. బిఆర్ఎస్, బీజేపీ దొందు దొందే నని విమర్శించారు. బిఆర్ఎస్ హయాంలో మున్సిపాలిటీ అభివృద్ధిని విస్మరించ్చారని ఆరోపించారు. మంచిర్యాల నియోజకవర్గం ను స్మార్ట్ సిటీ తరహాలో అభివృద్ధి చేసెందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటు వేయాలని పిలుపునిచ్చారు. 56 వ డివిజన్ లో నల్ల శంకర్ ను గెలిపించాలని, చేతి గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్



నల్లగొండ ఆర్ సి, ఫిబ్రవరి 05 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ అన్నారు.గురువారం అయన నల్గొండ జిల్లా, అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నది ? లేనిది? పాఠశాల హెడ్మాస్టర్, అలాగే విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ షెడ్ కు రేకులు కావాలని వంట సిబ్బంది హెడ్మాస్టర్ కోరిన కోరిక మేరకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా తీర్మానం చేయించి అంచనాలు పంపించాలని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిర్మాణంలో ఉన్న బాలికల టాయిలెట్స్ ను పరిశీలించారు.అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు బాగా చదవాలని, లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని సాధనకు కృషి చేయాలని చెప్పారు. కొందరు విద్యార్థులు యూనిఫార్మ్ ధరించకపోవడంపై కారణాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ ప్రతి విద్యార్థి పాఠశాలకు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించి రావాలని చెప్పారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ భూభారపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారంలో భాగంగా 130 వ సర్వే నంబర్ లో దరఖాస్తుదారు వతులోతు భాష పొలాన్ని తనిఖీ చేశారు. నిబంధనల ప్రకారం సర్వే నిర్వహించి వివరాలు పంపాలని తహసీల్దార్ ను ఆదేశించారు. పాత పట్టాదారు పాసుపుస్తకం లో పేరు ఉండి ఆన్లైన్లో కొత్త పాస్ పుస్తకం లోకి ఎక్కించేందుకు గాను జిల్లా కలెక్టర్ అక్కడికక్కడే అనుమతించారు.

జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ వి.రాగ్యనాయక్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, తదితరులు ఉన్నారు.

## గర్భిణిలకు, బాలింతలకు పౌష్టికాహారం తోనే ఆరోగ్యం



జన్నారం, ఫిబ్రవరి 05 (విజన్ ఆంధ్ర) : గర్భిణులు,బాలింతలు పౌష్టికాహారం ద్వారా ఆరోగ్యంగా ఉం టారని అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహా రాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గుగ్లవ త్ సంగీత రవినాయక్ అన్నారు. గురువారం రోజు న గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం-1లో చిన్నారు లకు అన్నప్రాసన కార్యక్రమంలో ఆమె పాల్గొని గర్భి ణీలకు, బాలింతలకు గుడ్లు, పౌష్టికాహారం అందిం చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 3 నుంచి 5 ఏళ్ల లోపు పిల్లలను ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రా లకు పంపించి పిల్లల శారీరక, మానసిక ఎదుగుద లకు తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో అంగ న్వాడీ టీచర్ జాడి సంజీవరాణి, వార్డు సభ్యులు శంకర్, మల్లేష్, ఆయా గుండ మమత, గర్భిణీలు బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు

# కలెక్టర్, అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

సంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 5, ( విజన్ ఆంధ్ర ప్రతినిధి): మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య, జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్ సమక్షంలో గురువారం నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న సంగారెడ్డి, సదాశివపేట, కోహిర్, జహీరాబాద్, నారాయణఖేడ్, ఆందోల్ – జోగిపేట్, ఇస్నాపూర్, ఇంద్రేశం, గుమ్మడిదల, గడ్డపోతారం, జిన్నారం మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, డిఇఓ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## "మంచం" గుర్తుకు ఓటు వేసి బిఎంపి అభ్యర్థులను గెలిపించండి
### --బిఎంపి పార్లమెంట్ ఇంచార్జ్ గద్దం విజయ్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 05, మున్సిపాలిటీ నుండి బరిలో నిలిచిన బహుజన్ ముక్తి పార్టీ అభ్యర్థులు ఇంటికి ప్రచారాన్ని ముమ్మరం చేస్తూ ఓటర్లను "మంచం"గుర్తుకు ఓటు అడుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. ఈసందర్భంగా 16 వార్డు అభ్యర్థి కావలి రామకృష్ణ గారిని "మంచం" గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బహుజన్ ముక్తి పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ గద్దం విజయ్ గారు ఓటర్లనుఅభ్యర్థించారు. ఇప్పుడున్నకాంగ్రెస్,బిఆర్ఎస్,బిజేపి పార్టీలు పేద,మధ్య తరగతి ప్రజల ఓట్లతో గద్దెనెక్కి పేదల గూర్చి పట్టించుకోకుండా బడా పెట్టుబడిదారులకు,డబ్బు,పలుకుబడి ఉన్న వారికి మరియు అగ్రకులాలకు మాత్రమే ప్రభుత్వ నిధులు ఖర్చు చేస్తూ ఎస్సీ,ఎస్టీ,బిసి మరియు మైనారిటీలలోని పేద వర్గాలను మోసం చేస్తున్నాయి.అదే విధంగా 2వ వార్డు అభ్యర్థి బాకీ పరశు రాములు,5వ వార్డ్ అభ్యర్థి బి వెంకట్ రాములు,13వ వార్డు అభ్యర్థి ఎ శివ కుమార్ లను "మంచం"గుర్తుకు ఓటు వేసి బహుజన్ ముక్తి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చంద్రయ్య,శివ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా కేంద్రంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ నిరసన



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర)జనవరి 5సిద్దిపేటలో జిల్లా కేంద్రంలో గల రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ఆధ్వర్యంలో నిరసన. 2024 మార్చి నుండి రిటైర్ అయిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల బకాయిల సాధన కొరకై చలో రాజ్ భవన్ కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా రాష్ట్ర రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ శ్రీ కోహెడ చంద్రమౌళి గారి అక్రమ అరెస్ట్ నిరసిస్తూ నల్ల బ్యాడ్జిలు ధరించి సిద్దిపేటలోని ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణంలోని పెన్షనర్ల సంఘం కార్యాలయం టీజీ ఆర్ ఇ ఏ ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అక్రమంగా అరెస్టు చేసిన రాష్ట్ర కన్వీనర్ చంద్రమౌళి మరియు కరీంనగర్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి రవీందర్ గారిని బే షరతుగా విడుదల చేయాలని సిద్దిపేట జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి సోమగారి నాగిరెడ్డి మరియు ఆర్థిక కార్యదర్శి పన్యాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే 2024 మార్చి నుండి రిటైర్ అయిన ప్రభుత్వ పెన్షనర్లకు రావలసిన బకాయిలను ఏకమత్తంగా చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి జైన సత్యం , ఆర్థిక కార్యదర్శి రామకృష్ణయ్య మరియు మహిళా పెన్షనర్లు గ్యాదర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 7వ వార్డు అభివృద్ధే లక్ష్యం
### చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి
### స్పీకర్ సహకారంతో వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం
### అండర్ డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మాణం చేస్తాం
### 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కొప్పుల రామకృష్ణారెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05 (విజన్ ఆంధ్ర) : వార్డు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాత్రింబగళ్లు కృషి చేస్తానని 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కొప్పుల రామకృష్ణారెడ్డి అన్నారు. శాసనసభాపతి గడ్డ ప్రసాద్ కుమార్ సహకారంతో వార్డుకు అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. గురువారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల 7వ వార్డుకు చెందిన గుడుపల్లి మద్గుల్ చిట్టంపల్లి గ్రామాలలో గడపగడపకు తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వార్డులో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ ఫార్మేషన్ రోడ్లు నిర్మాణం పూర్తి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. వార్డు ప్రజలు నన్ను ఆదరించి ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను వేడుకున్నారు. నేను ఆశతో రావడం లేదని ఆశయంతో వస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. మీ కుటుంబ సభ్యులలో ఒకరిగా మసులుకొంటూ మీ సమస్యలు నా సమస్యలుగా భావించి పరిష్కరిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనునిత్యం వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన చెప్పారు. వార్డు ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరించేందుకు పనిచేస్తానని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పనేది

### ప్రభుత్వ పాఠశాలలు అంటే చిన్న చూపేలా
### ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని
### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బల్మూల ప్రేమ్ కుమార్,



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 05ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన కో రబడిందని ప్రభుత్వ పాఠశాలలంటే అధికారుల సైతం చిన్నచూపు చూస్తున్నారని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలని అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో లింగాల మండలం హైస్కూల్లో సభ్యత్వకార్యక్రమం నూతన కమిటీ ఎన్నిక . ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించి ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులో నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు నెలరోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటికే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు అందించాల్సిన ఏకరూప దిస్తులు ను నేటికి అందించలేదని దీన్నిబట్టి ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం ఎంత ప్రేమ చూపిస్తుందోఅర్థమవుతుందని ఆయన పేర్కొన్నారు . కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలు లో అధిక పీజుల ను అరికట్టాలి.జీవో నెంబర్ 42ను పట్టిష్టంగా అమలు చేయాలినీ వారన్నారు కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తున్న జిల్లాలో ఉన్న ప్రభుత్వ అధికారులు సోద్యం చూస్తున్నారు తప్ప అదికి ఫీజులు తీసుకుంటున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు వైపల్లం చెందారని ఆయన అన్నారు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు వారి ఇష్టానుసారంగా పీజులు పెంచాయని, ప్రభుత్వం వీటిపై దృష్టి సారించి ఫీజుల నియంత్రణ కు కఠిన చట్టాలు తేవాలి, ఫీజుల నియంత్రణ కమిటీ ని ఏర్పాటు చేయాలని అన్నారు అదేవిధంగా, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు అన్నారు .ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి విద్యార్థులకు సరైన ప్రత్యామ్నాయం చూపించాలని ఆయన అన్నారు, బల్మూరు పట్టణంలో ఉన్న హై స్కూల్ కిచెన్ రూమ్ పూర్తిగా కూలిపోవడం ఇక్కడ ఉన్న ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు అందరూ కలిసి విద్య అధికారులు మరియు రాజకీయ నాయకులకు సమస్యని వివరించిన వారు పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని. ఆరోపించారు, అనంతరం లింగాల మరియు బల్మూర్ మండలాల ఏఐఎస్ఎఫ్ మండల సమితి ఎన్నుకోవడం జరిగింది లింగాల మండల్ ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులుగా మీనాక్షి వర్షిత్, సహాయ కార్యదర్శిగా విగ్నేష్, ఉపాధ్యక్షులుగా మాధవి, కోశాధికారిగా వెంకటేష్ మండలం సమితి సభ్యులుగా పదిమంది ఎన్నుకోవడం జరిగింది, బల్మూరు మండలం సమితి అధ్యక్ష కార్యదర్శులు వసంత, భాను ప్రసాద్ ఉపాధ్యక్షులుగా సురేష్,సహాయకార్యదర్శిలుగా శ్రీజ, కోశాధికారురాలు శృతి, మండల సమితి సభ్యులుగా పదిమందికి ఎన్నుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు అచ్చంపేట నియోజకవర్గం మధు, ఆంజనేయులు సురేషు వాసు శివ బాలమణి సంజయ్ పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల్లో ప్రమాద ప్రదేశాల గుర్తింపు ఎలా
### లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి




ఖమ్మం బ్యూరో,ఫిబ్రవరి 5 ( విజన్ ఆంధ్ర) జాతీయ రహదారులు,ఎక్స్‌ప్రెస్‌వేల్లో ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో వాటి గుర్తింపు, నివారణ చర్యలపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్‌లో కీలక ప్రశ్నలు లేవనెత్తారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను ఏ ప్రమాణాలతో గుర్తిస్తున్నారని, వాటిపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటని ఆయన ప్రశ్నించారు. దీనికి జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.లిరాష్ట్ర ప్రభుత్వాల నివేదిక ఆధారంగా ప్రమాద బ్లాక్ స్పాట్లు జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేల్లో ప్రమాద ప్రదేశాల గుర్తింపును రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందే రోడ్డు ప్రమాద నివేదికల ఆధారంగా చేపడుతున్నట్లు తెలిపారు. మరణాలు లేదా తీవ్ర గాయాలకు దారితీసే నిర్దిష్ట సంఖ్యలో ప్రమాదాలు జరిగిన ప్రాంతాలను ప్రమాద బ్లాక్‌స్పాట్లుగా గుర్తిస్తున్నామని స్పష్టం చేశారు.ప్రమాదాల సమగ్ర సమాచారం కోసం ఈ-డీఏఆర్..సమాచారాన్ని సమగ్రంగా సేకరించి విశ్లేషించేందుకు ఎలక్ట్రానిక్ డిటైల్డ్ యాక్సిడెంట్ రిపోర్ట్' (ఈ డీఏఆర్) వ్యవస్థను అమల్లోకి తీసుకొచ్చినట్లు మంత్రి వెల్లడించారు. ఈ వ్యవస్థ ద్వారా దేశవ్యాప్తంగా ప్రమాదాల డేటాను ఒకే వేదికపై సేకరించి విశ్లేషించడం సాధ్యమవుతుందని చెప్పారు. దీని ఆధారంగా ప్రమాద ప్రదేశాల గుర్తింపు, నివారణ చర్యల అమలు, తీసుకున్న చర్యల పర్యవేక్షణతో పాటు ప్రమాదాలకు సంబంధించిన బీమా క్లెయిమ్‌లను వేగంగా పరిష్కరించేందుకు కూడా ఇది ఉపయోగపడుతుందని వివరించారు.

# కదం తొక్కిన గులాబీ దళం
## నామ-పువ్వాడ-తాత మధు రోడ్ షో కు భారీ స్పందన



వైరా , ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్రా)వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్, సీపీఎం అభ్యర్థులు విజయాన్ని కాంక్షిస్తూ గురువారం బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, వైరా మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ఆధ్వర్యంలో జరిగిన రోడ్ షో కు భారీ స్పందన లభించింది. అధిక సంఖ్య లో నాయకులు, కార్యకర్తలు పాల్గొని రోడ్ షో ను విజయవంతం చేసారు. ఈ సందర్భంగా ముందుగా వైరా ఎస్టీ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. అనంతరం పట్టణంలోని వివిధ వార్డుల్లో పర్యటించి ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థి కట్టా స్వరూప రాణి, బీఆర్ఎస్ మూడవ వార్డ్ అభ్యర్థి కారుకొండ బోసు, తొమ్మిదవ వార్డ్ సీపీఎం అభ్యర్థి గుడిమెట్ల రజితలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆయా వార్డుల్లో బీఆర్ఎస్, సీపీఎం నాయకులు, కార్యకర్తలతో కలిసి రోడ్ షో నిర్వహించి ఇంటింటా ప్రచారం చేపట్టారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ "కాంగ్రెస్ బాకీ కార్డు"లను ఇంటింటికి పంపిణీ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఈ సందర్భంగా వారు విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు గుర్తు చేస్తూ మరోసారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు

## ప్రభుత్వ భూముల సంరక్షణ సక్రమంగా నిర్వహించాలని
## రెవెన్యూ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి5 ఫిబ్రవరి సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల రెవెన్యూ రికార్డుల నిర్వహణ మరియు ప్రభుత్వ భూముల సంరక్షణ సక్రమంగా చేయాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి రెవెన్యూ అధికారులను ఆదేశించారు గురువారం జిల్లా కలెక్టర్ ఐడిఓసి సమావేశ మందిరంలో ఆర్డీవోలు మరియు అన్ని మండలాల తాసిల్దార్లతో అధికారులతో సమావేశం నిర్వహించి గ్రామాలు, మండలాలు మరియు డివిజన్ల వారీగా వివిధ రెవెన్యూ అంశాలపై సమీక్షించారు. ముఖ్యంగా భూభారతి దరఖాస్తులు తాసిల్దార్ నుండి జిల్లా కలెక్టర్ లాగిన్ వరకు గల పెండింగ్ దరఖాస్తులను పరిష్కారించడం మరియు ప్రభుత్వ భూముల పరిరక్షణపై సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో రెవెన్యూ వ్యవస్థ చాలా ముఖ్యమైనదని అన్నారు. భూ సంబంధిత సమస్యలు ప్రధానంగా ప్రజలు ఎదుర్కొనే సమస్యలలో ఒకటిగా ఉంటుందని అన్నారు. భూ పరిపాలనలో పారదర్శకత, జవాబుదారితనం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టంను పారదర్శకంగా అమలు చేసి భూ సమస్యలు లేకుండా ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదే అని అన్నారు. చట్టం ప్రకారం భూభారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలన ద్వారా దరఖాస్తుల త్వరగా అన్ని స్థాయిలలో పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకొని రెవెన్యూ వ్యవస్థ పై ప్రజలలో గౌరవం పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ప్రభుత్వ భూముల పరిరక్షణ రెవిన్యూ అధికారుల ముఖ్యమైన బాధ్యత అని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్ఓ ఆర్, 1బి తదితర అన్ని రకాల రెవెన్యూ రికార్డులను పక్కాగా నిర్వహించాలని సూచించారు. త్వరలోనే రెవెన్యూ రికార్డులపై డిప్యూటీ తాసిల్దార్లకు ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించాలని సూచించార ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, సిద్దిపేట, హుస్నాబాద్ ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, జిల్లాలోని అన్ని మండలాల తాసిల్దారులు, ఈడియం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది హత్య చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి
### నాగర్ కర్నూల్ జిల్లా బార్ ప్రెసిడెంట్ రవికాంత్ రావు డిమాండ్ చేశాడు



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 05 జిల్లా కోర్టు ముందు న్యాయవాదుల తో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రజల తరఫున న్యాయపోరాటం చేస్తున్న న్యాయవాదుల పైన దాడులకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలోనూ న్యాయవాదుల పైన దాడులు చేసి క్రూరంగా హతమార్చిన వ్యక్తులు తమ పలుకుబడి ఉపయోగించుకొని చట్టాలను లెక్కచేయకుండా యదేచ్చగా తిరిగి సమాజంలో తిరుగుతున్నారు. హత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించే వరకు న్యాయవాదులు సమష్టిగా పోరాడతామనిఅన్నారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కేసుపై వెంటనే ఫాస్ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి స్పెషల్ పీపీని నియమించి త్వరితగతిన మూడు నెలల వ్యవధిలోనే కేసు పూర్త చేసి అంతకులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో ఉన్న న్యాయవాదులందరు ఇలా అడ్వకేట్ల పై దాడికి పాల్పడే వారికేసులనువాదించకూడదని న్యాయవాదులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్, కొల్లాపూర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీపీ
### సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి
### పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 05,(విజన్ ఆంధ్ర)రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ గురువారం మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని గర్ల్స్ హై స్కూల్‌లోని 59,60 డివిజన్ల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్‌తో కలిసి సందర్శించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, అక్కడి పరిసరాలను సమీక్షించి,శాంతి భద్రతల పరంగా తీసుకోవాల్సిన పలు సూచనలను గుర్తించి, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికల సమయంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడకుండా అవసరమైన అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. ప్రజలు భయభ్రాంతులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించే వాతావరణం కల్పించడానికి, పోలింగ్ రోజు ఎలాంటి అక్రమాలు, ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా పోలీసులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఓటరు భయభ్రాంతులు లేకుండా ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా పోలీస్ తరపున అన్ని భద్రతా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, చట్టవిరుద్ధ చర్యలు ఎవరు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.స్థానిక ప్రజలకు,అన్ని పార్టీల కార్యకర్తలకు శాంతి భద్రతలు, చట్టపరమైన నిబంధనలు,ప్రవర్తనా నియమావళిని పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, మంచిర్యాల ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

## కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి
### 5వ వార్డును అభివృద్ధి చేయడమే లక్ష్యం
### కంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరుస్తా
### చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో వార్డును అభివృద్ధి చేస్తా
### బిజెపి 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వెంకట్ రెడ్డొల్ల శ్రవంతి శ్యామ్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05 (విజన్ ఆంధ్ర) : మీ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని 5వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి వెంకట్ రెడ్డొల్ల శ్రవంతి శ్యామ్ రెడ్డి అన్నారు. వార్డు అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని పేదవారికి అందేలా నా శాయ శక్తుల కృషి చేస్తానని అమె స్పష్టం చేశారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో వార్డు అభివృద్ధికి అత్యధిక నిధులు తెస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు ఫార్మేషన్ రోడ్లు నిర్మాణం చేస్తానని స్పష్టం చేశారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఆసరా పింఛన్లు నూతన రేషన్ కార్డులు ఇప్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. వార్డు ప్రజలు నన్ను ఆదరించి ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. వార్డు ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని వెల్లడించారు. నేను ఆశతో రావడం లేదని ఆశయంతో వస్తున్నానని ఆమె అన్నారు. మీ కుటుంబ సభ్యులలో ఒకరిగా భావించి నన్ను ఆదరించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో 5వ వార్డుకు చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ రాత పరీక్షకు నోటిఫికేషన్

సంగారెడ్డి జిల్లా, పిబ్రవరి 5, ( విజన్ ఆంధ్ర ప్రతినిధి) : పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పాలిసెట్ 2026 ఎంట్రన్స్ టెస్ట్ నోటిఫికేషన్ విడుదల 10వ తరగతి చదువుతున్న పూర్తి చేసిన విద్యార్థులది శుభవార్త డిప్లొమా ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించే తెలంగాణ పాలిటెక్నిక్ 2026 దరఖాస్తుల ఆహ్వానించ బడుతున్నాయని, ముఖ్యమైన తేదీలు: ఆన్లైన్ దరఖాస్తు ప్రారంభం పిబ్రవరి 2వ తేది నుండి ఏప్రిల్ 20వ తేది వరకు ఎస్సీ,ఎస్టీలకు రూ. 250లు, రూ. 500లు, రూ. 100లు పరీక్షతేది మే 13వ తేదిన ఫలితాలు పరీక్ష తర్వాత సుమారు 12 రోజుల్లో డిప్లొమా ద్వారా మీ భవిష్యత్తుకు బలమైన పునాది వేయండి. సంగారెడ్డి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ త్రి.పి. జానికదేవి ఒక ప్రకటనలో తెలియజేశారు.కొత్త కోర్సులు వృత్తి విద్యా కోర్సులు ఉపాధికి బాటలు అని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

## గ్రామపాలన అధికారుల సంఘం ఎన్నిక అధ్యక్షులుగా బలుసు రాజన్న



జన్నారం, ఫిబ్రవరి 05 (విజన్ ఆంధ్ర) : మండల గ్రామపాలన అధికారులు సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జన్నారం మండలంలో విధులు నిర్వర్తిస్తున్న గ్రామపాలన అధికారులు (జిపిఓ)లు గురువారం రోజున సమావేశమై గ్రామపాలన అధి కారుల సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అ ధ్యక్షులుగా బలుసు రాజన్న (కవ్వాల్ జిపిఓ) ఉపాధ్యక్షులుగా దుంపల ప్రవీణ్ కుమార్ (బాధం పెళ్ళి జిపిఓ) కోశాధికారిగా నడిగొటు కవిత (కిష్ట పూర్ జిపిఓ) లతో పాటు సంఘం కార్యవర్గ సభ్యు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం తహ సీల్దార్ రామ్మోహన్ ను జిపిఓ సంఘం కార్యవరా న్ని ఎన్నుకున్నట్లుగా వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జిపిఓలు, సీనియర్ అసిస్టెంట్ ఉదయ్, ఆర్ ఐలు బానుచందర్, గంగ రాజులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంథని పట్టణంలో మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రామిరెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మంత్రి డా. వివేక్ వెంకటస్వామి





మంథని: మంథని పట్టణంలో మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రామిరెడ్డి పార్థివ దేహానికి కార్మిక మరియు గనుల శాఖ మంత్రివర్యులు డా. వివేక్ వెంకటస్వామి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రాజకీయ రంగంలో చంద్రుపట్ల రామిరెడ్డి ప్రజాసేవకు అంకిత భావంతో పనిచేసిన నాయకుడని మంత్రి వివేక్ వెంకటస్వామి కొనియాడారు. మంథని ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన అకాల మరణం ప్రజలకు, అభిమానులకు తీరని లోటుగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని చంద్రుపట్ల రామిరెడ్డి చివరి వీడ్కోలు పలికారు.

## పాలిటెక్నిక్ కళాశాలల్లో 'సృజన టెక్ ఫెస్ట్' విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు





వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రతి సంవత్సరం నిర్వహించే ' సృజన టెక్ ఫెస్ట్--2026' కార్యక్రమం ఫిబ్రవరి 5న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయిలో ఘనంగా జరిగింది. ఈ టెక్ ఫెస్ట్‌ను జిల్లాలోని కేడీఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్ డా. ఎన్.వి.ఎస్. రాజీ, ప్రొఫెసర్ బి. తేజవర్ధన్, టెక్ ఫెస్ట్ కోఆర్డినేటర్ బి. శ్యామ్‌రాజ్ (మెకానికల్ హెచ్‌ఓడి), అలాగే కేడీఆర్ జీపిటి ప్రిన్సిపాల్ బి. జగన్ ఆధ్వర్యంలో నిర్వహణ జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలైన మహబూబ్‌నగర్, కొడాడ, వడెపల్లి, కేడీఆర్ తదితర కళాశాలల విద్యార్థులు రూపొందించిన సాంకేతిక ప్రాజెక్టులను జ్యూరీ సభ్యులు సునిశితంగా పరిశీలించారు. ప్రాజెక్టుల రూపకల్పన, వినియోగ సామర్థ్యం, సమాజానికి ఉపయోగకరత అంశాలను ఆధారంగా తీసుకుని జ్యూరీ సభ్యులు గ్రేడింగ్ చేసి బహుమతులు ప్రకటించారు. రైతులకు అత్యంత ఉపయోగకరంగా రూపొందించిన ధాన్యాలు ఎండబెట్టే యంత్రం ప్రాజెక్టుకు గాను కేడీఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు. ప్రథమ బహుమతి సాధించిన సందర్భంగా కేడీఆర్ జీపిటి డీఎంఈ 2023--26 బ్యాచ్ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, మెకానికల్ హెచ్‌ఓడి శ్యామ్‌రాజ్ , మెకానికల్ శాఖ అధ్యాపకులు, సీనియర్ లెక్చరర్లు, బోధనేతర సిబ్బంది అభినందనలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ మరిన్ని వినూత్న, ప్రజాప్రయోజన ప్రాజెక్టులు రూపొందించి రాష్ట్ర స్థాయిలో కళాశాల పేరు ప్రతిష్టలను పెంచాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ ప్రాజెక్టు లోకల్ మరియు జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించడంతో పాటు, రాష్ట్ర స్థాయి 'తెలంగాణ స్టేట్ లెవెల్ టెక్ ఫెస్ట్'కు ఎంపికై పాల్గొనే అనుమతి పొందింది.

# యువత తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు

### తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్



విజన్ ఆంధ్ర (5) హైదరాబాద్‌నిరుద్యోగ యువత తలుచుకుంటే, ఏమైనా చేయగలరని గత అసెంబ్లీ ఎన్నికలే నిరూపించాయని, గత ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీని ఓడించి, కాంగ్రెస్ పార్టీని గెలిపించింది యువశక్తి మాత్రమే అని ప్రభుత్వ ఉద్యోగాలపై తప్పుడు ప్రచారాలు యువత నమ్మవద్దని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు, గురువారం నాడు ప్రకటన విడుదల చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు కొలువుల పండుగ ఏవిధంగా జరిగిందో అందరం చూసామని, రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు ఎందుకు ఇచ్చాము అంటే అది యువతలో భరోసా కల్పించేందుకే అని వివరించారు, నోటిఫికేషన్ ఇస్తే కొలువు వస్తుందని భరోసా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోని నిరుద్యోగులకు కలిగిందని పేర్కొన్నారు, ప్రభుత్వ ఉద్యోగాలు అప్పుడు అంగట్లో సరుకు గత ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఉద్యోగాలను అంగట్లో సరుకు అమ్మినట్లు అమ్మిందని, పది సంవత్సరాలు యువతును ఇబ్బంది పాలు చేసిన గత పాలకులు నేడు సానుభూతి వలక బోస్తున్నారని అన్నారు, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వన్ టైం పాస్వర్డ్ రిజిస్టర్ ప్రాసెస్ చేస్తుందని, పోలీస్ శాఖలో రిక్రూట్మెంట్ చేస్తుందని యువతను రెచ్చగొట్టాలని చూస్తే ఎవరు ఊరుకోరని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే ఉద్యోగాలపై భారీ ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో యువత ప్రతిపక్షాలు చేసే తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని నిరుద్యోగ యువతకు నూతి శ్రీకాంత్ గౌడ్ భరోసా ఇచ్చారు

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌లది 'దొంగల' ఒప్పందమే



ఖమ్మం ఆర్సి ఫిబ్రవరి 05.( విజన్ ఆదా "అధికారం మారింది.. కానీ ఎదులాపురం తలరాత మారలేదు. గద్దెనెక్కిన పార్టీలు వేరైనా, ప్రజా దోపిడీలో మాత్రం ఇద్దరూ ఒక్కటే. మున్సిపాలిటీ పేరుతో ప్రజల కళ్ళలో మట్టికొట్టి, అభివృద్ధిని గాలికొదిలేశారు" అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఖమ్మం జిల్లా ఇంచార్జ్ బద్దం మహిపాల్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు లు నిప్పులు చెరిగారు. గురువారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వర అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో వారు పాలకవర్గాల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గత పాలకులు ఎదులాపురం గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా మార్చింది ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి కాదని, కేవలం తమ రాజకీయ ఆధిపత్యం కోసం, కమీషన్ల కోసమేనని మహిపాల్ రెడ్డి ధ్వజమెత్తారు. "రెండేళ్లు గడిచినా ఇక్కడ వేసిన రోడ్డు లేదు.. తీసిన మురుగు కాలువ లేదు. హైదరాబాద్ మహానగరంలోని అత్యంత వెనుకబడిన బస్తీల కంటే హీనంగా ఎదులాపురం తయారైంది. ఇది పాలనా వైఫల్యం కాదు.. ప్రజలపై జరుగుతున్న రాజకీయ కుట్ర'' అని ఆయన మండిపడ్డారు. మున్సిపాలిటీ వార్డుల పునర్విభజన ప్రక్రియను అధికారులు, పాలకులు కలిసి భ్రష్టు పట్టించారని ఆరోపించారు. భౌగోళిక పరిస్థితులను, ప్రజల సౌలభ్యాన్ని గాలికి వదిలేసి, తమకు ఓట్లు ఎక్కడ పడతాయో అక్కడ గీతలు గీసుకున్నారని విమర్శించారు. భవిష్యత్తులో కార్పొరేషన్ స్థాయికి ఎదిగే అవకాశం ఉన్న ఎదులాపురాన్ని, అశాస్త్రీయ విభజనతో సర్వనాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎదులాపురం అభివృద్ధిపై, ఇక్కడ జరిగిన అక్రమాలపై బీజేపీ విడుదల చేసిన 'శ్వేతపత్రం' పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోందని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడే ఏకైక పార్టీ బీజేపీ అని స్పష్టం చేశారు. "ఇక్కడి దోపిడీ పాలనకు చరమగీతం పాడాలంటే, అభివృద్ధి కాంతులీనాలంటే రాబోయే ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టండి" అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలంటూ ఊదరగొట్టిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఖజానా ఖాళీ అంటూ చేతులెత్తేశారని రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు విమర్శించారు. రైతులకు భరోసా లేదు, యువతకు జాబ్ క్యాలెండర్ లేదు, రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేశారు. గత పాలకుల పాపాన్ని సాకుగా చూపిస్తూ, తన అసమర్థతను కప్పిపుచ్చుకుంటున్నారు" అని ఎద్దేవా చేశారు. సాక్షాత్తు రెవెన్యూ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే అభివృద్ధి శూన్యంగా ఉండటం సిగ్గుచేటన్నారు. ఎదులాపురంలో వంతెన సమస్య పాలకుల చిత్తశుద్ధికి అద్దం పడుతోందన్నారు. "ఒక చిన్న వంతెన నిర్మించడానికి ఏళ్ల తరబడి సమయం తీసుకుంటారా? ప్రత్యామ్నాయం చూపకుండా వంతెనను మూసివేసి ప్రజలను నరకయాతన పెడుతున్నారు. కాంట్రాక్టర్ల జేబులు నింపడంపై ఉన్న శ్రద్ధ, ప్రజా సౌకర్యాలపై లేకపోవడం దుర్మార్గం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకప్పుడు ఎర్రజెండా అంటే పోరాటానికి చిహ్నమని, కానీ నేడు సీపీఐ, సీపీఎంలు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు 'బి-టీమ్'లుగా మారిపోయాయని విమర్శించారు. సిద్ధాంతాలను తాకట్టు పెట్టి, రాజకీయ లబ్ధి కోసం పాకులాడుతున్నారని ఘాటుగా విమర్శించారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు దొంగల సత్యనారాయణ, కొండపల్లి శ్రీధర్ రెడ్డి, గల్లా సత్యనారాయణ, నున్నా రవి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు గుత్తా వెంకటేశ్వరావు, నాయుడు రాఘవరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్ , రజిని రెడ్డి రవి రాథోడ్, కొనతం లక్ష్మీనారాయణ , తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలే నా గెలుపుకు నాంది

- 8వ వార్డులో జోరుగా బిజెపి ప్రచారం
- కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి
- సుస్థిర పాలన శ్రీరామ రక్ష
- 8వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి మేడిపల్లి సువాని ముదిరాజ్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05 ( విజన్ ఆంధ్ర ) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం పేదలకు అందేలా కృషి చేస్తానని 8వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి మేడిపల్లి సువాని ముదిరాజ్ అన్నారు. వార్డు అభివృద్ధికి నా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. గురువారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల మద్గుల్ చిట్టంపల్లి టేకుల్ బీడ్ తండా లో గడపగడపకు తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. నరేంద్ర మోదీ ప్రభుత్వ పాలనను దేశ, అంతర్జాతీయ ప్రజలు ప్రశంసిస్తున్నారు అని ఆయన గుర్తు చేశారు. వార్డు అభివృద్ధికి కావలసిన నిధులను చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి సహకారం అందజేస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. వార్డులో ప్రధానంగా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మాణం చేపడతానని ఆయన స్పష్టం చేశారు.

# కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించండి, ఆశీర్వదించండి.**
**చొప్పదండిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**హాజరైన మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్ శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.**



కరీంనగర్ జిల్లా ప్రతినిధి 05 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ జిల్లాలోని కార్పొరేషన్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులని గెలిపించండి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించండి ఆశీర్వదించండి అని తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. రూ. 45.15 కోట్లతో కరీంనగర్ జిల్లా రామడుగులో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్. 5 కోట్లతో కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల. శంకుస్థాపన చేశారు. గత 10 సంవత్సరాలుగా ఈ ప్రాంతం నిర్లక్ష్యానికి గురైంది వారు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా ,వైద్యం , ఇరిగేషన్ అన్ని రంగాల్లో జిల్లాను అనుభవజ్ఞులైన ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సారధ్యంలో జిల్లాను అగ్రగామిగా ఉంచే ప్రయత్నం లో అభివృద్ధి కార్యక్రమంలో శాసన సభ్యులు ,మంత్రులం కలిసి వెళ్తున్నాం నేరుగా పేద ప్రజల ఇళ్లకు వెళ్తున్న సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న ప్రభుత్వం మీద అసహనంతో మాట్లాడుతున్న ప్రతిపక్షాలు చూస్తున్నాం. శాసనసభ ఎన్నికల్లో మీ ఆశీర్వాదం తో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడింది. సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# నేడు వనపర్తికి ఎంపీ డీకే.అరుణమ్మ రాక

### బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ జిల్లా ఎన్నికల కన్వీనర్ అయ్యగారి ప్రభాకర్ రెడ్డి



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వనపర్తి పట్టణంలోని 33 వార్డులలో పెద్ద ఎత్తున ఉదయం మరియు సాయంత్రం 33 కార్నర్ మీటింగులు నిర్వహించ నున్నామని, సాయంత్రం నాలుగు గంటలకు గాంధీ చౌక్ లో నిర్వహించే కార్నర్ మీటింగుకు ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ ఉ పాధ్యక్షురాలు మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే.అరుణమ్మ పాల్గొననున్నారని వార్డులలో జరిగే కార్నర్ మీటింగ్లకు మరియు డీకే అరుణమ్మ సమావేశానికి బిజెపి కార్యకర్తలు నాయకులు మరియు జాతీయవాదులు బిజెపి మద్దతుదారులు మోడీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు డి.నారాయణ జిల్లా ఎన్నికల కన్వీనర్ అయ్యగారి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# "యాదవుల కు" మొండి చేయి ఇచ్చారు



మధిర, ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర)మధిర మున్సిపల్ ఎన్నికల్లో యాదవ సోదరులకు అనేక వాగ్దానాలు చేసి ప్రతిసారి ఓటు బ్యాంకుగా వినియోగించుకున్నార నీ, చిత్తారు నాగేశ్వరరావు , శీలం నరసింహారావు ఆరోపించారు. అమలు కాని వాగ్దానాలతో మమ్ములను మభ్యపెట్టి ఎలాంటి ప్రయోజనం చేయకుండా మాకు మొండి చేయి చూపించారుమధిర మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటర్ల గా మాత్రమే గుర్తించి యాదవ సామాజిక వర్గం ను వినియోగించుకోవడం జరుగుతుంది22 వార్డుల్లో ఒక్క వార్డును కూడా యాదవులకు ఎందుకు కేటాయించలేదు? కనీసం మున్సిపల్ కౌన్సిలర్ గా పని చేసే అర్హత మా యాదవ నాయకులకు ఎవరికీ లేదామున్సిపాలిటీలో సుమారు నాలుగువేలపై చిలుకు ఓట్లు మావి కాదా యాదవుల ఓట్లు లేకుండానే బట్టి ఎమ్మెల్యేగా గెలిచారానాలుగువేల ఓట్లు కలిగిన మా సామాజిక వర్గానికి ఒక్క కౌన్సిలర్ సీటు కేటాయించ లేదు అంటే మా సామాజిక వర్గాన్ని అవమానపరిచినట్లు కాదాఅధికార పార్టీ నాయకులు బే షరతుగా మా యాదవ సమాజ వర్గానికి క్షమాపణ చెప్పాలి. రాజకీయంగా యాదవ సామాజిక వర్గాన్ని గుర్తించకపోవడంను ప్రతి ఒక్కరూ సీరియస్ గా తీసుకుని యాదవులకు లికూటమిలి నుండి మంచి ప్రాధాన్యత ఇచ్చి కౌన్సిలర్ సీట్లు కేటాయించడం జరిగిందిమధిర పట్టణ యాదవ్ సోదరులు ఐక్యంగా తమ రాజకీయ ప్రాతినిధ్యం కోసం కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైంది అధికార పార్టీకి ఈ మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు

# కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

- గ్రామంలో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ పనులు పూర్తిచేస్తా
- నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిని
- బిఆర్ఎస్ పార్టీ 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గడ్డ మీది పాండు ముదిరాజ్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5 ( విజన్ ఆంధ్ర ): మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి ఆశీర్వదించాలని 8వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గడ్డమీద పాండు ముదిరాజ్ ఓటర్ మహాశయులను అభ్యర్థించారు. గురువారం బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గడ్డమీద పాండు మాజీ కౌన్సిలర్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కుమ్మర్ పల్లి గోపాల్ ముదిరాజ్ తో కలిసి వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో గడపగడపకు తిరిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, అండర్ డ్రైనేజీ పనులు పూర్తి చేస్తానని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు రైతు బంధు, రైతు బీమా లాంటి అనేక పథకాలు వచ్చేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటిన అభివృద్ధికి నోచుకోవడం లేదని విచారం వ్యక్తం చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మీ సేవకుడిలా పనిచేస్తానని అన్నారు. మాజీ కౌన్సిలర్ కుమ్మరి పల్లి గోపాల్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సహకారంతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలి

### – డిఎస్పీ వెంకటేశ్వర్లు



మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్, భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల పరిధిలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల సంఘం నిర్దేశించిన ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని మహబూబ్‌నగర్ డిఎస్పీ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రచార నిమిత్తం వినియోగించే వాహనాలకు సంబంధించి ముం దుగా సంబంధిత మున్సిపల్ కమిషనర్ అనుమతి తీసుకోవాలని, అనంతరం డిఎస్పీ కార్యాలయంలో మైక్ పర్మిషన్, ర్యాలీ పర్మిషన్, బహిరంగ సభలకు సంబంధించిన అనుమతులు తప్పనిసరిగా పొందాలని ఆయన పేర్కొన్నారు. ఎటువంటి అనుమతి లేకుండా వాహనాలు, మైక్‌లు, ర్యాలీలు లేదా బహిరంగ సభలు నిర్వహించరాదని, అలాగే అభ్యర్థులు ఎవరు కూడా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించకూడదని డిఎస్పీ హెచ్చరిం చారు. ఎవరైనా అభ్యర్థులు లేదా వారి అనుచరులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినట్లు గుర్తించిన యెడల, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని డిఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. అభ్యర్థులందరూ ఎన్నికలు శాంతియుతంగా, నిబంధనల ప్రకారం ప్రచారం నిర్వహిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

# హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

**-స్పీకర్ సహకారంతో 8వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా**

**- కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సిహెచ్ మల్లయ్య**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర ) : హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సిహెచ్ మల్లయ్య అన్నారు. గురువారం 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మల్లయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్పీకర్ సహకారంతో వార్డుకు అధిక నిధులు తీసుకువచ్చి 8వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పెన్షన్లు, నూతన రేషన్ కార్డులు వచ్చే విధంగా చూస్తానని అన్నారు. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు. 8వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణం, అండర్ డ్రైనేజీ, పనులు పూర్తి చేస్తానని తెలిపారు. గ్రామంలో వీధి దీపాలు, రైతుల పొలాలకు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్లు వేయిస్తానని అన్నారు. మీ కుటుంబంలో ఒకరిగా మలుచుకుంటానని తెలిపారు. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంత్రి వాకిటి శ్రీహరి ని కలిసిన ఎఐసిసి కార్యదర్శి డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్





గద్వాల ఫిబ్రవరి 05(విజన్ ఆంధ్ర): నాగర్ కర్నూల్ పార్లమెంట్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి తెలంగాణ రాష్ట్ర క్రీడలు శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని ఎఐసిసి కార్యదర్శి డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి తేనేటి విందులో పాల్గొని వారి మిత్రుత్వాన్ని గుర్తుచేసుకొని ఒకరినొకరు ఆ లింగనం చేసుకోవడం జరిగింది. మునిసిపల్ ఎన్నికలు జరుగుతున్న వేళ ఎన్నికల ప్రచార వివరాలను, నామినేషన్ల వివరాలను మంత్రి వాకిటి శ్రీహరి పరిశీలించడం జరిగింది. గద్వాల మున్సిపాలిటీకి సంబంధించి బి - ఫార్మ్ ల విషయంలో జరుగుతున్న సందిగ్ధం మరియు గందరగోళానికి పరిష్కార మార్గాన్ని ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్. ఏ సంపత్ కుమార్ మంత్రి వాకిటి శ్రీహరి సుదీర్ఘ చర్చలు జరిపి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులను సమన్వయం చేస్తూ ఎలా ముందుకు పోవాలో ప్రణాళికా రచించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ విధానాలకు పార్టీ నిబంధనలకు విరుద్ధంగా పనిచేసే వారిపై పార్టీ పరమైన చర్యలు ఉంటాయని,కాంగ్రెస్ పార్టీలో అసమ్మతితో ఉన్నటువంటి నాయకులు కార్యకర్తలకు అందరికీ న్యాయం చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని సంపత్ కుమార్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల చర్యలు



భీమదేవరపల్లి,ఫిబ్రవరి05(విజన్ ఆంధ్ర):రోడ్డు ప్రమాదాల నివారణకు ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ ఆధ్వర్యంలో ముల్కనూర్ పోలీసులు కీలక చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా గురువారం ముల్కనూర్ నుంచి హనుమకొండకు వెళ్లే రహదారిపై ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి, వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా రహదారి సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ముల్కనూర్ ఎస్సై ఎం. రాజు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ముల్కనూర్ ఎస్సై ఎం. రాజు, ఎన్‌హెచ్‌ఏ అధికారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో ఉంటే కాంగ్రెస్‌కు ప్రచారమేంటి?

గద్వాల, : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి బరితెగించారు. బీఆర్ఎస్ అనర్హత పిటిషన్ వేస్తే.. తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని, పార్టీ ఫిరాయించలేదని చెప్పుకున్న కృష్ణమోహన్‌రెడ్డి.. ఇప్పుడు కాంగ్రెస్ తరఫున ప్రచారం చేస్తున్నాడని స్థానిక బిఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. స్పీకర్ అనర్హత పిటిషన్‌ను కొట్టేయడంతో గద్వాల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ప్రచారాన్ని భుజానికి ఎత్తుకుని తిరుగుతున్నారు.ఇవాళ మున్సిపాలిటీలో తిరుగుతూ కాంగ్రెస్ కరపత్రాలను ఓటర్లకు పంచుతున్నారు. కాంగ్రెస్ పార్టీకే ఓటేయమని ఓటర్లను అడుగుతు న్నారు. నిన్న మొన్నటి వరకు అంటి ముట్టనట్లు ఉన్న బండ్ల ఇవాళ బరితెగించి హస్తం గుర్తు ఉన్న కరపత్రాలను బహిరంగంగా పంచడం చర్చనీయాంశంగా మారింది. స్పీకర్ ఇప్పుడైనా కళ్ళు తెరిచి ఫిరాయింపు ఎమ్మెల్యేపై బండ్లపై చర్య తీసుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేస్తున్నాయి.

# మీరు అడిగినా అడగక పోయినా ఓటు మీకే..!

**ఓటర్ల నుండి స్పందన చూసి "ఎమ్మెల్యే షాక్"**

**6వ వార్డు కాంగ్రెస్ ప్రచారంలో పార్టీ నాయకులకు సంబ్రమాశ్చర్యం**

**స్వయంగా తమకు తాము ఓటు వేస్తామంటున్న జనం..**

**ఎమ్మెల్యేని ఆశ్చర్యపరుస్తూ ఆశీర్వదిస్తున్న ప్రజలు..**

**ఆరవ వార్డులో కాంగ్రెస్ కు అద్భుత ఆదరణ..**

**ఆరో వార్డు అభ్యర్థి రాజు నాయక్ కు మద్దతుగా ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం..**

**సానుకూలంగా స్పందించిన మహిళా ఓటర్లు**

**ఎమ్మెల్యే: అమ్మా.. నా పనితీరు ఎలా ఉంది..**

**ఓటరు: చాలా బాగుంది..**

**ఎమ్మెల్యే: ఇంకా ఏం చేయమంటారు..**

**ఓటర్: ఇప్పటికే చాలా చేశారు.. మీరు చెప్పాల్సిన అవసరం లేదు.. మా అందరి ఓటు మీకే..**



రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 05(విజన్ ఆంధ్ర): పట్టణంలోని ఆరో వార్డులో ఎమ్మెల్యేకు ఎదురైన అనుభవం ఇది.. తన పనితీరు ఎలా ఉంది? అని అడిగిన ఎమ్మెల్యే పట్ల సానుకూలంగా స్పందించడమే గాక ఆయన అడగక ముందే మీ పార్టీకే ఓటు వేస్తాం.. అని చెబుతూ ఆశ్చర్యానికి గురిచేశారు. పట్టణంలోని ఆరవ వార్డులో అభ్యర్థి రాజు నాయక్ తరఫున ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇంటింటి ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లు, ముఖ్యంగా మహిళా ఓటర్లు ఎమ్మెల్యే తమ వార్డులో చేసిన పనులను ప్రస్తావిస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. చెప్పిన దానికన్నా ఎక్కువే పనులు చేశారంటూ ప్రశంసించడం విశేషం. అమ్మ నా పనితీరు మీకు నచ్చిందా? మా పార్టీ కార్యకర్తలు మీకు కలుస్తున్నారా? సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తున్నారా? మేం ఏదైనా తప్పు చేస్తే నిరంతరంగా మా మొహం ముందు చెప్పిన పర్వాలేదు సరిదిద్దుకుంటాం.. అంటూ ఎమ్మెల్యే ఓటర్ల వద్ద వినమ్ర పూర్వకంగా అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాటలను మెచ్చిన ఓటర్లు ఇప్పటివరకు అడిగినవన్నీ చేశారు రోడ్లు ఇస్తున్నారు ఇంకా ఏమైనా సమస్యలు ఉన్న పరిష్కారం చేస్తున్నారు మీరు అడగాల్సిన అవసరం లేదు ఓట్లు మేమే వేస్తాం అంటూ ఎమ్మెల్యేకు చెబుతుండడంతో ఎమ్మెల్యే మిక్కిలి సంతోషించారు. అక్కడే ఉన్న మీడియాను పిలిచి ఓటర్లు ఏం చెబుతున్నారు వినండి అంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ షాద్ నగర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో అంకితభావంతో అన్ని వార్డుల్లోనూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని వెల్లడించారు. ఆరవ వార్డుకు సంబంధించి సిసి రోడ్ల నిర్మాణం, కాలువల నిర్మాణం జరిగిందని వివరించారు. ఎన్నికల అనంతరం అందుబాటులో ఉన్న నిధులతో పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఓటర్ల నుండి ఎదురవుతున్న స్పందన చూసి ఎమ్మెల్యే సైతం అవాక్కు అవుతున్నారు. వార్డు ఇంచార్జులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్,భార్గవ్ కుమార్ రెడ్డి, పినమోని శ్రీనివాస్, పుల్లారెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, సీతారాం, సర్పంచ్ బాబు నాయక్, ప్రజాసంఘాల నాయకులు జనార్ధన్, సిద్ధార్థ, అర్జునప్ప, జంగారి రవి, జంగయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# భూ కబ్జాలు,చేరువులు, పార్క్ స్థలాల అక్రమాలపై హైడ్రాకు ఫోన్ ఫిర్యాదు చేయండి

## హైడ్రా కమీషనర్ ఏవి రంగనాథ్

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర ): ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని చెరువులు కుంటలు ప్రభుత్వ స్థలాలు, పార్క్ స్థలాలు ఆక్రమణకు పాల్పడితే, మట్టి డంపింగ్ వంటి వాటిపై హైడ్రాకు ప్రజలు నేరుగా ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి శనివారం ఫోనులో ఫిర్యాదుల స్వీకరణకు హైడ్రా కమిషనర్ ఫోన్- ఇన్ శ్రీకారం చుట్టిందని హైడ్రా కమిషనర్ కార్యాలయం పేర్కొంది. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిరాటంకంగా కొన సాగిస్తున్న హైడ్రా ఇప్పుడు మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి శనివారం ఫోన్ - ఇన్ కార్యక్రమాన్ని ప్రారంభించాలని హైడ్రా నిర్ణయించింది. ఈ శనివారం నుంచే ప్రారంభించాలని హైడ్రా తెలిపింది. సెలవు రోజులు మినహా ప్రతి శనివారం మ ధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకూ ఈ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్టు పేర్కొంది. ఔటర్ రింగురోడ్డు పరిధిలోని ప్రజలు 040-29565750, 040-29565759 ఈ రెండు ఫోను నంబర్లకు ఫోను చేసి ఫిర్యాదులు చేయవ చ్చునని తెలిపింది. చెరువులు, పార్కులు, రహదారులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల ఆక్రమణలు, చెరువుల్లో మట్టి పోయడం వంటి అంశాలపై ఫిర్యాదు చేయవచ్చునని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. గతంలో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులు ఏవైనా పరిష్కారం కాకపోతే.. వాటి గురించి కూడా ఈ ఫోన్ ఇన్ కార్యక్రమంలో తెలుసుకోవ చ్చున్నారు.

# 24వ కార్పొరేషన్ చతుర్ముఖ పోటీ

## - నువ్వానేనా రీతిలో అభ్యర్థుల ప్రచారం

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర ): మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అభ్యర్థులు ఎవరికి వారిగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఒక్కో వార్డులో అభ్యర్థులు తమదైన శైలిలో ఓటర్లను ఆకర్షించేందుకు వినూత్న రీతిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే 24వ కార్పొరేషన్ పరిధిలో టిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి అభ్యర్థుల తో పాటు స్వతంత్ర అభ్యర్థి కూడా ఆయా పార్టీల కు దీటుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్పొరేషన్ లో విగ్నేశ్వర నగర్ కాలనీ ,మర్లు, నాగేంద్ర నగర్, రబియా మజీద్, మధురనగర్, ఎంవిఎస్ కాలేజీ ప్రాంతంలో ఓటర్లు ఉన్నారు. అభ్యర్థులు పోటాపోటీగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓటర్లు అభ్యర్థులకు సానుకూలంగానే వ్యవహరిస్తున్నారు. బిజెపి అభ్యర్థి జ్యోతి, బిఆర్ఎస్ అభ్యర్థి అనంత దేవి, కాంగ్రెస్ అభ్యర్థి గుమ్ముడాల రాధా గోవర్ధన్ గౌడ్, స్వతంత్ర అభ్యర్థి జకీరా బేగం పోటీ పడుతున్నారు. కాలనీవాసులు మాత్రం ఈ ప్రచారంపై వినూత్నంగా చర్చించుకుంటున్నారు. అధికార పార్టీ అభ్యర్థికే ఓటు వేస్తే



ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తూ చర్చించుకోవడం కోసం. 24వ కార్పొరేషన్ పరిధిలో ఎవరి బలం వారికి కనిపిస్తున్నప్పటికీ అధికార పార్టీ అభ్యర్థికి మాత్రమే ఎక్కువగా ఓటర్లు మొగ్గ చూపటం చూస్తే కాంగ్రెస్ పార్టీ విజయం సాధించ వచ్చని కార్పొరేషన్ పరిధిలోని ఓటర్లు చర్చించుకుంటున్నారు.

# యూరియా యాప్‌పై రైతులకు అవగాహన

## యూరియా ఆప్ ద్వారా ఫర్టి లైజర్ విక్రయాలు

## జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర): దేవరకద్ర మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాన్ని గురువారం జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్, మండల వ్యవసాయ అధికారితో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో యూరియా విక్రయం ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారానే జరుగుతున్నదని తెలిపారు యూరియా కొనుగోలు చేయవలసిన రైతు గూగుల్ ప్లేస్టోర్ నుండి యూరియా బుకింగ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని మీ యొక్క మొబైల్ నెంబర్ తో లాగిన్ అయి, మీ యొక్క పట్టాదారు పాసు పుస్తకం ఎంటర్ చేసి వచ్చిన న్యూ ద్వారా ఈ సీజన్ లో రైతులు వేయబోయే పంట వివరాలను నమోదు చేస్తే సీజన్ కు సంబంధించిన యూరియా ఎలిజిబులిటీ రైతు కు చూపించడం జరుగుతుందని అన్నారు.తదనంతరం రైతు ఫర్టిలైజర్ బుకింగ్ ఆప్షన్ ఎంటర్ చేసిన యెడల జిల్లాలో ఎక్కడ యూరియా అందుబాటులో ఉన్నది అనేది రైతు కు కనిపించడం జరుగుతుంది. రైతు తనకు అందుబాటులో ఉన్న మండలం మరియు డీలర్ ను ఎంచుకుని బుక్ చేసుకునే సదుపాయం కలదు. ప్రభుత్వం ఈ యాప్ అందుబాటులో కి తేవడం వలన ఎరువుల దుకాణం దగ్గర రైతులు బారులు తీరే పరిస్థితి కానీ, యూరియా దొరకక రైతులు వెనుదిరిగి పరిస్థితి కానీ అలాగే రైతులు యూరియా కోసం తమ సమయం వృథా కాకుండా ఇంటి వద్ద నుండే బుక్ చేసుకొని 24 గంటల వ్యవధిలో కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించిందని రైతులకు వివరించారు. తదనంతరం జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ యాప్ ద్వారా మొదలు పెట్టిన రోజు నుంచి ఇప్పటి వరకు మహబూబ్ నగర్ జిల్లాలో 63,430 మంది రైతులు 230471 యూరియా బస్తాలను బుక్ చేసుకొని కొనుగోలు చేయడం జరిగిందని వెల్లడించారు . అలాగే గురువారం నాటికి (తేదీ 05-02-2026) 11892 యూరియా బస్తాలు ఇంకను రైతులకు బుక్ చేసుకోవడానికి వీలుగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు

# మహిళా సమైక్య భవనానికి భూమి పూజ

## -మండల సర్పంచ్ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్

కౌడిపల్లి (విజన్ ఆంధ్ర) ఫిబ్రవరి5: మండల కేంద్రం కౌడిపల్లిలో నూతనంగా మంజూరైన మహిళా సమైక్య భవనానికి గురువారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని బతుకమ్మ తండాలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ తన పాలకవర్గంతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, మహిళా సమైక్య భవనం డ్వాక్రా గ్రూప్ మహిళల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నిర్మాణ పనులను



త్వరితగతిన పూర్తి చేసి భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ మారుతి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున గౌడ్, వార్డు సభ్యులు మక్బూల్, దేవేందర్, మురళి నాయక్, రమేష్ నాయక్, లక్ష్మీ శరత్ కుమార్ పాల్గొన్నారు. అలాగే నాయకులు సంధ్య గళ్ళ మల్లేష్, కౌడా శ్రీనివాస్, గుప్తా వెంకటేశ్వరరావు, బచ్చలి నాగరాజు, చంద్రం కిషోర్ గౌడ్, పాషా, మోహన్ నాయక్, కారోబార్ ఎల్లం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాఘవేంద్ర కరిమల కళాశాలలో విద్యార్థులకు వీడ్కోలు సమావేశం








జన్నారం, ఫిబ్రవరి 05 (విజన్ ఆంధ్ర) : రాఘవేంద్ర కరిమల కళాశాలలో విద్యార్థులకు వీడ్కోలు సమా వేశం ఏర్పాటు చేశారు.జన్నారం మండల కేంద్రం లోని శ్రీ రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడి యట్ రెండవ సంవత్సర విద్యార్థుల కు మంగళవారంరోజున మొదటి సంవత్సర విద్యా ర్థులు వీడ్కోలు పలికారు .కళాశాలలో ఇంతకాలం పాటు కలిసి మెలిసి ఆప్యాయంగా పలకరించు కుంటూ చదువు కోవడం సంతోషంగా ఉన్నప్పటికీ సీనియర్ విద్యార్థులు కళాశాలను వదిలి పై చదు వుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లడం బాధగా ఉం దని యూనియర్ విద్యార్థులు భావోద్వేగానికి లో నయ్యారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర విద్యాసం స్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యా ర్థులు చక్కగా చదువుకొని పై చదువుల కోసం ఇ తర ప్రాంతాలకు వెళ్లడం బాధగా ఉన్నప్పటికీ వి ద్యార్థులకు ఉన్నత చదువులు ఎంతో ముఖ్యమ ని, ఎక్కడ చదివిన క్రమశిక్షణ, పట్టుదలతో చదువు కొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచిం చారు. అదేవిధంగా మోటివేషనల్ స్పీకర్ దాసరి రంజిత్ ఇంటర్మీడియట్ తరువాత చేయలవసిన వివిధ కోర్సులను విద్యార్థులకు వివరించారు. అ నంతరం కళాశాలలో ఇంతకాలం పాటు నిర్వహిం చిన ఆటపాటల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థుల కు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో విద్యా సంస్థల కరస్పాండెంట్ ఎర్ర సంపత్, డీన్ హేమలత షిండే, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్, జయ రాణి హై స్కూల్ ప్రిన్సిపల్ మధుసూదన్, రాఘవేం ద్ర లిటిల్ హాన్స్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 33వ వార్డు అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

## బిజెపి అభ్యర్థి బచ్చు సౌజన్య రామ్



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : వనపర్తి మున్సిపాలిటీలోని 33 వార్డు వల్లబ్ నగర్ బిజెపి అభ్యర్థి బచ్చు సౌజన్య రామ్ వార్డు పర్యటన చేసి ప్రజలను బిజెపికి ఓటు వేసి గెలిపిస్తే మీ ఇంటికి వచ్చి పని చేస్తా అన్నారు. వార్డు అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుంది అని బిజెపి అభ్యర్థి బచ్చు సౌజన్య రామ్ అన్నారు. కాంగ్రెస్ కల్లిబల్లి మాటలు విని వారి మాటలకు ఓటు వేస్తే వారి ఇంటికి వెళ్లి కాంగ్రెస్కు పని చేయాలి గతంలో కూడా ఒకసారి అనుభవం అయింది వారు కాంగ్రెస్ వారు గేటు దగ్గర కూడా రానివ్వరు. ప్రజల యొక్క కష్టసుఖాలను తెలుసుకొని వారికి అండగా ఉంటానని ఈ దేశంలో నరేంద్ర మోడీ చేసిన పథకాలను, భారత దేశ అభివృద్ధిని తెలియ పరచుకుంటూ ఇంటికి ప్రతి ఇంటికి గడప గడపకు తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది. దేశం బాగుండాలంటే బిజెపికి ఓటు వేసి గెలిపించాలని రాబోయే కాలం భారతదేశం మొత్తం బిజెపి కమలం విశ్వసిస్తుందని కాంగ్రెస్ చేసిన మోసపూరిత కుట్రలను తిప్పి కొట్టాలని డబ్బు బలంతో ముందరికి కొస్తున్న అధికార దహనంతోనా ఆరు గారెంటీ అమ్ములు అవ్వకుండా ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి ఓట్లు వేసుకోవడానికి వస్తుంది కాబట్టి ప్రజలకు తెలియజేసి వారికి నమ్మొద్దని వారి మాటలు నమ్మొద్దని రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు ఒక్కమాట ఒక్కటి కూడా నిజం లేదు కాబట్టి బీజేపి వారికి అవకాశం ఇవ్వకండి బిజెపి బలపరిచిన అభ్యర్థులను కమలం పువ్వుకు ఓటేసి గెలిపించండి అని కోరడం జరిగింది. ప్రజలు కూడా ప్రతి ఒక్కరు ఆదరణతో బిజెపి తప్పకుండా ఓటు వేస్తామని మాట ఇవ్వడం జరుగుతుంది. బిజెపికి ఓటు వేస్తే ప్రశాంతంగా ఉంటామని ప్రజలే తెలియజేస్తున్నారు.

# రీల్స్ మోజులో బైక్ విన్యాసాలు

## అదుపుతప్పి పడడంతో యువకుడు మృతి

కడప,: రీల్స్ మోజులో పడి యువకుడు దుర్మరణం చెందాడు. ఈ ఘటన కడపలో చోటు చేసుకుంది. కడపకు చెందిన ముబారక్ వస్త్ర దుకాణంలో పనిచేస్తున్నాడు. గతరాత్రి అతడు తన స్నేహితుడితో ద్విచక్ర వాహనంపై రీల్స్ చేస్తూ దాదాపు మూడు కిలోమీటర్లు వెళ్లాడు. ద్విచక్ర వాహనాన్ని పైకి లేపుతూ విన్యాసాలు చేశారు. కొద్ది దూరం వెళ్లిన తర్వాత వాహనం అదుపు తప్పడంతో ఇద్దరూ కిందపడ్డారు. ఈ ఘటనలో ముబారక్ అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. కడప నగరంలో రీల్స్ మోజులో పడి చాలామంది బైక్‌లపై స్టంట్స్ చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. బైక్‌లపై విన్యాసాలు చేస్తూ స్థానికులను భయాందోళనకు గురి చేస్తున్నవారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఫ్లాగ్ మార్చ్

హైదరాబాద్,: రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈరోజు జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు జీనోమ్ వ్యాలీ ఎస్‌హెచ్‌వో గోపగాని గురువయ్య తెలిపారు. జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ సిబ్బంది, జగద్గిరిగుట్ట పోలీస్ సిబ్బంది కలిసి గ్రామంలో ఫుట్ ప్యాట్రోలింగ్ నిర్వహిస్తూ అనుమానాస్పద కదలికలపై నిఘా ఉంచినట్లు తెలిపారు. ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడంతో పాటు విజిబుల్ పోలీసింగ్, శాంతి భద్రతలను కట్టుదిట్టంగా అమలు చేయడానికి ఎ÷-లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 05, (విజన్ ఆంధ్ర) మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక టీటీడీసిలో పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా. పాల్గొన్న ఎన్నికల సాధారణ పరిశీలకులు హనుమంతు నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ జి.రాజు, నోడల్ అధికారి ఫణిందర్, మెప్మా పిడి రాజు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర): పదవ తరగతి విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా కష్టపడి చదివి, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించాలని అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ పదవ తరగతి ఎస్.సి.సంక్షేమ వసతి గృహ విద్యార్థిని, విద్యార్థులకు గురువారం అంబేద్కర్ కళా భవన్ లో నిర్వహించిన వార్షిక పరీక్షల పై ప్రేరణ, అవగాహన తరగతుల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 10వ తరగతి విద్యార్థిని విద్యార్థుల తో మాట్లాడుతూ వారు పరీక్షలకు ఏ విధంగా సిద్ధమౌతున్నారని అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు అనగానే భయం ఉంటుందని, మీకు కూడా భయం, ఒత్తిడి ఉందా? అని అడిగారు. రాజ పబ్లిక్ పరీక్షలకు భయపడాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆత్మవిశ్వాసంతో ప్రణాళికాబద్ధంగా చదివితే రాజ పరీక్షలను సులభంగా పాస్ అవుతారని తెలిపారు. విద్యార్థులు కేవలం ఉత్తీర్ణతకే కాకుండా అత్యధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతో కష్టపడి చదవాలని సూచించారు. ఈ కీలక



సమయంలో విద్యార్థిని,విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థులు గణితం, ఫిజిక్స్, హిందీ కఠినమైన విషయాలను ప్రణాళికతో చదవాలని, మాక్ టెస్టులు రాయడం, ప్రాక్టీస్ పేపర్లు సాధన చేయడం ద్వారా ఈ సబ్జెక్టుల్లో కూడా మంచి మార్కులు సాధించవచ్చని తెలిపారు. హిందీ భాష పై ప్రావీణ్యం సాధించడం కష్టమేమీ కాదని, బాగా అభ్యాసం చేయాలని అన్నారు. మాతృభాషపై పట్టు ఉన్నవారు ఇతర భాషలను కూడా సులభంగా నేర్చుకోవచ్చని అన్నారు. తాను కూడా స్పానిష్ భాష నేర్చుకోవాలనే ఆసక్తి కలిగి ఉన్నానని ఉదాహరణగా చెప్పారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లలో రీల్స్ చూసి సమయం వృథా చేయకుండా, చదువుకు ఉపయోగపడే మంచి యాప్‌లను చూడాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కష్టపడి పని చేసి పిల్లలను హాస్టళ్లలో చేర్చారని, వారి ఆశలను నిలబెట్టాల్సిన బాధ్యత విద్యార్థుల పై ఉందని కలెక్టర్ తెలిపారు. మంచి పోషకాహారం తీసుకోవాలని, చదువుతున్నప్పుడు మధ్య మధ్యలో విరామం తీసుకోవాలని, శారీరక వ్యాయామం చేయడం వల్ల మెదడు చురుకుగా పనిచేస్తుందని తెలిపారు. యోగా, ధ్యానం చేయడం ద్వారా ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. పరీక్షా సమయంలో ప్రశ్నపత్రం చూసి ఆందోళన చెందవద్దని, ప్రశ్నపత్రాన్ని పూర్తిగా చదివి తెలిసిన ప్రశ్నలను ముందుగా రాయాలని సూచించారు. అలా చేస్తే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారిణి సునీత,సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి సుదర్శన్, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు నందించాలి : డిసీ జకియా సుల్తానా





మల్కాజిగిరి, ఫిబ్రవరి 5, (విజన్ ఆంధ్ర ): ఇళ్ళల్లోని చెత్తను జీహెచ్ ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు అందజేసి పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా విజ్ఞప్తి చేశారు. బుధవారం మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని లాలాపేట్ ఫ్లైఓవర్ , విష్ణుపురి కాలనీ రైల్వే అండర్ బ్రిడ్జ్, తాళ్లబస్తి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు జరిగాయి. ఈ పనులు పరిశీలించిన డీసీ జకియా సుల్తానా మాట్లాడు తూ.. జిహెచ్ఎంసి వారు ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆటో టిప్పర్ ఉదయం మీ ఇంటికి వద్దకు వస్తుందని, మీ ఇంటి లోని చెత్తను పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలని సూచించారు. దీనికి వారికి ప్రతి నెల 100 రూపాయలు చెల్లించాలన్నారు. అప్పుడే మల్కాజిగిరిని చెత్త రహిత నగరంగా మార్చుకోగలమని ఆమె తెలిపారు. ఇళ్లలోని చెత్తను ప్లాస్టిక్ కవర్లలో తీసుకుని వచ్చి లాలాపేట్ ఫ్లైఓవర్ పైన విసిరి వేసి వెళుతున్నారని, దీని వల్ల పాదచారులపైన, వాహన దారులపై ఆ చెత్త పడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. అంతేకాకుండా పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయన్నారు. జిహెచ్ఎంసి పారిశుద్ధ్య సిబ్బంది ఫ్లైఓవర్ పై అనేక సార్లు ప్రమాదాలు కూడా జరిగాయని, ప్రజలు దయచేసి ఫ్లైఓవర్ పైన చెత్త విసిరి వేయడం మానుకో వాలని ఆమె సూచించారు. అప్పుడే అంటువ్యాధులు ప్రబలకుండా ఉంటాయని, పరిశుభ్రమైన అందమైన పట్టణంగా మల్కాజిగిరి మారుతుందన్నారు. బహిరంగంగా చెత్త వేసే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతంలో కాలనీవాసులకు అవగాహన కల్పించటం జరుగుతుందని, సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసి హెచ్చరించటం తదితర కార్యక్రమాలు చేపడుతు న్నట్లు తెలిపారు. రోడ్ల పైన చెత్త, భవన నిర్మాణ వ్యర్థాల వేసిన వారికి భారీ జరిమా నాలు విధిస్తున్నామని, గత 2 రోజులలో సుమారు 20 వేల మందికి జరిమానా విధించినట్లు ఆమె వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి (ఘన డ వ్యర్థ) కార్య నిర్వాహక ఇంజనీర్ మహేశ్వర్, అసిస్టెంట్ ఇంజనీర్ మౌనిక (ఘనడ వ్యర్థ), శానిటరీ సూపర్ వైజ ర్ శ్రీనివాస్, జవాన్ యాద గిరి, ఎస్ఎఫ్ఏ లు బుడంపల్లి శ్రీనివాస్ గౌడ్, గిరి,వసంత, అలీ నవాజ్, చిట్టిబాబు, ప్రభాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బ్యాలెట్ పేపర్ ముద్రణలో అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : బ్యాలెట్ పేపర్లు, పోస్టల్ బ్యాలెట్ పేపర్ల ముద్రణ విషయంలో అధికారులు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన చాంబర్లో మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు ఎంపీడీవోలతో బ్యాలెట్ పేపర్ల ముద్రణ విషయంలో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో వార్డుల వారిగా పోటీ చేస్తున్న అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తుల వారిగా జాగ్రత్తగా చూసుకోవాలని, బ్యాలెట్ పేపర్ క్రమ సంఖ్య, నాణ్యత తదితర అన్ని అంశాలు జాగ్రత్తగా చూసుకోవాలని ఆదేశించారు. అనంతరం వచ్చిన బ్యాలెట్ పేపర్లు స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచి సి.సి. కెమెరా లు ఏర్పాటు చేసుకోవడంతో పాటు పోలీస్ భద్రత కల్పించాలని సూచించారు.

పోలింగ్ సుబ్బంది శుక్రవారం సాయంత్రం వరకు పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చు

శుక్రవారం అన్ని మున్సిపాలిటీల పరిధిలో రెండవ దఫా ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. శిక్షణ సందర్భంగా శుక్రవారం సాయంత్రం వరకు పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఒకరోజు శిక్షణ కార్యక్రమం అన్ని వసతులతో పకడ్బందీగా



నిర్వహించాలని సూచించారు.

ఫిబ్రవరి 8వ తేదీ లోపు ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలి

ఓటర్లందరికీ బి.ఎల్. ఒ లు, వార్డు ఆఫీసర్ల ద్వారా ఓటరు స్లిప్పులు అందజేయాలని, పంపిణీ ప్రక్రియ ఫిబ్రవరి 8 లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అభ్యర్థులకు వాహనాల అనుమతి మున్సిపల్ కమిషనర్ల ద్వారా జరగాలని, అదేవిధంగా పార్టీ సమావేశాలు, ర్యాలీలకు పోలీస్ అధికారుల నుండి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓ లు తదితరులు టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# వనపర్తి పట్టణ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

## వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఆయన గురువారం వనపర్తి పట్టణంలోని 12వ వార్డు రాజనగరంలో, వనపర్తి పట్టణంలోని 11వ వార్డులో ఇంటింటి ప్రచారం చేపట్టారు. రాజనగరం 12వ వార్డు అభ్యర్థి అయిన నక్క రాణి రాజుని, 11వ వార్డు అభ్యర్థి అయిన తులసి తిరుపతయాదవ్ ని గెలిపించాలని కోరుతూ ఆయన ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎన్నికల ప్రచారానికి ఆయా వార్డుల్లోకి వెళ్లిన ఎమ్మెల్యేకి కౌన్సిలర్ గా పోటీలో ఉన్న అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డప్పు వాయిద్యాలతో, మంగళహారతులతో, కుంకుమ తిలకం దిద్ది, పూల వర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రస్తుతం మూడు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని, రానున్న మరో 5 సంవత్సరాలు కలుపుకొని మొత్తం 8 సంవత్సరాల కాలం కాంగ్రెస్ పార్టీని అధికారంలో ఉంటుందని అధికార పార్టీకి ఓటేస్తేనే వాడ వాడన అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై ఓటేసి పోటీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. వనపర్తి లో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుంచి నేనున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ఉన్నారని మన ఎంపీగా డా: మల్లురవి ఉన్నారని కౌన్సిలర్లుగా కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఉంటేనే పట్టణాల్లో వేగవంతంగా అభివృద్ధి సాధ్యమవుతుందని ఇతర పార్టీల అభ్యర్థులకు ఓటేసిన ఎలాంటి ఉపయోగం ఉండదని ప్రజలు దీనిని గమనించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.



పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో వార్డులలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని, కేవలం కమిషన్లు దండుకోవడం కోసం చెరువు కట్టల మరమ్మత్తు చేపట్టి ప్రజాధనాన్ని దోచుకున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కేవలం రెండు సంవత్సరాలలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. 33 వార్డులల్లో కేవలం మౌలిక సదుపాయాల కోసం దాదాపు 100 కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల నిర్మాణం, కాలనీలలో విద్యుద్దీకరణ, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వనపర్తి పట్టణంలోని 33 వార్డులలో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థులందరూ విజయం సాధిస్తారని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇందుకు సహకరించగలరని ఆయన సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు పార్టీ పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో వందశాతం ఓటింగే లక్ష్యం : జిల్లా కలెక్టర్ రాజార్షి షా

## ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ఓటరు అవగాహన ర్యాలీ ప్రారంభం

## పారదర్శకంగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపు

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 05, (విజన్ ఆంధ్ర) మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఆదిలాబాద్ పట్టణంలో వంద శాతం ఓటింగ్ నమోదే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రం లో కలెక్టరేట్‌లో ఎన్నికల అవగాహన ర్యాలీని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టరేట్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ కలెక్టర్ చౌక్, ఎన్టీఆర్ చౌక్, ఓల్డ్ హౌసింగ్ బోర్డు మీదుగా ఎస్టీయు భవన్ వరకు సాగింది. ఈ సందర్భంగా సాంస్కృతిక కళాజాత బృందాలు ఆలపించిన చైతన్య గీతాలు, ఓటు ప్రాముఖ్యతను తెలిపే నినాదాలతో పట్టణ వీధులు మారుమోగాయి. కలెక్టర్ స్వయంగా ర్యాలీలో పాల్గొని ప్రజలను ఉత్సాహపరిచారు.అనంతరం స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఎస్టీ భవన్‌లో ఏర్పాటు చేసిన ఓటరు అవగాహనా కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలంటే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు వేయాలన్నారు. ఓటర్లు ఎలాంటి ఆశలు, ప్రలోభాలకు లోనుకాకుండా, పారదర్శకంగా, నిర్భయంగా తమ ప్రతినిధులను ఎన్నుకోవాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో కృషి




చేయాలన్నారు.

అనంతరం స్వీప్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించి, ఓటు హక్కు వినియోగంపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ స్రవంతి, మున్సిపల్ కమీషనర్ రాజు, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, జిల్లా పౌర సంబంధాల అధికారి విష్ణువర్ధన్, మైనారిటీ సంక్షేమ అధికారి కలీమ్, మెప్మా పిడి సివిఎన్ రాజు, ఏవో వర్ణ, తహసీల్దార్లు శ్రీనివాస్, వేణుగోపాల్, గోవింద్, బూత్ స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ఉద్యోగులు, సాంస్కృతిక సారథి కళాకారులు, విద్యార్థులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలి

## పట్టణంలో వంద శాతం పోలింగ్ లక్ష్యం:

## - జిల్లా కలెక్టర్ రాజార్షి షా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 05 ,( విజన్ ఆంధ్ర) మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రతి ఓటరు బాధ్యతాయుతంగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా పిలుపునిచ్చారు. గురువారం కలెక్టర్ క్యాంపు ఆఫీస్ లో 38వ వార్డు, 170వ పోలింగ్ కేంద్రం పరిధిలోని తన ఓటుకు సంబంధించిన ఓటర్ స్లిప్పును బి.ఎల్.ఓలు కుంటాల భారత, జయల నుంచి ఆయన స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటు భవిష్యత్ పాలనను నిర్ణయించేదిగా భావించాలని అన్నారు. పట్టణ పరిధిలో ఓటింగ్ శాతం పెంపు కోసం ఎన్నికల సంఘం చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రతి ఓటరు పోలింగ్ రోజు తప్పనిసరిగా కేంద్రానికి వెళ్లి ఓటు నమోదు చేయాలని సూచించారు. పట్టణంలో వంద శాతం పోలింగ్ నమోదయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఓటర్లకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు




పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం సూచించిన 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి చూపించి ఓటు వేయవచ్చన్నారు. ఓటర్లు తమ పరిధిలోని బి.ఎల్.ఓలను సంప్రదించి ఓటర్ స్లిప్పులు తీసుకోవాలని, తమ ఓటు ఎక్కడ నమోదైందో ముందుగానే తెలుసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రం, ఓటు వివరాలపై సందేహాలుంటే వెంటనే అధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పండుగగా ఎన్నికలను భావించి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, డి పి ఆర్ ఓ విష్ణువర్ధన్, తహశీల్దార్లు శ్రీనివాస్, వేణుగోపాల్, నాయబ్ తహశీల్దార్ ఇస్తారి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యజ్వేందర్ తదితరులు పాల్గొన్నారు..

# పోలీస్ లు విధి నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి

## - శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## - పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నితికా పంత్

కాగజ్ నగర్ ఫిబ్రవరి 05(విజన్ ఆంధ్ర): కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, నమోదు చేసిన రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, స్టేషన్ హాజరు రిజిస్టర్, స్టేషన్ శుభ్రత తదితర విభాగాలను పరిశీలించారు. ఎస్‌హెచ్‌ఓ సార్తజ్ పాషాకు , స్టేషన్ సిబ్బందికి, ఎస్పీ పలు సూచనలు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు సిబ్బందీ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో చట్టవ్యతిరేకచర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, మాదకద్రవ్యాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదిదారుడితో, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, శాంతి భద్రతల




విషయంలో రాత్రిపూట పర్యవేక్షణ, ప్యాట్రోలింగ్‌ను కచ్చితంగా కొనసాగించాలని సూచించారు. ప్రజాభద్రతకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి : ఎన్నికల అబ్జర్వర్ మయంక్ మిట్టల్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర) : ఫిబ్రవరి 11వ తేదీన నిర్వహించే మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత గా పని చేయాలని సంబంధిత అధికారులకు ఎన్నికల అబ్జర్వర్ మయంక్ మిట్టల్ సూచించారు.గురువారం శంకర్ పల్లి మున్సిపాలిటీకి సంబంధించిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్, పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల అబ్జర్వర్ మయంక్ మిట్టల్, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.నారాయణ రెడ్డితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల అబ్జర్వర్ మయంక్ మిట్టల్, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శంకర్ పల్లి మున్సిపాలిటీకి సంబంధించిన ఏర్పాట్లను, ఎన్నికల సామగ్రిని పరిశీలిస్తు అధికారులకు సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎన్నికలకు సంబంధించిన స్టేషనరీ తదితర అంశాలను మున్సిపల్ కమిషనర్ యోగేష్ ను అడిగి తెలుసుకొని వాటిని పరిశీలించారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి అన్నీ వసతులు కల్పించాలని, స్ట్రాంగ్ రూమును, కౌంటింగ్ హాల్ ను, పోలింగ్ నిర్వహించే పాఠశాలను పరిశీలించారు. ఎన్నికలు సజావుగా జరిగే విధంగా అధికారులు, సిబ్బంది అందరూ కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, కౌంటింగ్ ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ వివరించారు. కలెక్టర్ వెంట శంకర్ పల్లి తహశీల్దార్, సంబంధిత అధికారులు, ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికల విధుల్లో అలసత్వం వద్దు

## - పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు కట్టుబడి ఉండాలి

## - జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి రాజార్షి షా




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 05 , (విజన్ ఆంధ్ర) మున్సిపల్ ఎన్నికల విధుల్లో అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఏమాత్రం అలసత్వం వహించినా సహించబోమని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజార్షి షా హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆదిలాబాద్ మున్సిపాలిటీకి జరగనున్న రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో గురువారం జడ్పీ కాన్ఫరెన్స్ హాల్‌లో మైక్రో అబ్జర్వర్లు, జోనల్ అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్లు, జోనల్ అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రతి అధికారి ఎన్నికల నియమావళిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ కేంద్రాల్లో తలెత్తే సమస్యలను తక్షణమే పరిష్కరించేలా సిద్ధంగా ఉండాలని సూచించారు. ఓటర్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఎన్నికల పరిశీలకులు హనుమంతు నాయక్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే అధికారులు ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుంటూ నివేదికలు అందజేయాలని సూచించారు. అనంతరం మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్ ఎన్నికల నియమావళి, ఈవీఎంల నిర్వహణ, పోలింగ్ రోజున తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ జి. రాజు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపల్లి తహసిల్దార్ శిరీష ని మర్యాదపూర్వకంగా కలిసినా సర్పంచ్ లావుడ్య పూర్ణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర): రేగళ్ల రెవెన్యూ పరిధిలో దశాబ్ద కాలం పాటు కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న భూ సమస్యలను సమగ్రంగా వివరించి అక్కడి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తహసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. భూములకు సంబంధించి స్పష్టమైన పట్టా హక్కులు లేకపోవడం వల్ల రైతులు సాగు చేయడంలో ప్రభుత్వ పథకాలు అర్హులు అవుతూ కనీసం ఆర్థిక గా బ్యాంకు రుణ సదుపాయాలు పొందడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేసి, ఈ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపిస్తూ రైతులకు చట్టబద్ధమైన పట్టాలు మంజూరు చేసి న్యాయం చేయాలని వినతిపత్రం సమర్పించిన సర్పంచ్ లావుడ్య పూర్ణ రైతుల సంక్షేమం దృష్ట్యా అధికారుల నుంచి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రత్యేకంగా కోరడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ శిరీష కూడా రైతుల పక్షపాతిగా కచ్చితంగా ప్రతి ఒక్క రైతుకు పట్టా హక్కు పొందే విధంగా నేను ప్రయత్నిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. సర్పంచ్ తో పాటు వాంకుడోత్ సురేష్, నునవత్ సోమన్న పాల్గొన్నారు.

### నేడు గాంధీ హైస్కూల్‌లో జరిగిన స్పోర్ట్స్ మీట్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్

మేడ్చల్ : వెంకట్ రెడ్డి నగర్ డివిజన్లో స్థానిక గాంధీ హైస్కూల్ చైర్మన్ మోహన్ సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా ఆకారపు అరుణ్ పటేల్ ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. క్రీడలు కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, అవి జీవితంలో సమయపాలనను, ఓటమిని తట్టుకునే ధైర్యాన్ని పట్టుదలను నేర్పుతాయని పేర్కొన్నారు. ఆటలో గెలుపు కంటే పాల్గొనడమే ముఖ్యమని, ఓటమి నేర్పే పాఠాలు భవిష్యత్తు విజయాలకు పునాదులని ఆయన అన్నారు.

# అయోమయంలో ఎన్నికల వ్యవస్థ ?

**అంతు చిక్కని ధన ప్రవాహమే కారణం అంటున్న విశేషకులు.**
**విలువలు సమర్థత కొరవడుతున్న నేపథ్యం.**
**డబ్బే ప్రధానంగా కావడంతో సమర్థులు పోటీలో లేక ప్రజలకు జరుగుతున్నది ద్రోహం కాదా ?**

ములుగు ఫిబ్రవరి 05 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఎన్నికల నిర్వహణకు భారత్ లో స్వయంప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం కొనసాగుతున్నప్పటికీ ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం యొక్క నియంత్రణ కారణంగా హద్దు అదుపు లేకుండా కొనసాగుతున్న నేపథ్యంలో అవినీతి , ధన ప్రవాహాన్ని , మద్యాన్ని , కానుకల అదుపు చేయడంలో విఫలమవుతున్నది. .1991 నుండి 96 వరకు ఎన్నికల ప్రధాన అధికారిగా ఉన్న టిఎన్ షేశ న్ గారి ఆధ్వర్యంలో ఎన్నికల పనితీరు భారతదేశ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించబడినదని సామాజిక రాజకీయ మేధావులు అంగీకరించిన విషయం అందరికీ తెలుసు. మరి అలాంటి నిర్వహణ ప్రస్తుతం ఎందుకు కొనసాగడం లేదు? పాలకులకు ఎన్నికల సంఘం పైన ఇంత అధికారం ఆధిపత్యం ఎందుకు ?రాజ్యాంగబద్ధంగా అలాంటి అవకాశం లేదు కదా దానివల్లనే ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో అనేక ఒడిదుడుకులు, మారుతున్న తలరాతలు, అసమర్థులు అధికారంలోకి రావడం, సమర్థులకు డబ్బు లేకపోవడంతో రాజకీయాలు కూడా పతనమవుతున్న స్థితిని గమనించాల్సిన అవసరం ఉంది. అది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత కూడా. అన్ని రాజకీయ పార్టీలు వాళ్ల స్వప్రయోజనాల కోసం మాత్రమే ఆలోచిస్తాయి తప్ప దేశ ప్రయోజనం, సామాజిక సంక్షేమం, పురోగతి, ప్రపంచ చరిత్రలో దేశాన్ని ఒక అగ్ర భాగాన నిలబెట్టే ఆలోచన ఎందుకు చేస్తారు? అలాంటి పరిస్థితుల్లో ప్రాతినిధ్య ప్రజాస్వామ్య పద్ధతిలో కొనసాగుతున్నటువంటి ఎన్నికల్లో ఆ వర్గాల సంఖ్యకు అనుగుణంగా ప్రతినిధులు ఎన్నికలలో ఎన్నుకోబడడం లేదు. మొకు బడిగా నిర్వహిస్తున్నటువంటి రిజర్వేషన్లలో కూడా సమర్థులైన పేదలకు అవకాశం రావడం లేక, పార్టీలు మారుతున్న సందర్భాలను మనం గమనించవచ్చు. అంతేకాదు ఎస్సీ, ఎస్టీ బీసీ వర్గాల వారు ఆయా రాజకీయ పార్టీలలో అనుచరులుగా, రెండవ శ్రేణి పౌరులుగా కొనసాగుతూ తాత్కాలిక ప్రయోజనాల కోసం అర్రులు చా స్తున్న సందర్భంలో ఇక స్వచ్ఛమైనటువంటి సమర్థవంతమైన రాజకీయ నాయకత్వం ఎలా సాధ్యమవుతుంది .?

ప్రస్తుతం రాజకీయాలను ప్రభావితం చేస్తున్న కొన్ని అంశాలు

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా పురపోరు కొనసాగుతున్నది . ఇతర రాష్ట్రాలలో కూడా శాసనసభ ఎన్నికలు లేదా స్థానిక సంస్థల ఎన్నికలు కూడా అక్కడక్కడ నిర్వహించబడుతున్నాయి. అయితే ఇప్పటికి భారతదేశంలో చట్టసభల్లో కానీ స్థానిక సంస్థల్లో కానీ బీసీలకు రిజర్వేషన్ అనే అంశం పెండింగ్లో ఉండడం బాధాకరం . 5 శాతం ఉన్నటువంటి అగ్రవర్ణ పేదల కోసం చట్టాన్ని చేసి ఒకేరోజులో 10శాతం ఆమోదించు కోవడంతో పాటు ప్రస్తుతం ఆచరించబడుతూ ఉంటే 56%గా ఉన్నటువంటి బీసీ వర్గాల కంటూ రిజర్వేషన్ లేకపోవడం వీళ్లంతా అన్ని పార్టీలలో తోకలుగా మారిపోవడం నిజంగా అవమానకరమే .ఈ దుస్థితి నుండి బయటపడడం కోసం బీసీ వర్గాలు ఆయా పార్టీలను వదిలి తమ అస్తిత్వాన్ని కొనసాగించినప్పుడే పరిష్కారం దొరుకుతుంది .

1)ధన ప్రవాహం : ఎన్నికల్లో సమర్థులైనటువంటి అభ్యర్థులు పోటీలో ఉండాలి .అంతేకాదు రాజకీయ పరిజ్ఞానము, సామాజిక నేపథ్యం ఉన్నవాళ్లను చూసుకోవాల్సిన బాధ్యత ప్రజలది .అయితేనేమి పోటీ ప్రపంచం లోపల ఎవరు ఎక్కువ ఖర్చు చేస్తారో వాళ్లే గెలిచే అవకాశం ఉన్నందున సమర్థులైన పేదలు ఆ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ఇక డబ్బు మద్యం ఏరులై పారుతూ ఉంటే ప్రజలు ఆ ప్రవాహంలో కొట్టుకుపోతున్నారు. ప్రశ్నించే పరిస్థితి వీళ్ళకు లేదు ఖర్చు చేయకుండా గెలుస్తామనే నమ్మకం నాయకులకు కూడా లేకపోవడం ఇది విచిత్రమైనటువంటి సందిగ్ధ సంఘర్షణతో కూడుకున్న వాతావరణం. ఇది ఇవాళ దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఎన్నికల ముఖచిత్రం. 2) రాజ్యాంగంలో రాసుకున్న మేరకు ప్రజా ప్రాతినిధ్య పద్ధతులు కొనసాగాల్సినటువంటి ఎన్నికలు దానికి భిన్నంగా డబ్బున్న వారు ఆసక్తి ఉన్నవారు అధికార ఆధిపత్యం చెలాయించే వారే ఎన్నికల్లో పోటీ చేయడం వలన పార్లమెంటు నుండి గ్రామపంచాయతీ వరకు కూడా సమర్థులు కాకుండా డబ్బున్న వాళ్ళే వస్తున్నారు. ఏ లక్ష్యంతో నైతే ఖర్చు చేస్తున్నారో తిరిగి ఆ ఖర్చు చేసిన డబ్బును మళ్ళీ సమకూర్చుకోవడం కోసం ప్రయత్నం చేసే క్రమంలో ప్రజలను విస్మరించడం జరుగుతున్నది. రాజ్యాంగం ఈ అంశాన్ని ఖర్చు చేసే విషయాన్ని ప్రస్తావించ లేదు కదా! ఇటీవల కాలంలో ముఖ్యంగా ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ కొంత సాధారణ వ్యక్తులను సైతం పోటీలో నిలిపి డబ్బు ఖర్చు లేకుండా ఎన్నుకున్న సందర్భం మనకు కనబడుతుంది అలాంటి నూతన సంస్కృతిని ఎన్నికల సంబరంలో ఆహ్వానించవలసిన అవసరం చాలా ఉన్నది .అందుకు ఎన్నికల సంఘంతో పాటు ప్రజా సమూహాలు, బుద్ధి జీవులు, మేధావులు పాత్ర నిర్వహించాలి. రాజకీయ ఎన్నికల సంక్షోభాన్ని ప్రక్షాళన చేయవలసిన అవసరం చాలా ఉంది .ఈవిషయంలో న్యాయవ్యవస్థ ది ప్రధాన పాత్ర. 3)సమర్థులు ఆసక్తి కనపరచక పోవడం కూడా ఒక వైపల్యమే . ఖర్చుతో సంబంధం లేకుండా ప్రతిభావంతులకే టిక్కెట్ ఇచ్చే అవకాశం వచ్చిన నాడు కచ్చితంగా సమర్థులైన పేద వర్గాలకు చెందిన వాళ్ళు రాజ్యాధి ,కారంలో నిలబడతారనడలో సందేహం లేదు. వాస్తవంగా ప్రజా స్వామ్యం యొక్క మౌలిక సూత్రం కూడా సమర్థులైన వాళ్ళు పరిపాలనలో నిలబడాలనీ .పోటీ ప్రపంచంలో ఒకరిని మించి ఒకరు ఖర్చు చేయడానికి సిద్ధపడు తున్నారు ఆ క్రమంలో అక్రమ సంపాదన పరులు, నేరస్థులు రాజకీయాల్లోకి రావడం వల్ల కేవలం స్థానిక సంస్థలు పుర పోరులోనే కాదు ఎమ్మెల్సీ ఎమ్మెల్యే పార్లమెంటు ఎన్నికల్లో కూడా ప్రజా జీవితము రాజకీయము సామాజిక అంశాల పైన అవగాహన లేని అసమర్థులు, నేరస్థులు ,నేరచరిత్ర కలవాళ్ళు రాజ్యాధికారానికి వస్తున్నారు. వారి వల్ల ప్రయోజనం నెరవేరేది ఎవరికి? వారు ఎవరి కోసం ఎన్నికల్లో గెలిచి ఉద్ధరిస్తారో అర్థం చేసుకోవచ్చు ప్రతి పార్టీ తన వ్యక్తిగత ప్రయోజనం కోసం మాత్రమే ఆలోచిస్తుంది కనుక ఉమ్మడిగా రాజకీయ పార్టీలన్నీ కలిసి సామాజిక ప్రయోజనాన్ని, దేశ రాజకీయ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సమర్థవంతమైన నాయకత్వం కోసం ఆరాటపడే పరిస్థితులు రావాలి. కానీ అలాంటి పరిస్థితి మన దేశంలో లేకపోవడం విచారకరం ."ఏ రాజకీయ పార్టీ కూడా ఇప్పటికీ కనీసం విద్యా వైద్యాన్ని ఉచితంగా న్యాయబద్ధంగా సమర్థవంతమైన రీతిలో మెరుగైన పద్ధతిలో ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చిన దాఖలా లేదు. ఇంతకు మించినటువంటి అవమానం లేదా అసమర్థత రాజకీయ పార్టీలు తలకెత్తుకుని ఉన్నాయంటే అర్థం చేసుకోవచ్చు. ప్రలోభాలు వాగ్దానాలు ఆకర్షణ పథకాలను వీలైనంత మేరకు తగ్గించడం ద్వారా గృహ నిర్మాణం ప్రతి వ్యక్తికి కల్పించడం, పెట్టుబడులు అందించడం ద్వారా ఉపాధి అవకాశాల మెరుగుపరచడం, పేదరికం 15శాతం నుండి తగ్గించడం , సంపద కేంద్రీకరణను నిరసించి సమానంగా అందరికీ పంపిణీ చేయడం ద్వారా మాత్రమే ఈ దేశంలో సమానత్వం సాధించడానికి అవకాశం ఉంటుంది." అప్పుడు మాత్రమే రాజ్యాంగంలో రాసుకున్నటువంటి సమ సమాజం అమలులోనికి వస్తుంది . ఈ అన్ని అంశాలకు మూలం ఎన్నికల ప్రక్రియ కనుక ఎన్నికల సంఘం కూడా ఉదాసీనంగా కాకుండా ప్రజల భాగస్వామ్యంతో ఉక్కుపాదం మోపినప్పుడు మాత్రమే సాధ్యమవుతుంది .

రచన మల్లేశం

# పట్టణంలో భారీ ఫ్లాగ్ మార్చ్

**నిర్భయంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి.**
**పాల్గొన్న 100 మంది పోలీసు మరియు సాయుధ సిబ్బంది.**
**ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ జిల్లా పోలీసుల లక్ష్యం.**
**అక్రమ మద్యం, డబ్బు, బహుమతులు తరలకుండా పటిష్టమైన చర్యలు.**
**ఆదిలాబాద్ వన్ టౌన్ నుండి మొదలై, బొక్కలగుడ, కొలిపుర, బ్రాహ్మణవాడ, శివాజీ చౌక్, గాంధీ చౌక్, కుమార్ జనతా గణేష్ వద్ద నుండి వన్ టౌన్ వద్ద ముగిసింది.**
**నగదు మద్యం పంపిణీ పై ఎలాంటి సమాచారం ఉన్న డయల్ 100 కు సమాచారం అందించండి.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 05 ,( విజన్ ఆంధ్ర) రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచిస్తూ, ఎలాంటి అత్యవసర సమయంలోనైనా పోలీసు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండడానికి ఫ్లాగ్ మార్చ్ ల నిర్వహణ జరుగుతుందని తెలిపారు, ఎన్నికల రోజు 200 మీటర్లు 100 మీటర్ల పరిధిలో గుమ్మిగుడి ఉం డవద్దని సూచించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా వాక్యాలు చేయవద్దని, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సోషల్ మీడియా వినియోగం చేయాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా అనుమతులు లేని ర్యాలీలను సభలను నిర్వహించరాదని, విజయోత్సవ ర్యాలీలలో టపాకాయల పేల్చవద్దని తెలిపారు. ప్రశాంతమైన ఎన్నికలకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జరగడానికి ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. ఎలాంటి సమాచారం ఉన్న డయల్ 100 ద్వారా తెలియజేయాలని తెలిపారు. అక్రమ మద్యం, నగదు, బహుమతులు లాంటి సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, ఆదిలాబాద్ పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, ప్రేమ్ కుమార్, బి ప్రణయ్ కుమార్, కె స్వామి, ఎస్ఐలు అశోక్, నాగనాథ్, రమ్య, విష్ణువర్ధన్, మధు కృష్ణ, రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ లో ఆసుపత్రి ఏర్పాటు చేయవద్దు...

**జోనల్ కమిషనర్ కు అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు, మాల తమిళ్ సంఘాల సభ్యుల వినతి**




అల్వాల్, ఫిబ్రవరి 5, (విజన్ ఆంధ్ర): అల్వాల్ సర్కిల్ వెంకటాపురం కొత్త బస్తీ లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో ఆసుపత్రి ఏర్పాటు చేయవద్దని అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు కోరారు. గురువారం వారు, మల్కాజ్గిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొత్త బస్తీ లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో ఆసుపత్రిని ఏర్పాటు చేయకుండా యథావిధిగా కమ్యూనిటి హాల్ మాత్రమే ఉండాలన్నారు. అలాగే గవర్నమెంట్ కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. తమ వినతికి జోనల్ కమిషనర్,అల్వాల్ డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని అంబేద్కర్ కమ్యూనిటీ సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు అరవింద్ కుమార్, ప్రేమ్ కుమార్, రాజు, రమేష్,శరణ్ గిరి,అరుణ్ కుమార్, రామానుజన్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

### హామీలు ఎగ్గొట్టిన కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పండి - మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్





అందోల్/సంగారెడ్డి ఫిబ్రవరి 05 : జోగిపేట - అందోల్ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని గురువారం అందోల్ లోని 7వ వార్డు అభ్యర్థి మహమ్మద్ షకీల్ ఖురేషి,08 వ వార్డు నాగరత్నం,05 వ వార్డు తాలూకా విజయ లక్ష్మి లక్ష్మన్,06 రొయ్యల నాగరాణి సత్యం,04 మల్కాల మాదవి బలరాం లను భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు 6 గ్యారెంటీల పేరుతో అలవికాని హామీలు ఎన్నో ఇచ్చి మాట మాటాతప్పిన కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ప్రజలు ఈసారి అప్రమత్తంగా ఉండి ప్రజలకు మేలు చేసే బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తు కు ఓటువెలయని క్రాంతి కిరణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ నరహర రెడ్డి,అధ్యక్షులు లక్ష్మి కాంత్ రెడ్డి,మాజీ ఎంపిపి బాలయ్య,సీనియర్ నాయకులు,వడ్ల శ్రీనివాస్,నాగరాజు,శివకుమార్,దానేష్,గోపాల్,వినోద్ రెడ్డి,సుధాకర్ గౌడ్,రొయ్యల శేఖర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక మెజార్టీతో కందుల యశోద మహిపాల్ ను గెలిపించండి

### : ఎస్ ఆర్ ప్రసాద్, మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ నాయకుడు



మల్కాజిగిరి, ఫిబ్రవరి 5, ఫిబ్రవరి 5, (విజన్ ఆంధ్ర): మెదక్ మున్సిపాలిటీలోని 3వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కందుల యశోద మహిపాల్ ను గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సూచనలతో మల్కాజిగిరి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్ఆర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నేరేడ్ మెట్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇక్కడ ఎన్నికల ప్రచారం చేశారు. మూడవ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న కందుల యశోద మహిపాల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ వారు ఇంటి, ఇంటికి వెళ్ళి, కరపత్రాలను పంపిణీ చేసి విస్తృత ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మైనంపల్లి రోహిత్ రావ్ సహకారంతో మెదక్ పట్టణంలోని మూడో వార్డును మరింత అభివృద్ధి చేసేందుకు ప్రజలందరూ చెయ్యి గుర్తుపై ఓటు వేసి కందుల యశోద మహిపాల్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నేరేడ్ మెట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్, కే చెన్నారెడ్డి, యాది, నంద్యాల కృష్ణ, గోవర్ధన్, స్థానిక నాయకులు, మాజీ సర్పంచ్ పోచయ్య, మాజీ ఉప సర్పంచ్ బి.శంకర్, బోయిని బాలకృష్ణయ్య, జిలకరి రాజ లింగం, బోయిని రాజయ్య, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే గ్రామాభివృద్ధి

**పడమటి నరసాపురం గ్రామ సర్పంచ్ లక్ష్మి కుమారి**





జూలూరుపాడు ఫిబ్రవరి 6 విజన్ ఆంధ్ర జూలూరుపాడు మండల పరిధి లో ఉన్న పడమట నర్సాపురం గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ సంగం లక్ష్మీ కుమారి పట్టుదల తో గ్రామాభివృద్ధుల ను లక్ష్యంగా చేసుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో గ్రామంలో ఆగిన సి సి రోడ్లను పరిశీలించి ఎట్టి కేలకు మంజూరి చేసిన సర్పంచ్ లక్ష్మి కుమారి మంజూరు అయిన సీసీ రోడ్లు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న గ్రామ సర్పంచ్ సంఘం లక్ష్మీ కుమారి , గ్రామ కార్యదర్శి బి హారిక ఎక్కడ నాణ్యత లోపాలు లు జరగకుండా సిసి రోడ్లు నిర్మాణాలు జరగాలని గుత్తేదారులను ఆదేశించారు.

## బస్తీ ప్రజలకు మెరుగైన వసతులు - ఎల్వీఎస్ నగర్ కమ్యూనిటీ హాల్ పనుల పరిశీలన

**మిగిలిన పనులకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఫిబ్రవరి 05: కూకట్‌పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఎల్వీఎస్ నగర్ బస్తీ ప్రజల సౌకర్యార్థం నిర్మించిన కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ గురువారం పరిశీలించారు. కమ్యూనిటీ హాల్ పై అంతస్తులో ఏర్పాటు చేసిన షెడ్డు తక్కువ ఎత్తులో ఉండటంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు గతంలో ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పందించి రూ.35 లక్షల నిధులను మంజూరు చేయించగా, సంబంధిత పనులను అధికారులు పూర్తి చేశారు. ఇటీవల కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పనులను పరిశీలించిన సందర్భంగా ఇంకా కొన్ని అభివృద్ధి పనులు అవసరమని స్థానికులు వివరించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కమ్యూనిటీ హాల్‌ను సందర్శించి మిగిలిన పనులను పరిశీలించారు. స్థానికులు కమ్యూనిటీ హాల్‌ను మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని కోరగా,



మిగిలిన పనులకు అవసరమైన నిధులను మంజూరు చేయించే అంశాన్ని పరిశీలిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. బస్తీ ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కుతాటి రాములు, వడ్డెర సంఘం నాయకులు సాగర్ కృష్ణ, డివిజన్ అధ్యక్షులు బిక్షపతి, శంకర్ గౌడ్, మొగిలి ముదిరాజ్, అఫ్జల్, శీను, ఉదయం ముదిరాజ్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కోయిలకొండ సి.హెచ్.సి, జడ్.పి ఉన్నత పాఠశాల,తహశీల్దార్ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర): కోయిలకొండ మండలం పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మండల కేంద్రంలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రం (జంజ), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తహసీల్దార్ కార్యాలయంలను గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ముందుగా సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, అక్కడ చికిత్స పొందుతున్న రోగులు, గర్భిణీ స్త్రీలతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది సంఖ్య, రోజువారీ ఓపీ వివరాలు, సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. రిజిస్టర్లలో నమోదు సక్రమంగా నిర్వహించాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆరోగ్య కేంద్రం శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రోజుకు ఎన్ని డెలివరీలు జరుగుతున్నాయి, ఓపీకి ఎంత మంది రోగులు వస్తున్నారు, వారు ఏ సమస్యలతో వస్తున్నారు వంటి అంశాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందులు సరిపడా ఉన్నాయా లేదా అని సిబ్బందిని ప్రశ్నించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సర్పంచ్ మాట్లాడుతూ మందుల కొరత ఉందని, డెలివరీ అనంతరం శిశువులకు టీకాలు వేయించేందుకు సబ్ సెంటర్‌కు వెళ్లడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కలెక్టర్‌కు తెలియజేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తో మాట్లాడి వైద్య శాఖ సిబ్బంది శిశువులకు టీకాలు ఆసుపత్రి లోనే అందించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, ఉపాధ్యాయులను FRS యాప్ వినియోగం గురించి ప్రశ్నించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు బయోమెట్రిక్ విధానంలో హాజరు నమోదు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేస్తూ, అక్షయపాత్ర భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలన్న కమిటీ నిర్ణయాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఉపాధ్యాయులు విద్యతో పాటు మంచి అలవాట్లు కూడా విద్యార్థులకు నేర్పాలని సూచించారు. విద్యార్థులతో భోజనం నాణ్యతపై మాట్లాడగా, వారు భోజనం సరిగా లేదని తెలిపారు. దీని పై స్పందించిన కలెక్టర్, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, భూభారతి పెండింగ్ ఫైళ్లపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను సత్వరమే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కోయిలకొండ తహసీల్దార్ రాజా గణేష్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల భూమికి హద్దులతో భూఆధార్ - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర): భూములకు ఆధునిక సాంకేతికతతో కచ్చితమైన హద్దులు, నిర్దిష్టమైన కొలతలు నిర్ణయించి రైతులకు భూ ఆధార్ ఇచ్చేందుకు ప్రభుత్వం భూముల రీ సర్వే చేపట్టిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. ఇప్పటి వరకు గ్రామ పటాలు లేని సమస్యాత్మక గ్రామాలను గుర్తించి రీ సర్వే చేయాల్సి ఉంటుందని, ఆధునిక సాంకేతిక పరికరాలతో భూమి సరిహద్దులు, కమతాలకు నిర్దిష్టమైన కొలతలు నిర్దేశించడం జరుగుతుందని ఆమె తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లాలో గుర్తించిన మూడు గ్రామాలలో రీ సర్వే కు సంబంధించి ఏ డీ సర్వే ల్యాండ్, తహసీల్దార్లు, సర్వేయర్లతో కలెక్టర్ సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూ వివాదాలు పెరగడంతో రైతుల భూములకు నిర్దిష్టమైన కొలతలు చేసి భూ ఆధార్ ఇవ్వడం వల్ల వాటికి చెక్ పెట్టవచ్చుని ప్రభుత్వం ఈ భూముల రీ సర్వే ను ప్రారంభించినట్లు ఆమె పేర్కొన్నారు. రీ సర్వే లో భాగంగా జిల్లాలోని నారాయణపేట మండలం శేర్నపల్లి, నర్వ మండలంలోని జంగం రెడ్డి పల్లి, కొత్తపల్లి గ్రామాలను ఎంపిక చేసిందని చెప్పారు. ఎంపిక చేసిన శేర్నపల్లి గ్రామంలో 1567 ఎకరాలు, జంగం రెడ్డి పల్లి లో 1500 ఎకరాలు, కొత్తపల్లి గ్రామంలో 1167 ఎకరాల పూర్తి విస్తీర్ణం లో రీ సర్వే చేసి ఆయా గ్రామాలకు సరిహద్దులు ఏ శివార్లు, ప్రభుత్వ భూములు, రోడ్లు, భవనాలు,అటవీ, దేవాదాయ, శిఖం భూములను గుర్తించి పూర్తి స్థాయి మ్యాపులను రూపొందించాల్సి ఉంటుందన్నారు. అయితే రీ సర్వే కంటే ముందు రోజు ఆయా గ్రామంలో టామ్ టామ్



వేయించాలన్నారు. ఆయా గ్రామాలలో గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజలకు రీ సర్వే గురించి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ కార్యాలయాల్లో పట్టదారుల వివరాల ప్రదర్శించాలన్నారు. సర్వేలో మొదట భూములకు సరిహద్దులు నిర్ధారించి పహాణి ప్రకారం పట్టాదారులు, అనుభవదారుల సమక్షంలో ప్రతి భూమికి సరిహద్దులు,అక్షాశీశాలు, రేఖాంశాలను గుర్తిస్తారని ఆమె తెలిపారు. శుక్రవారం నుంచి ఎంపిక చేసిన ఆయా గ్రామాల్లో రీ సర్వే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రామచందర్ నాయక్,సర్వే ల్యాండ్ ఏ.డీ. వేణు గోపాల్, కోస్గి తహసిల్దార్ బక్క శ్రీనివాస్, నారాయణ పేట తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, సర్వేయర్లు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుని వైద్య ఖర్చుల కోసం టిజి డబ్ల్యు డబ్ల్యు సి చేయూత



జన్నారం, ఫిబ్రవరి 05 (విజన్ ఆంధ్ర) : గల్ఫ్ నుండి తిరిగి వచ్చి అనారోగ్యానికి గురైన కార్మికుని వైద్య ఖర్చుల కోసం తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాంపూర్ కమిటీ ఆధ్వర్యంలో 19 వేల ఏడూ వందల రూపాయల ఆర్థిక సహాయం అందిం చి చేయూత నిచ్చారు. జన్నారం మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన గొర్రె శాంతయ్య బతు కు దెరువు కోసం కువైట్ వెళ్లి సరైన పని లేక నానా ఇబ్బందులు ఎదుర్కొంటూ స్వగ్రామానికి తిరిగి రా వడానికి ఇబ్బందులు పడుతున్నాడన్న విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య వారికి మేమున్నాం అంటూ భరోసా ఇస్తూ కువైట్ లో ఉన్న తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమి తి కువైట్ శాఖ సంయుక్త కార్యదర్శి పందిరి నర్స య్యకు సమాచారం ఇచ్చి శాంతయ్య స్వగ్రామాని కి వచ్చేలా చేశారు. కువైట్ వెళ్లి అప్పుల పలు కావ డంతో మనోవేదనకు గురైన శాంతయ్య అనారో గ్యం బారినపడి కరీంనగర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాంపూర్ సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం గు రువారం రోజున 19 వేల ఏడూ వందల రూపాయ ల ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు . ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ కమిటీ అధ్య క్షుడు లింగాల వెంకటేష్, కార్యదర్శి గజ్జెల్లి ఇజ్రా యిల్, తోటి గల్ఫ్ కార్మికులు రేషవేణి లచ్చన్న, సం తపూరి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ జిల్లాలో బండి ప్రచారం...

**కాంగ్రెస్ రెండేళ్లలో మున్సిపాలిటీలకు ఇచ్చింది గాడిద గుడ్డే**
**పొరపాటున కాంగ్రెస్ ను గెలిపిస్తే ఇంటి పన్ను, నల్లా పన్ను, వ్యాపార పన్నుల పెంపు ఖాయం**
**ఖజానా కోసం రోడ్డు మీద నడవాలంటే కూడా ట్యాక్స్ వేస్తారు జాగ్రత్త**
**మున్సిపాలిటీలు బీజేపీకి అప్పగించండి. పన్నుల్లేకుండా ఢిల్లీ నుండి నిధులు తెచ్చి అభివృద్ది చేస్తాం**
**మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని బీజేపీకి అప్పగించండి**
**జమ్మికుంట రూపురేఖలు మార్చే బాధ్యత నాది**
**ప్రజల ఆస్తులకు విలువ పెంచేలా చేస్తా**
**నాయిని చెరువును అద్భుతంగా తీర్చిదిద్దుతా**
**జమ్మికుంటను కూరగాయల హబ్ గా మారుస్తా**
**నాకు దైవభక్తి ఎక్కువ... ఇక్కడ బొడ్రాయిని ఏర్పాటు చేస్తా**
**కరీంనగర్ తరహాలో జమ్మికుంట స్టేషన్ ను ఆధునీకరిస్తా**
**మాకు దొంగ హామీలు, మోసపు మాటలు రావు..**
**మాట ఇస్తే... నెరవేర్చేదాకా విశ్రమించబోం**
**మున్సిపల్ ఎన్నికల్లో గెలిపిస్తే వరదలా నిధులు తీసుకొస్తా**
**బీజేపీ అభ్యర్థులు గుణవంతులు, నిజాయితీపరులు....**
**వాళ్ల అభ్యర్థులు ధనవంతులు, అవినీతిపరులు**
**ప్రజల కోసం మేం జైలుకు పోయినం....**
**వాళ్లు కబ్జాలు చేసి జైలుకు పోయారు**
**బీజేపీ అభ్యర్థులను గెలిపించి ఆశీర్వదించండి**
**జమ్మికుంట ఎన్నికల బహిరంగ సభలో**
**కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు**
**జమ్మికుంట బీజేపీ అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించిన కేంద్ర మంత్రి**

కరీంనగర్ (విజన్ ఆంధ్ర): రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది గాడిద గుడ్డేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. పొరపాటున కాంగ్రెస్ ను గెలిపిస్తే ఇంటి పన్ను, నల్లా పన్ను, వ్యాపార పన్నుల పెంపు ఖాయమని చెప్పారు. ఖజానా కోసం రోడ్డు మీద నడవాలంటే కూడా ట్యాక్స్ వేసే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నయాపైసా లేదని, బీజేపీకి మున్సిపాలిటీలను అప్పగిస్తే పన్నుల్లేకుండా ఢిల్లీ నుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు జమ్మికుంట పట్టణంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ఎన్నికల ఇంఛార్జ్ ఎర్రం మహేశ్ సహా స్థానిక నేతలంతా సభకు హాజరయ్యారు. ఈ



సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు.. జమ్మికుంట పట్టణం ఏళ్ల తరబడి ఇట్లనే ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ లను గెలిపిస్తే ఈ మున్సిపాలిటీ ఎందుకు అభివృద్ధి చేయలేదు. వాళ్లు ఓట్లు వేయించుకున్నారే తప్ప నయాపైసా అభివృద్ధి చేయలేదు. బీఆర్ఎస్ మీద కోపంతో కాంగ్రెస్ కు ఓట్లేసినా చిల్లిగవ్వ రాలేదు. మహిళలకు రూ.2500లు, తులం బంగారం, స్కూటీ ఇయ్యలేదు సరికదా... మీరు కన్పిస్తే మీ మెడలో ఉన్న బంగారం కూడా గుంజుకుపోయే పరిస్థితి వచ్చింది. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో జమ్మికుంట మున్సిపాలీకి ఏమిచ్చారు....గాడిద గుడ్డు ఇచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో బీజేపీని ఆదరించారు. మేం వెంటనే ప్రధాని వద్దకు పోయి పంచాయతీలకు రూ.259 కోట్లు తీసుకొచ్చినం. ఇయాళే విడుదలైనయ్. జమ్మికుంట మున్సిపాలిటీలో బీజేపీ గెలవకపోయినా పెద్ద ఎత్తున కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చిన. 14, 15వ ఆర్థిక సంఘం ద్వారా 8 కోట్ల 23 లక్షలు... అమ్రుత్ ద్వారా 33 కోట్లు... స్వనిధి ద్వారా 4వేల 587 మందికి 8 కోట్ల 45 లక్షలు ఇచ్చినం. మొన్ననే ఖేలో ఇండియా ద్వారా సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణం కోసం 6 కోట్ల 50 లక్షలు మంజూరు చేయించిన. ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే పిల్లలందరికీ ఉచితంగా సైకిళు ఇచ్చిన. పరీక్ష ఫీజు చెల్లించిన. సీఎస్సార్, ఎంపీ లాడ్స్ నిధులతో కోట్ల రూపాయలు తీసుకొచ్చి జమ్మికుంట ఆసుపత్రికి రెండు కోట్లతో మెడికల్ ఎక్విప్ మెంట్స్ తీసుకొచ్చిన. కానీ డాక్టర్లు, ఆశించిన సిబ్బంది మాత్రం లేకపాయే. రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించింది. మున్సిపాలిటీలు ఈ రోజు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయంటే ప్రధానీ మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ నిధులతోనే...

బీజేపీకి చైర్మన్ పీఠం అప్పగించండి జమ్మికుంటలోని నాయిని చెరువు ను రిజర్వాయర్ చేసి బోటింగ్ (పడవ ప్రయాణం) ఏర్పాటు చేస్తా.. అహ్లాదకరమైన వాతావరణం ఉండేలా అద్భుతంగా తీర్చిదిద్దే బాధ్యత నేను చూసుకుంటా. జమ్మికుంట ప్రజల ఆస్తులకు విలువ పెరిగేలా చేస్తా. జమ్మికుంట వ్యాపార కేంద్రమైనప్పటికీ కొంతమంది పట్టణంలో భూలక్ష్మి మహాలక్ష్మి (బొడ్రాయి) లేనందుకు వ్యాపారాలు దెబ్బతింటున్నాయని బాధపడుతున్నారు. మాకు మున్సిపాలిటీ ఛైర్మన్ పీఠాన్ని అప్పగిస్తే బొడ్రాయిని ఏర్పాటు చేసే బాధ్యత నాది. జమ్మికుంట రైల్వే స్టేషన్ ను కరీంనగర్ మాదిరిగా అద్భుతంగా ఆధునీకరిస్తా. ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఎస్కలేటర్ సహా అన్ని సదుపాయాలు కల్పిస్తా. జమ్మికుంట ను వ్యాపార, కూరగాయల హబ్ గా మారుస్తా. పట్టణంలో కిరాయికి ఉండి మరియు ఇల్లు లేకుండా నివాసం ఉంటున్న వారి ఇంట్లో మరణం సంభవిస్తే పెద్దకర్మ నిర్వహించే వరకు సముదాయం (గృహం) నిర్మించి కార్యక్రమాలు జరిపించేలా కృషి చేస్తా. జమ్మికుంట పట్టణంలోని అన్ని వార్డులలో ఇంటర్నల్ రోడ్లు నిర్మించి సీసీ కెమెరా ఏర్పాటు చేస్తా. లోతట్టు ప్రాంతాలలో(హౌసింగ్ బోర్డ్, అంబేద్కర్ కాలనీ, కృష్ణ కాలనీ ఏరియాలో) మురికి నీరు కాల్వ ప్రాబ్లం లేకుండా ముందస్తు ప్రణాళికతో అభివృద్ధి చేస్తా. జమ్మికుంటను సుందర పట్టణంగా తీర్చిదిద్దుతా. కేంద్ర నిధులు తీసుకొచ్చి అంగన్ వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మిస్తా. పీఎం ఆవాస్ యోజన నిధులు తెచ్చి పేదలందరికీ ఇండ్లు ఇప్పించేందుకు క్రుషి చేస్తా. మాకు మోసాలు చేయడం రాదు. దొంగ హామీలివ్వడం చేతకాదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసపు మాటలు నమ్మి మీరు మోసపోయారు. అందుకే మహిళలకు రూ.2500లు, తులం బంగారం, స్కూటీ, అవ్వాతాతలకు రూ.4 వేలు, నిరుద్యోగ భ్రుతి ఇయ్యలే. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలకు ఏమిచ్చారు? గాడిద గుడ్డు తప్ప. పొరపాటున కాంగ్రెస్ ను గెలిపిస్తే ఇంటి పన్ను, నల్లా పన్ను, వ్యాపార పన్నుల పెంపు ఖాయం. ఖజానా కోసం రోడ్డు మీద నడవాలంటే కూడా ట్యాక్స్ వేస్తారు జాగ్రత్త. రెండేళ్లలో ఏమీ చేయని కాంగ్రెస్ నేతలు... మళ్లీ మోసపోయి ఓట్లేస్తే మీ బతుకులు బర్బాద్ అవుతాయి. కలిసికట్టుగా ఒక నిర్ణయం తీసుకుని నిధులు తీసుకొచ్చే బీజేపీకే మున్సిపాలిటీలు అప్పగించాలని కోరుతున్నా. పన్నుల్లేకుండా ఢిల్లీ నుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తాం. బీజేపీ అభ్యర్థులు గుణవంతులు, నిజాయితీపరులు. వాళ్ల(కాంగ్రెస్, బీఆర్ఎస్) అభ్యర్థులు ధనవంతులు, అవినీతిపరులు. ప్రజల కోసం మేమంతా జైలుకు పోయినం.... వాళ్లు కబ్జాలు చేసి జైలుకు పోయారు. అందుకే మంచి పాలన కోసం ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని రెండు చేతులెత్తి మొక్కుతున్నా. మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. జమ్మికుంటను అన్ని విధాలా అభివృద్ధి తీరుస్తా.

# మాజీ మంత్రి రాజకీయ నాటకాలు మానుకోవాలి - ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర): మాజీ మంత్రి ప్రజలను మభ్యపెట్టే రాజకీయ నాటకాలు ఇకనైనా మానుకోవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తీవ్ర స్థాయిలో సూచించారు.గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు, చెరువుకట్టపై నిలబడి మాజీ మంత్రి చేసే నాటకీయ ప్రదర్శనలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు.ఒకసారి ఎమ్మెల్యేగా, ఐదేళ్లపాటు మంత్రిగా పనిచేసిన సమయంలో మహబూబ్‌నగర్ అభివృద్ధి కోసం ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. పట్టణానికి విద్యాసంస్థలు, ఐఐఐటీ, ఇంజినీరింగ్ కళాశాలలు తీసుకురావాలని అప్పటి సీఎం కేసీఆర్ వద్ద ఒక్కసారి కూడా ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలపై మాట్లాడని నీవు, ఇప్పుడు కన్నీళ్లు పెట్టుకోవడం రాజకీయ స్వార్థమేనని మండిపడ్డారు. మీ వల్ల ఎన్ని కుటుంబాలు నష్టపోయాయో, ఎంతమంది ప్రజలు ఆవేదన చెందారో , ఉద్యమకారుల కుటుంబాలు సైతం నాడు ఎంత ఏడ్చాయో జిల్లావాసులకు బాగా తెలుసని అన్నారు. మెయిన్ రోడ్డుపై కప్పు--సాసర్ వాటర్ చూపించి అభివృద్ధి చేశామని చెప్పుకోవడం ప్రజలను అవమానించడమేనని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా చేతల్లో అభివృద్ధి చూపిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారులి మహబూబ్‌నగర్ కార్పొరేషన్ అభివృద్ధికి రూ.2 వేల కోట్ల విలువైన పనులకు కంకుస్థాపన చేయడం చరిత్రలోనే పెద్ద ముందడుగని అన్నారు. గతంలో ఎక్కడా లేని విధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు రూ.603 కోట్లు, మహబూబ్‌నగర్ ప్రజల దాహార్తిని తీర్చేందుకు శాశ్వత తాగునీటి సరఫరాకు రూ.220 కోట్లు మంజూరు చేయించామని స్పష్టం చేశారు.పట్టణ ప్రజలకు రెండు రోజులకోసారి నీళ్లు ఇచ్చామని గత పాలకులు చెప్పుకోవడం పూర్తిగా అసత్యమని, జనాభా పెరుగుదలను ముందే గుర్తించి అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం రామన్ పాడ్ ద్వారా నీటి సౌకర్యం కల్పించిందని గుర్తు చేశారు. అలాగే 2012లో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో రూ.80 కోట్ల వ్యయంతో కోయిల్ సాగర్ నుంచి పట్టణానికి శాశ్వత తాగునీరు తీసుకువచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి చేయలేని వారు, ఇప్పుడు భావోద్వేగాలతో ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నం ఫలించదని, మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మాజీ మంత్రి చేస్తున్న డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్యే యెన్నం స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్, నాయకులు వినోద్ కుమార్, చంద్రకుమార్ గౌడ్, అమరేందర్ రాజు పాల్గొన్నారు.

# సిపిఐలో 50 కుటుంబాలు చేరికలు

## సిపిఐ అభ్యర్థుల గెలుపుకోసం పాటుపడాలి ఎంఎల్ఏ కూనంనేని

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర ): భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) లో బుధవారం ప్రకాష్ నగర్కు చెందిన 50 కుటుంబాల వారు చేరారు. పల్లపు సాగర్ పల్లవు విజయ్ కుమార్, బోదాసు రామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో చేరిన వారికి ఎంఎల్ఏ కూనంనేని ఎర్రకుండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలో చేరిన వారు ప్రజా సంక్షేమం కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని వందేళ్ల పాటు ప్రజల కోసం పోరాటాలు చేస్తుంది కమ్యూనిస్టులే అన్నారు. జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని చెప్పారు. అనంతరం పార్టీలో చేరిన వారు



మాట్లాడుతూ ఎంఎలి కూనంనేని చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై సిపిఐలో చేరినట్లు తెలిపారు. ఆయన సారధ్యంలో ముందుకు సాగుతామని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల గెలుపుకు తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం తరఫున ఆదుకునేందుకు సిద్ధం

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో**
**భద్రకాళి మాఢవీధుల**
**కాలనీవాసులు, అధికారులతో కలెక్టర్ సమీక్ష**

హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5 ( విజన్ ఆంధ్ర )భద్రకాళి మాఢవీధుల నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో భద్రకాళి మాడవీధుల నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న కుటుంబాలతో డబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, కుడా, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండ్లు కోల్పోతున్న వారు తమ అభిప్రాయాలను కలెక్టర్ కు తెలియజేశారు. ఇండ్లు కోల్పోతున్న తమకు మరొకచోట ఇండ్లు ఇవ్వాలని, కల్పించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రస్తుతం భద్రకాళి మాఢవీధుల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, సహకరి



స్తున్నందుకు కాలనీ వాసులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం తరఫున ప్రయోజనాలను కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి సిద్దార్థ నాయక్, మైనింగ్ ఏడి రవిశంకర్, జి డబ్ల్యూ ఎం సి కాజీపేట డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, జీడబ్ల్యూఎంసీ సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, ఇతర అధికారులతో పాటు మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, ఇండ్ల నివాసులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధి కొరకే ఎన్నికల్లో పోటీ

కల్లూరు ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర): మున్సిపాలిటీ పరిధి 16వ వార్డు అభివృద్ధి కొరకే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్ననని ఉబ్బన రాంబాబు అన్నారు. గురువారం 16వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లు కలుసుకొని ఓట్ల అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2003 నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటున్నారని, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ గెలుపు కోసం విశేషంగా కృషి చేశానని, అనివార్య కారణాలవల్ల టిక్కెట్ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా 16వ వార్డులో బరిలో ఉన్నానని అన్నారు. 16వ వార్డు అభివృద్ధి కొరకే పోటీ చేస్తున్నానని వార్డు పరిధిలో డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉందని ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని, అలాగే మౌలిక వసతుల కల్పనలో ముందు ఉంటానని, స్థానిక ప్రైమరీ స్కూల్లో విద్యార్థులకు ప్రతి సంవత్సరం స్కూల్ బ్యాగులు, నోటుబుక్కులు పంపిణీ చేస్తానని మీ కుటుంబంలో ఒక సభ్యుడిగా ఉండి మీ సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తానని ఈ సందర్భంగా అన్నారు.ఎన్నికల్లో నా కేటాయించిన గుర్తు ఎయిర్ కండిషన్. ఎయిర్ కండిషన్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని 16వ వార్డు వాటర్ దేవుళ్లను వేడుకున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5( విజన్ ఆంధ్ర ): కొత్తగూడెం : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జనవరి నెలలో 49 రోడ్డు ప్రమాదాలు జరగగా 17 మంది మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదాలు జరిగిన ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో మరొక్క ప్రాణం పోకుండా తక్షణమే అవసరమైన అన్ని నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెల ప్రమాదాల వివరాలను సమీక్షిస్తూ ప్రమాదాలకు దారి తీసే కారణాలను గుర్తించి వాటి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రహదారుల మరమ్మతుల కోసం ప్రత్యేకంగా రోడ్డు రిపేర్ గ్యాంగ్‌ను ఏర్పాటు చేయాలని రహదారుల మరమ్మతులకు అవసరమైన సామాగ్రి పనిముట్లు వనరులపై సమగ్ర నివేదికలు సమర్పించాలని సూచించారు. ప్రమాదాలకు కారణమయ్యే గుంతలు దెబ్బతిన్న రహదారులు సూచికల లేమి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పాఠశాలల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు రహదారి భద్రత అంశాలపై అవగాహన కల్పించే వీడియోలు చిత్రాలను ప్రదర్శించాలని ఆదేశించారు. ఎన్సీసీ విద్యార్థుల ద్వారా హెల్మెట్ వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి బ్లడ్ బ్యాంకులో రక్త నిల్వలపై క్రమం తప్పకుండా నివేదికలు అందించాలని ఎక్కడైనా రక్త కొరత ఉన్నట్లయితే వెంటనే రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి ప్రమాదాలు జరిగిన అత్యవసర సమయాల్లో బాధితులకు తక్షణ వైద్య సేవలు అందేలా వైద్య శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా సమగ్ర ట్రాఫిక్ మేనేజ్మెంట్ ప్లాన్ రూపొందించాలని ఎక్కడ సిగ్నల్ లైట్లు అవసరమో డైవర్షన్లు డివైడర్లు ప్రమాద సూచికలు తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్లు వివరమైన నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారులపై చేపడుతున్న మరమ్మతులు కనెక్టివిటీ రహదారుల పనులను రెండు వారాల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ప్రమాదాలు జరిగిన ప్రదేశాల్లో నిర్ణీత కాలపరిమితిలో తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 38 బ్లాక్ స్పాట్లు 62 ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించినట్లు వెల్లడించారు. ఈ ప్రాంతాల్లో సంబంధిత శాఖల అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టి ట్రాఫిక్ నియంత్రణ భద్రతా చర్యలు అమలు చేయాలని సూచించారు. అవసరమైన చోట ట్రాఫిక్ సిగ్నల్స్, అనుమతులు, ఇతర సాంకేతిక చర్యలు వేగంగా చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి డిఈ నాగేశ్వరరావు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో వివిధ విభాగాల కొరకు ఏర్పాటు చేసిన కార్యాలయ భవనమును ప్రారంభించిన జనరల్ మేనేజర్ శాలెం రాజు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర ): కొత్తగూడెం ఏరియాలోని జీఎం కార్యాలయ భవనం లో పర్సనల్ ఫైనాన్స్ ఉ అకౌంట్స్ మరియు పర్చేస్ విభాగాల కొరకు నూతనంగా ఏర్పాటు చేసిన భవనాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమశీ లో జనరల్ మేనేజర్ మాట్లాడుతూ ముందుగా వివిధ విభాగాల ఉద్యోగులకు అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెం ఏరియా గనులు మరియు విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగుల కోసం అన్ని జీఎం కార్యాలయ విభాగాలు ఒకే చోట అందుబాటులో వుండే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని మరియు అన్ని రకాల సేవలు ఈ నూతన భవన సముదాయం నుండి జరుగుతాయని తెలిపారు అలాగే నూతన జీఎం కార్యాలయ భవనంలో ఇంకా ఏమైనా కావలసిన ఆధునికరణ పనులు ఉన్నట్లయితే వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సివిల్ సిబ్బందిని ఈ సందర్భంగా ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో జీఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి నరసింహారావు ఎస్ ఓ టు జిఎం జీవీ కోటి రెడ్డి ఏజిఎం (F&A) బీబస్సు ఏరియా ఇంజనీర్ సూర్యనారాయణ రాజు ఏజిఎం(పర్సనల్) జీవీ మోహన్ రావు ఏరియా సెక్యూరిటీ అధికారి యూ.అభిలాష్ ఇతర అధికారులు విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాం

**-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**-5వ వార్డు అభ్యర్థి సింగపాగ శిరీష అనిల్‌కు మద్దతుగా భారీ ప్రచారం**



రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి05 (విజన్ ఆంధ్ర): స్థానిక వార్డు ఎన్నికల ప్రచారంలో భాగంగా 5వ వార్డు అభ్యర్థి సింగపాగ శిరీష అనిల్ గెలుపును కాంక్షిస్తూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యేతో కలిసి గురువారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిసి అభివృద్ధి పనులను వివరించారు. ?అభివృద్ధిని చూసి ఓటు వేయండి అంటూ ?ప్రచార సభలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి శిరీష అనిల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వార్డులో ఉన్న పెండింగ్ సమస్యలన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామాల్లో నెలకొన్న డ్రైనేజీ, సిసి రోడ్లు, తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు కలిసి ప్రచారంలో పాల్గొనడంతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. శిరీష అనిల్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ, వార్డు సమగ్ర అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో మారేపల్లి సురేందర్ రెడ్డికి జననీరాజనం

**- స్వచ్ఛందంగా ప్రచారం చేస్తున్న యువకులు**
**- అభివృద్ధి లక్ష్యం అంటున్న సురేందర్ రెడ్డి**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర ): మహబూబ్నగర్ కార్పొరేషన్ ఎన్నికల ఎన్నికల ప్రచారం రసవత్తరంగా మారింది. అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు గెలుపు కోసం ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలోని మహబూబ్నగర్ కార్పొరేషన్ పరిధిలోని 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మారేపల్లి సురేందర్ రెడ్డికి అక్కడి ప్రజలు జననీరాజనం పలుకుతున్నారు. అడుగడుగునా మంగళ హారతులతో మహిళలు స్వాగతం పలుకుతున్నారు. చిన్న పెద్ద ముసలి తేడా లేకుండా ఆప్యాయంగా సురేందర్ రెడ్డిని పలకరిస్తూ మద్దతు తెలుపుతున్నారు. యువకులు స్వచ్ఛందంగా సురేందర్ రెడ్డి వెంట నడుస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. వాడల్లో మహిళలు మంగళ హారతులు పట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఘన స్వాగతం పలుకుతున్నారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మారేపల్లి సురేందర్ రెడ్డి అక్కడి పరిసరాలపై విస్మయానికి గురవుతున్నారు. ప్రజల జీవన విధానాన్ని చూసి అవాక్కైయారు. ఇన్నాళ్ల టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ ప్రాంత ప్రజలు నిర్లక్ష్యానికి గురి కావడంతో ఇక్కడి ప్రజలు అవస్థలు పడుతున్నారని వాపోతున్నారు. ముఖ్యంగా యువకులు సురేందర్ రెడ్డికి వెన్ను గా నిలిచి ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి ప్రజలను కలిసి వారి స్థితిగతులను ఉపాధి అంశాలను ప్రస్తావిస్తూ వారికి భవిష్యత్తులో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై భరోసా కల్పిస్తున్నారు. ఎన్నికల అనంతరం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని వార్డుల్లో రహదారులు డ్రైనేజీలు నీటి సరఫరా పారిశుద్ధ కార్యక్రమాలను నిరంతరం చేపించి ప్రజారోగ్యాన్ని కాపాడే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇస్తున్నారు. ఉపాధి కోసం పలు పారిశ్రామిక వాడల్లో అవకాశాలు కల్పించి జీతభత్యాలు అందేలా చూస్తానని హామీ ఇస్తున్నారు. వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పెన్షన్ విధానం అమలుచేసి ఆదుకుంటానని హామీ ఇచ్చారు. గొల్ల గడ్డ తండా గిర్నిగడ్డ, బండమీదిపల్లి ,శ్రీలంక, వడ్డెర గుడిసెలు, బుడిగజంగా కాలనీ వాసులు సురేందర్ రెడ్డికి బహిరంగంగా మద్దతు తెలపడం గమన్హారం. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సురేందర్ రెడ్డి అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిరపతోటలలో రైతు అవగాహన క్షేత్ర ప్రదర్శన

**మోనిక ఎంటర్ప్రైజెస్ ఖమ్మం తుల్లూరి హరికృష్ణ**




కామేపల్లి,: యూనిసెం అగ్రిటెక్ లిమిటెడ్ వారి యుఎస్ ఎం వైశాలి మిరప విత్తనం తోనే అధిక దిగుబడినిస్తుందని మోనిక ఎంటర్ప్రైజెస్ ఖమ్మం తుల్లూరి. హరికృష్ణ అన్నారు. కామేపల్లి మండలం బండిపాడు గ్రామంలో రైతు ముత్తె బోయిన నాగరాజు పండించినటువంటి మిరప రకము అయినా యూనిసెం అగ్రిటెక్ లిమిటెడ్ వారి యుఎస్ఎం వైశాలి పై రైతు పంట ప్రదర్శన క్షేత్రం అవగాహనకంపెనీ ప్రతినిధులు నిర్వహించారు. మిరప పంటను చుట్టుప్రక్కల గ్రామాల నుండి రైతులు చూడడానికి సుమారుమూడు వందల మంది రైతులు ఐదుగురు డీలర్లు క్షేత్ర ప్రదర్శన చేసి హర్షం వ్యక్తం చేశారు. చూసిన ప్రతి రైతు ఇప్పుడున్న వాతావరణ పరిస్థితులలో యుఎస్ ఎం వైశాలి విత్తనం కాపు,మంచి రంగుతో అధిక గింజ శాతం కలిగి ఉన్న విత్తనాన్ని ఎప్పుడు చూడలేదని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# కే.యులో ఈనెల 7వ తారీఖున మెగా జాబ్ మేళా

## పోస్టర్ ఆవిష్కరించిన కేయూ విసి ఆచార్య ప్రతాపరెడ్డి

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5 విజన్ ఆంధ్ర ): కాకతీయ విశ్వవిద్యాలయ ప్లేస్మెంట్ సెల్, హైదరాబాద్ మేజిక్ బస్ ఫౌండేషన్ సంయుక్తంగా హైదరాబాద్ లో "సి.ఐ.ఎస్ టెక్నాలజీ ప్రైవేటు లిమిటెడ్ (CIS Technology Private Limited)µµ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తేదీ (శనివారం) ఉదయం 10:30 నుండి సాయంత్రం 4:30 వరకు మెగా జాబ్ మేళా కేయూ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్టు విశ్వవిద్యాలయ ప్లేస్మెంట్ సెల్ సంచాలకులు డాక్టర్ చిర్రా రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను వైస్ చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం చేతుల మీదుగా ఆవిష్కరించారు. జాబ్ మేళా 2023, 2024, 2025 మరియు 2026 సంవత్సరాలలో పాస్ అవుట్ విద్యార్థులందరికీ అవకాశం ఉంటుంది అని, ఎంపిక అయిన అభ్యర్థులు హైదరాబాద్ కేంద్రంలో పనిచేయాల్సి ఉంటుంది. మొత్తం 400 మంది అభ్యర్థులను ఎంపిక చేసుకునే విధంగా ఈ మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుంది. ఎంపికైన వారికి



వెంటనే నియామక పత్రం ఇవ్వబడనుంది. డాక్టర్ చిర్రా రాజు తెలిపారు, "2023, 2024, 2025, 2026 సీటు పాస్ అవుట్ విద్యార్థులు ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలి." ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఆచార్య బి. సురేష్ లాల్, ఆచార్య రాజేంద్ర కట్ల, ఆచార్య ఎస్. నరసింహ చారి, ఆచార్య మామిడల ఇస్తారి, ఆచార్య వై. వెంకయ్య, ఇంజనీరింగ్ కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్లు డాక్టర్ సంతోష్, బొల్లం కిరణ్, మేజిక్ బస్ ఫౌండేషన్ బాధ్యులు రాకేష్ ల్యాదెల్ల, నందేశ్వర్ పాల్గొన్నారు.

# లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలి..

## జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం, ఫిబ్రవరి -05:( విజన్ ఆంధ్రా): లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలని లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ ప్రజ్ఞా సమావేశ మందిరంలో జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో మునిసిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పాల్గొన్నారు. పెండింగ్ ఉన్న లేఔట్ అనుమతులపై కలెక్టర్ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, ప్రతి లే అవుట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి 12 డ్రాఫ్ట్ లేఔట్, 4 ఫైనల్ లేఔట్ లను కమిటీ పరిశీలించిందని అన్నారు. లేఔట్ అనుమతులను మంజూరు చేసే సమయంలో తప్పనిసరిగా ఎటువంటి వాటర్ బాడి ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో రాకుండా జాగ్రత్త పడాలని అన్నారు. లేఔట్ లో అప్రోచ్ రోడ్డు 18 మీటర్లు ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మేర భూమి లే ఔట్ లో కేటాయింపులు జరిగేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని, ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ లలో అనుమతులు జారీ చేయడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్, మండల సర్వేయర్, ఆర్డిఓ లు సంయుక్తంగా లేఔట్ దరఖాస్తును చుట్టు పక్కల సర్వే నెంబర్లను పరిశీలించి రిపోర్ట్ అందించాలని అన్నారు. లేఔట్ ప్రాంతంలో గతంలో ఏమైనా నీటి వనరులు ఉన్నాయా అని సంబంధిత అధికారులు క్షుణ్ణంగా సాంకేతికతను వినియోగిస్తూ పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని, మనం జారీ చేసిన అనుమతుల నిబంధనలను అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారు లేదో పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్.డి.సి. ఎం. రాజేశ్వరి, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, పి ఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ. శ్రీనివాసా చారి, డిస్ట్రిక్ట్ టౌన్ కంట్రీ ప్లానింగ్ అధికారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రాజేందర్, ఏదులాపురం టౌన్ ప్లానింగ్ అధికారి, ఈఈ ఇరిగేషన్ శ్రీనివాస రెడ్డి, డీఈ ఇరిగేషన్ కే. రాజేష్, తహసీల్దార్లు రాంప్రసాద్, సైదులు, శ్వేత, అరుణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులే గెలిపిస్తాయి



కల్లూరు ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర): పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలన, చేసిన సంక్షేమ అభివృద్ధి పనులే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని 18 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పెడకంటి కృష్ణయ్య అన్నారు. గురువారం 18 వ వార్డు పరిధిలో శాంతినగర్లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను 20 వార్డులో గెలిపించాలని అన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో కాలంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సారధ్యంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులు మా విజయానికి కారణం అవుతాయని అన్నారు. కోట్ల రూపాయల నిధులతో కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధి చేశారని అన్నారు. నూతనంగా నిర్మించిన ప్రభుత్వ హాస్పటల్ ,మినీ స్టేడియం నూతన బస్ స్టాండ్ ను చూస్తేనే బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి కనపడుతుందని అన్నారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి శూన్యం అని అన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రానున్న కాలంలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు. శాంతినగర్ పరిధిలో ఉన్న డ్రైనేజీ సమస్యఉందని, డ్రైనేజీ నిర్మించి శాశ్వత పరిష్కారం చూపిస్తానని, అర్హులందరకు సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తన్నీరు కృష్ణ అర్జున్ రావు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఖమ్మం పాటి పుల్లారావు, మాజీ వార్డ్ సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, వెంగళ వెంకటేశ్వర్లు, రాచబండ్ల నాగేశ్వరరావు,కాటేపల్లి రజనీకాంత్, కళ్యాణ్ కిషోర్ చారి, గుండ్ల సందీప్, 19వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఖమ్మం పాటి స్వరూప రమేష్,నల్లగట్ల మారయ్య,కొత్తపల్లి ఏసు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కు రూ.1400 కోట్లు విడుదల చేశానని చెప్పడం పెద్ద జోక్

**రేవంత్ రెడ్డి....శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా?.**
**రెండేళ్ల పాలనలో కరీంనగర్ కు నయాపైసా ఇయ్యలే.**
**కేంద్ర మంత్రి బండి సంజయ్.**
**కమలం లక్ష్మీ అమ్మవారి పువ్వు.. స్వస్తిక్ శుభసూచికం.**
**బ్యాలెట్ లో పువ్వుపై స్వస్తిక్ గుర్తు గుద్దితే అన్నీ శుభ సూచకాలే.**



కరీంనగర్ జిల్లా ప్రతినిధి 05 (విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో కరీంనగర్ కు రూ.1400 కోట్లు ఇచ్చానంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలాడుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సీఎంకు నిజంగా దమ్ముంటే ఆ నిధులు ఎప్పుడు ఇచ్చారు? ఏయే అభివృద్ధి పనులకు ఖర్చు చేశారు? అనే వివరాలతో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 'నన్ను కోసినా నయాపైసా లేదు'అని పదేపదే చెప్పిన రేవంత్ రెడ్డికి నిధులు ఎక్కడి నుండి వచ్చాయని ప్రశ్నించారు. అవినీతి కేసుల్లో కేసీఆర్, కేటీఆర్ లను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని కేంద్రాన్ని నిందించడం విచిత్రంగా ఉందన్నారు. "రేవంత్ రెడ్డిగారు... మీలో రోశం, పౌరుషం చచ్చిపోయిందా? కేసీఆర్ పంపే మూటలతోనే ఢిల్లీకి పంపి సీఎం సీటును కాపాడుకుంటున్నారా? అందుకే ఆ కుటుంబాన్ని అరెస్ట్ చేయలేకపోతున్నానని ఒప్పుకుంటే చెప్పండి... కేసీఆర్ కుటుంబం సంగతి మేం చూస్తాం. మా భుజం మీద తుపాకీ పెట్టి ఇతరులను కాలుద్దామంటే... ఆ ట్రాప్ లో ఇరుక్కోవడానికి మేం సిద్ధంగా లేం. సీఎంకు రోషం, పౌరుషం చచ్చిపోయిందని ఒప్పుకుంటారా?. కేసీఆర్ పంపే మూటలను ఢిల్లీకి పంపి సీఎం సీటును కాపాడుకుంటున్నారా? అందుకే కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేయలేకపోతున్నానని ఒప్పుకుంటారా?. మీకు చేతగాదని ఒప్పుకుంటే కేసీఆర్ కుటుంబం సంగతి మేం చూస్తాం"అని అన్నారు. కరీంనగర్, వరంగల్ పట్టణాలను జంట నగరాలుగా మార్చి డంపింగ్ యార్డ్ ను తరలిస్తానని సీఎం చెప్పడం పెద్ద జోక్ అని ఎద్దేవా చేశారు. డంపింగ్ యార్డు తరలింపు కోసం కేంద్రం నుండి రూ.50 కోట్లు మంజూరు చేయించడంతోపాటు చెత్త బయో మైనింగ్ కోసం మరో రూ.18 కోట్లు విడుదల చేసినా... ప్రత్యామ్నాయ స్థలం చూపకుండా కాంగ్రెస్ ప్రభుత్వమే అడ్డుకుంటోందని బండి సంజయ్ మండిపడ్డారు. గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ కు వచ్చారు. ఆయన ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేశారా? మహిళలకు రూ.2500లు, తులం బంగారం, స్కూటీ, అవ్వాతాతలకు రూ.4 వేల పెన్షన్, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలిచ్చారా? .కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి రూ.1500 కోట్లు తెచ్చిన. ఏయే పనులు చేశానో వివరాలతోసహా బుక్ లెట్ ప్రింట్ చేయించి ఇంటింటికీ పంపుతున్నా. మొన్నటికి మొన్న నీళ్ల కోసం రూ.134 కోట్లు తెచ్చిన. కార్పొరేషన్ కు మరో రూ.50 కోట్లు తెచ్చిన. కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

## మెట్‌పల్లి పట్టణంలో వరుస దొంగతనాల కేసులు ఛేదింపు

**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్**



మెట్ పల్లి డివిజన్ రిపోర్టర్, ఫిబ్రవరి 05 ( విజన్ ఆంధ్ర ): జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో వరుసగా దొంగతనాలకు పాల్పడిన 7గురు నిందితులను మెట్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. మెట్ పల్లి డిఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిందితుల నుంచి 15 తులాల బంగారం, 32 తులాల వెండి మరియు ఒక ఇనుప రాడ్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మెట్‌పల్లి పట్టణంలో గత జనవరి నెలలో వరుసగా ఆరు దొంగతనాల ఘటనలు చోటుచేసుకున్నాయని, ఈ కేసులను అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని, మెట్‌పల్లి డీఎస్పీ రాములు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిందితుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. సీసీటీవీ ఫుటేజ్, డాగ్ స్క్వాడ్ ఆధారంగా విచారణ కొనసాగించి నిందితులకు సంబంధించి కీలక సమాచారం సేకరించినట్లు తెలిపారు. మొత్తంగా ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి సుమారు 15 తులాల బంగారు ఆభరణాలు, 32 తులాల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. దొంగతనం కేసును ఛేదించడంలో సీసీటీవీ కెమెరాలు, డాగ్ స్క్వాడ్ ద్వారా కీలక ఆధారాలు లభించాయని, వాటి ఆధారంగానే కేసును విజయవంతంగా ఛేదించామని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నివాస గృహాలు మరియు వాణిజ్య సముదాయాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రాములు, సీఐ అనిల్ కుమార్, ఎస్సై లు కిరణ్ కుమార్, అనిల్, నవీన్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కరీంనగర్ కు రూ.1400 కోట్లు విడుదల చేశానని చెప్పడం పెద్ద జోక్

**రేవంత్ రెడ్డి....శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా?.**
**రెండేళ్ల పాలనలో కరీంనగర్‌కు నయాపైసా ఇయ్యలే.**
**కేంద్ర మంత్రి బండి సంజయ్.**
**కమలం లక్ష్మీ అమ్మవారి పువ్వు.. స్వస్తిక్ శుభసూచికం.**
**బ్యాలెట్ లో పువ్వుపై స్వస్తిక్ గుర్తు గుద్దితే అన్నీ శుభ సూచకాలే.**





కరీంనగర్ జిల్లా ప్రతినిధి 05 (విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో కరీంనగర్ కు రూ.1400 కోట్లు ఇచ్చానంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలాడుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సీఎంకు నిజంగా దమ్ముంటే ఆ నిధులు ఎప్పుడు ఇచ్చారు? ఏయే అభివృద్ధి పనులకు ఖర్చు చేశారు? అనే వివరాలతో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 'నన్ను కోసినా నయాపైసా లేదు'అని పదేపదే చెప్పిన రేవంత్ రెడ్డికి నిధులు ఎక్కడి నుండి వచ్చాయని ప్రశ్నించారు. అవినీతి కేసుల్లో కేసీఆర్, కేటీఆర్ లను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని కేంద్రాన్ని నిందించడం విచిత్రంగా ఉందన్నారు. "రేవంత్ రెడ్డిగారు... మీలో రోశం, పౌరుషం చచ్చిపోయిందా? కేసీఆర్ పంపే మూటలతోనే ఢిల్లీకి పంపి సీఎం సీటును కాపాడుకుంటున్నారా? అందుకే ఆ కుటుంబాన్ని అరెస్ట్ చేయలేకపోతున్నానని ఒప్పుకుంటే చెప్పండి... కేసీఆర్ కుటుంబం సంగతి మేం చూస్తాం. మా భుజం మీద తుపాకీ పెట్టి ఇతరులను కాలుద్దామంటే... ఆ ట్రాప్ లో ఇరుక్కోవడానికి మేం సిద్ధంగా లేం. సీఎంకు రోషం, పౌరుషం చచ్చిపోయిందని ఒప్పుకుంటారా?. కేసీఆర్ పంపే మూటలను ఢిల్లీకి పంపి సీఎం సీటును కాపాడుకుంటున్నారా? అందుకే కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేయలేకపోతున్నానని ఒప్పుకుంటారా?. మీకు చేతగాదని ఒప్పుకుంటే కేసీఆర్ కుటుంబం సంగతి మేం చూస్తాం"అని అన్నారు. కరీంనగర్, వరంగల్ పట్టణాలను జంట నగరాలుగా మార్చి డంపింగ్ యార్డ్ ను తరలిస్తానని సీఎం చెప్పడం పెద్ద జోక్ అని ఎద్దేవా చేశారు. డంపింగ్ యార్డు తరలింపు కోసం కేంద్రం నుండి రూ.50 కోట్లు మంజూరు చేయించడంతోపాటు చెత్త బయో మైనింగ్ కోసం మరో రూ.18 కోట్లు విడుదల చేసినా... ప్రత్యామ్నాయ స్థలం చూపకుండా కాంగ్రెస్ ప్రభుత్వమే అడ్డుకుంటోందని బండి సంజయ్ మండిపడ్డారు. గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ కు వచ్చారు. ఆయన ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేశారా? మహిళలకు రూ.2500లు, తులం బంగారం, స్కూటీ, అవ్వాతాతలకు రూ.4 వేల పెన్షన్, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలిచ్చారా? .కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి రూ.1500 కోట్లు తెచ్చిన. ఏయే పనులు చేశానో వివరాలతోసహా బుక్ లెట్ ప్రింట్ చేయించి ఇంటింటికీ పంపుతున్నా. మొన్నటికి మొన్న నీళ్ల కోసం రూ.134 కోట్లు తెచ్చిన. కార్పొరేషన్ కు మరో రూ.50 కోట్లు తెచ్చిన. కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

## వాయుపురి కాలనీలో కొత్తగా బీటీ రోడ్లు వేయాలి : కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి



మల్కాజిగిరి, ఫిబ్రవరి 5, ,(విజన్ ఆంధ్ర): వాయుపురి కాలనీలో రోడ్లు చాలా దెబ్బతిన్నాయని, ఇక్కడ కొత్తగా బీటీ రోడ్లు వేయాలని నేరేడ్ మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి కోరారు. గురువారం ఆమె, మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గాంగ్వార్ ఐఏఎస్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే, డివిజన్‌కు సంబంధించి ఇప్పటికే సమర్పించిన కొత్త ప్రతిపాదనలలో ముఖ్యమైన 4-5 కాలనీల రోడ్లకు బడ్జెట్ మంజూరు చేయాలని ఆమె కోరారు. ఇంకా, యాప్రాల్ పరిధిలో ప్రకృతి విహార్ నుండి స్వర్ణాంధ్ర వరకు, స్వర్ణాంధ్ర నుండి గోల్ఫ్ లింక్స్ వరకు పెండింగ్‌లో ఉన్న రెండు ఎస్ఎన్ డీపీ పనులకు కూడా త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ లేఖ ద్వారా ప్రతిపాదించిన పనులకు మంజూరు లభించడంతో, జోనల్ కమిషనర్ కు కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొతపల్లి ఉపేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఆదిత్య, శ్యామ్, ఆకారం సాయి,ఉత్తమ్, వాయుపురి కాలనీ అధ్య క్షుడు రమేష్, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో చట్ట ఉల్లంఘనలు జరిగితే కఠిన చర్యలు తప్పవు

**జిల్లా ఎస్పీ: డాక్టర్ వినీత్**





నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర ): నారాయణపేట జిల్లాలో 04 మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రచారం ప్రారంభమైన నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియను పూర్తిగా శాంతియుతంగా, ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నిర్వహించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అని అన్నారు. ఎన్నికల సమయంలో అమలులో ఉన్న మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను ఉల్లంఘించిన వారిపై ఎలాంటి మినహాయింపులు లేకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు, రోడ్ షోలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయడం, లౌడ్‌స్పీకర్లను నిబంధనలకు విరుద్ధంగా వినియోగించడం నేరమని తెలిపారు. ప్రజలను రెచ్చగొట్టే ప్రసంగాలు, కుల, మత, వర్గ విభేదాలు సృష్టించే వ్యాఖ్యలు, తప్పుడు సమాచారం ప్రచారం చేసే వారిపై కేసులు నమోదు చేసి, అరెస్టులు కూడా చేయబడతాయని ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ బందోబస్తును భారీగా పెంచామని, సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే ఎలాంటి ప్రయత్నాలను సహించబోమని, పరిస్థితిని పూర్తిగా నియంత్రణలో ఉంచుతామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో చట్టాన్ని ఉల్లంఘించే వ్యక్తుల పై రాజకీయ పార్టీలు లేదా వారి అనుచరులపై ఎటువంటి మినహాయింపులు లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అన్నారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని జిల్లా ప్రజలను ఎస్పీ కోరారు.

## ప్రపంచ శాంతి కోసం కృషి చేస్తున్న బ్రహ్మకుమారీస్ ఒక అద్భుతమైన సంస్థ : కార్పొరేటర్ క్యానం రాజ్య లక్ష్మి



మల్కాజిగిరి, ఫిబ్రవరి 5, (విజన్ఆంధ్ర): శాంతిని కోల్పోయిన మానవులకు శాంతిని బోధించి ప్రపంచ శాంతి కోసం కృషి చేస్తున్న బ్రహ్మ కుమారీస్ ఒక అద్భుతమైన సంస్థ అని వినాయక్ నగర్ డివి జన్ కార్పొ రేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. రాబోయే శివరాత్రిని పురస్కరించు కుని, ఆర్ కె నగర్, సఫిల్‌గూడ బ్రహ్మకుమారీస్ శాఖలో గురువారం జరిగిన 90వ శివ బాబా జన్మదిన వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ రోజుల్లో బ్రహ్మకుమారీస్ ఒక అద్భుతమైన సంస్థ అని అన్నారు. బ్రహ్మకుమారీస్ శాంతిని కాపాడటంలో, స్వీయ క్రమశిక్షణలో సహాయ పడే ఒక చాలా మంచి సంస్థ అని ఈ కార్యక్రమములో పాల్గొనడం తన అదృష్టమని కార్పొరేటర్ క్యానం రాజలక్ష్మి అన్నారు. సఫిల్‌గూడ శాఖకు చెందిన సిస్టర్ రాజి మాట్లా డుతూ మానవాళి శ్రేయస్సు కోసం సేవతో పాటు బ్రహ్మకుమారీస్ ఆధ్యాత్మికత ను ఎలా అనుసరించాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో బికె రామచంద్ర రావు, బాల స్వామి, కృష్ణ, అనేక మంది రాజయోగ సాధకులు, బ్రహ్మ కుమారీస్ భావజాలకులు, అనుచరులు పాల్గొన్నారు

## జెఎన్‌టీయూహెచ్‌లో పట్టాల పండుగకు సిద్ధం

**7న 14వ స్నాతకోత్సవం - 82 వేల మందికి పైగా విద్యార్థులకు పట్టాల ప్రదానం**







కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఫిబ్రవరి 05: కూకట్‌పల్లిలోని జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ (జెఎన్‌టీయూహెచ్)లో 14వ స్నాతకోత్సవాన్ని ఈ నెల 7వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలలతో పాటు జెఎన్‌టీయూహెచ్‌కు చెందిన విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ స్నాతకోత్సవంలో మొత్తం 82,547 మంది విద్యార్థులకు యూజీ, పీజీ, పీహెచ్‌డీ పట్టాలు అందజేయనున్నారు. ఇందులో 87 మంది విద్యార్థులకు డాక్టరేట్ డిగ్రీలు, ప్రతిభావంతులైన 71 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రదానం చేయనున్నట్లు వీసీ వివరించారు. విద్యార్థులు విద్యా రంగంలో సాధించిన ప్రతిభకు గుర్తింపుగా ఈ స్నాతకోత్సవం ప్రత్యేకంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం అకడమిక్, పరిపాలన, పరిశోధన రంగాల్లో చేపట్టిన కీలక సంస్కరణలను వెల్లడించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దే లక్ష్యంతో పరిశ్రమల భాగస్వామ్యంతో కొత్త పాఠ్యక్రమాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు ఆర్-25 నిబంధనలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పరిశోధన రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి రూ.11 కోట్ల గ్రాంట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో విద్యా, పరిశోధన రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంచేందుకు పలు విదేశీ విశ్వవిద్యాలయాలతో అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించేందుకు స్టార్టప్‌లకు మద్దతు అందిస్తున్నామని చెప్పారు. విశ్వవిద్యాలయం చేపడుతున్న సంస్కరణలు విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడటంతో పాటు సాంకేతిక విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తాయని వీసీ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, రెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎస్ ఆర్ 2025 మ్యాపింగ్ పూర్తి చేయాలి

## – జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర): ఎస్ ఐ ఆర్ 2025 మాపింగ్ త్వరగా పూర్తి చేయాలనీ అన్ని మండలాల బిఎల్ఓ సూపర్వైజర్ల లకు అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో అన్ని మండలాల బిఎల్ఓలకు సంబంధించి బిఎల్ఓ సూపర్వైజర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు .సీఈఓ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ తీసుకోవడంలో భాగంగానే జిల్లాకు సంబంధించి మూడు నియోజక వర్గాలలో ఎస్ ఐ ఆర్ 2025 మీద జిల్లా కలెక్టర్ గారు ప్రతివారం సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని గురువారం బిఎల్ఓ సూపర్వైజర్లు అందరితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం రేపటి నుంచి ఎక్కడైతే వాళ్ళ కు కేటాయించిన బిఎల్ఓ లు ఉన్నారో ఎస్ఐఆర్ మ్యాపింగ్ విషయంలో వెనుకబడి ఉన్న బిఎల్ఓ ల మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తగు సూచనలు ఇవ్వడం జరిగింది మరియు రేపటి నుంచి బిఎల్ఓ సూపర్వైజర్లకు కూడా హౌస్ టు హౌస్ ఇంటింటికి తిరిగి వాళ్ళతో పాటు సూపర్వైజర్లు తిరిగి వాళ్లకు అవగాహన కల్పించి ఈ ఎస్ ఐ ఆర్ 2025 మాపింగ్ విషయంలో వెనుకబడడానికి కారణం ఆ గ్రామంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ ద్వారా గాని జిపిఓ ద్వారా గాని గ్రామ పెద్దల ద్వారా గాని సహకారం తీసుకొని సాధ్యమైనంత త్వరగా ప్రోగ్రెస్ కి అవకాశం ఇవ్వాలి దీనిమీద ప్రతిరోజు మనం వీడియో కాన్ఫరెన్స్ తీసుకొని ఏ గ్రామం ఏ మండలం మండల సూపర్వైజర్ల ద్వారా సమాచారం తీసుకొని ఎక్కడైతే తక్కువ మాపింగ్ ఉందో వారు పని లో పురోగతి కాకపోతే ఎలక్షన్ కమిషన్ ఇన్స్ట్రక్షన్ ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది కాబట్టి జిల్లాలో ఉన్న అన్ని మండలాల బిఎల్ఓ సూపర్వైజర్లందరూ క్రమం తప్పకుండా ప్రతిరోజు ఉదయము నుంచి మధ్యాహ్నం వరకు తప్పకుండ బిఎల్ఓ లతో పాటు ప్రతిరోజు తిరిగి వివరాలు తెలుసుకుంటూ ఎస్ఐఆర్ మ్యాపింగ్ విషయంలో ప్రోగ్రెస్ అంటే వేగం పెంచాలని వచ్చే నెలలో మాకు ఎస్ఐఆర్ 2025 ప్రారంబించే అవకాశం ఉంది కాబట్టి అన్ని ఫీల్డ్ వర్క్ పూర్తి చేసుకోవాలని బిఎల్ఓ సూపర్వైజర్లకు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రతిరోజు దీని మీద సాయంత్రం ఐదు గంటలకు వీడియో కాన్ఫరెన్స్ తీసుకోవడం జరుగుతుంది కావున తక్కువ పర్ఫామెన్స్ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మహబూబ్ నగర్, జడ్చెర్ల, దేవరకద్ర నియోజక వర్గాల ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ లు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర ): గురువారం నాడు ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని ఇందులో భాగంగా గురువారం సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్ ఎన్నికల సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ వాళ్లకు అహంకారం తలకెక్కింది

## వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి





వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : బీదలెవరైనా చనిపోతే మేఘన్న అభయ హస్తం పేరిట ఆర్థిక సహాయం చేస్తుంటే, బీఆర్ఎస్ వారు వాటి పేపరు కటింగ్‌లు సేకరిస్తున్నరట, ఐటీకి ఫిర్యాదు చేస్తరంట. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోతే ఇక వారు పేపర్లు అమ్ముకుని బతకాల్సిందే. వనపర్తిలో గురువారం నిర్వహించిన 4,5,1, 15,16,17,18,19,20, 21, వార్డులకు సంబంధించిన కార్నర్? మీటింగ్?లో డీసీసీ అధ్యక్షుడు శివసేనారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడారు. ఈ మధ్య బీఆర్ఎస్ వారు ఒళ్లు బలిసి మాట్లాడుతున్నారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలనీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. మాకూ తిట్టవస్తది. మేం తిట్టగలం. కాని మాకు సంస్కారం ఉందని ఆయన పేర్కొన్నారు. వారికి ఆ సంస్కారం లేకనే అలా పిచ్చి లేసినట్లు మాట్లాడుతున్నారన్నారు. మినీ ట్యాంక్ బండ్‌కు అంబేద్కర్ పేరు, కళాభవన్‌కు అంబేద్కర్ పేరు పెడుతున్నట్లు ఆయన విను చెప్పారు. బీఆర్ఎస్‌కు ఓట్లేస్తే మోరీలో వేసినట్లే. ఎన్నికల్లో నిలబడ్డ మా పార్టీ కౌన్సిలరు అభ్యర్థులను పట్టుకుని ఎల్ఐసీ చేసే వాడు పాలసీలు చేసుకోవాలని, ఇసుక అమ్ముకోవాలి, కాంట్రక్టులు చేసుకోవాలని ఎద్దేవ చేసి మాట్లాడే మాజీ మంత్రికి వనపర్తిలో 130 ఎకరాలు, పెద్దమందడిలో, కృష్ణానది పక్కన ఫామ్ హౌజ్‌లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. నన్ను ఎంపీటీసీనని, పాలు అమ్మకున్నానని, ట్రాక్టర్లు నడిపానని అన్నడు. మా అమ్మానాన్న బర్లుఇస్తే వ్యవసాయానుబంధంగా పాడిని నమ్మకుని పాలు అమ్మకున్న, మాకు లారీ కంపెనీ ఉండే బండ్లు నడిపిన తప్పా. నీలాగే మోసం చేసి డిమాండు చేసి సంపాదించలేదు. ఎవరి బిజినెస్? వారు చేసుకోవడంలో తప్పులేదు. మైండ్ దొబ్బి మాట్లాడుతున్నావు. ఈ ఎన్నికల్లో వనపర్తిలో 33 వార్డులు కాంగ్రెస్ అభ్యర్థులే గెలుస్తారు. మరో 20 ఏండ్ల వరకు నీటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు రూ.72కోట్లతో 12 ట్యాంకులు నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ హయాంలో పట్టణాలు మున్సిపాలిటీలు గ్రామాలు త్వరితగతిన అభివృద్ధి చెందుతున్నాయని, నేడు జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమంలో పోటీ చేసిన అభ్యర్థులు శరవంద, వెంకటేష్, జయానంద్, ఎల్ఐసి కృష్ణ, పాకనాటి కృష్ణయ్య, ధనలక్ష్మి, బషీర్, సౌమ్య రఘు, చుక్క జయశ్రీ, రాజు, ఆవుల ప్రతిభ జగదీష్, తోపాటు టీపీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, సిపిఐ నాయకులు రమేష్, బాబా, ఆయా వార్డుల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.